APTEL 2009/31957
# నీలగిరి వార్త
మన కోసం మన వార్త తెలుగు దినపత్రిక
neelagirivartha@gmail.com
ఆంధ్రప్రదేశ్ & తెలంగాణ | శుక్రవారం | 13 మార్చి 2026 | సంపుటి : 17 | సంచిక : 185 | పేజీలు : 12 | వెల : 5/-




## 6 లక్షల టన్నుల యూరియా కావాలి
2 లో..



## యాదాద్రీశుడిని దర్శించుకున్న గవర్నర్
- గవర్నర్ దంపతులకు ఘన స్వాగతం
- దర్శనం చేయించి, వేదాశీర్వచనం ఇచ్చిన పండితులు

2 లో..



# యుద్ధ మేఘాలు దాటుకుని..
- హర్మూజ్ జలసంధి నుంచి భారత్‌కు చమురు నౌక
- క్షేమంగా ముంబై తీరం చేరుకున్న షెన్‌లాంగ్
- ఇరాన్ పరోక్ష మద్దతుతో తొలి నౌక రాక

**ముంబై :** పశ్చిమాసియా ఉద్రిక్తతల వేళ ఒక చమురు నౌక హర్మూజ్‌ను దాటి భారత్‌కు చేరుకుంది. ఎటు వైపు నుంచి క్షిపణి దూసుకొస్తుందో తెలియని ఘర్షణ వాతావరణంలో జలసంధిని సురక్షితంగా దాటి, ముంబయి పోర్ట్‌కు చేరుకున్న తొలినౌక ఇదే కావడం విశేషం. అయితే హర్మూజ్ నుంచి రావడానికి ఇరాన్ పరోక్షంగా సహకరించిందని సమాచారం. హర్మూజ్ అంతరాయాలతో భారత్‌లో ఇంధన ఆందోళనలు వ్యక్తమవుతున్నాయి. ఈ సమయంలో షెన్‌లాంగ్ విజయవంతంగా దేశానికి చేరడం, మరోవైపు భారత పతాక నౌకలు హర్మూజ్‌నుంచి వెళ్లొచ్చని ఇరాన్ అనుమతిచ్చినట్లు వార్తలు రావడం ఊరటనిస్తోంది. దీనిని నడిపిన కెప్టెన్ కూడా ఇండియనే. లైబీరియా జెండాతో ఉన్న షెన్‌లాంగ్ సూయెజ్‌మాక్స్ చమురు ట్యాంకర్ బుధవారం ముంబయి నౌకాశ్రయానికి చేరుకుంది. మూడు రోజుల క్రితమే అది హర్మూజ్‌ను

మిగతా 2వ పేజీలో..

# దేశంలో గ్యాస్ సంక్షోభం
### కీలక సమావేశం నిర్వహించిన హోంశాఖ
### పరిస్థితులపై అధికారుల సమీక్ష

**న్యూఢిల్లీ, నీలగిరివార్త :** పశ్చిమాసియా సంక్షోభ నేపథ్యంలో దేశంలో వంటగ్యాసు (ఎల్‌పీజీ) ఏజెన్సీల వద్ద ప్రజలు బారులు తీరుతున్నారు. ముఖ్యంగా వాణిజ్య సిలిండర్లను నల్లబజారులో కొనాల్సిన పరిస్థితి తలెత్తింది. నల్లబజారులో గ్యాస్ విక్రయాలను అరికట్టేందుకు చర్యలు చేపట్టినట్టు కేంద్రం ప్రకటించింది. ఎల్పీజీ సిలిండర్ల బుకింగ్ వ్యవధిని 21 రోజుల నుంచి 25 రోజులకు పెంచింది. వాణిజ్య సిలిండర్ల సరఫరాను సమీక్షించేందుకు చమురు మంత్రిత్వ శాఖ ఓ కమిటీని ఏర్పాటుచేసింది. బుక్ చేసిన రెండున్నర రోజుల వ్యవధిలో గృహ వినియోగదారులకు సిలిండర్ అందజేసే విధానాన్ని కొనసాగిస్తున్నా మని తెలిపింది. వంటగ్యాసు సమస్యపై కేంద్ర ప్రభుత్వం హోం శాఖ కార్యదర్శి గోవింద్ మోహన్ అధ్యక్షతన కీలక సమావేశం నిర్వహించింది. గృహ వినియోగదారులకే అత్యధిక ప్రాధాన్యం ఇచ్చేలా చూడాలంది. ముంబయి, ఢిల్లీ, బెంగళూరు సహా దేశవ్యాప్తంగా

మిగతా 2వ పేజీలో..






## తెలంగాణలో కమర్షియల్ సిలిండర్ల కొరత
- నేడు చమురు కంపెనీలతో ప్రభుత్వం చర్చలు
- మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి వెల్లడి


తెలంగాణలో కమర్షియల్ సిలిండర్ల కొరత వాస్తవమేనని రాష్ట్ర పౌర సరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి స్పష్టం చేశారు.

2 లో..



## ఫరూక్ అబ్దుల్లాపై పగబట్టి
- కాశ్మీర్ మాజీ సిఎం ఫరూక్ అబ్దుల్లాపై హత్యాయత్నం
- తృటిలో తప్పించుకున్న మాజీ ముఖ్యమంత్రి
- తనది 20 ఏళ్ల పగ అన్న దుండగుడు

2 లో..



## యుద్ధ డిమాండ్లను ఒప్పుకోవాల్సిందే
- అప్పుడే యుద్ధ విరమణకు అంగీకరిస్తాం
- ఇరాన్ విషయంలో దుందుడుకు చర్యలు అంగీకరించం
- ప్రపంచానికి తేల్చి చెప్పిన ఇరాన్ నాయకత్వం
- పరస్పరదాడులతో కొనసాగుతున్న ఉద్రిక్తతలు
- రెండు ట్యాంకర్లపై 'సూసైడ్ బోటు'తో దాడి
- మరిన్ని దాడులు చేస్తామంటూ ట్రంప్ హెచ్చరిక

2 లో..



## నిజామాబాద్ జిల్లాలో దారుణ హత్య
- కాంగ్రెస్ నేతను హతమార్చిన బంధువు
- కేసు నమోదు చేసిన పోలీసులు

**నిజామాబాద్, నీలగిరివార్త :** నిజామాబాద్ జిల్లాలో కాంగ్రెస్ సీనియర్ నాయకుడు, ఇందల్వాయి మాజీ ఎంపీపీ ఇమ్మడి గోపీ గురువారం దారుణ హత్యకు గురయ్యారు. ఈ ఘటన నిజామాబాద్ జిల్లాలోనే కాకుండా తెలంగాణ రాజకీయ వర్గాల్లో కూడా తీవ్ర చర్చకు దారితీసింది. కుటుంబ రాజకీయ విభేదాలు ఈ హత్యకు కారణంగా తెలుస్తోంది. ముఖ్యంగా గ్రామస్థాయి రాజకీయాల్లో పెరిగిన విబేదాలు చివరకు రక్తపాతం వరకు వెళ్లినట్లు సమాచారం. ఈ ఘటనపై పోలీసులు

మిగతా 2వ పేజీలో..

## రేపటి నుంచే టెన్త్ పరీక్షలు
- అన్ని ఏర్పాట్లు పూర్తి చేసిన అధికారులు
- సకాలంలో సెంటర్లకు చేరుకోవాలని సూచన
- ఐదు నిముషాల ఆలస్యానికి అనుమతి

2 లో..



## హాఫ్ డే స్కూల్స్
- 16 నుంచి ఒంటిపూట బడులు
- ఏప్రిల్ 23 వరకు విద్యా సంస్థలు
- ఉత్తర్వులు జారీ చేసిన విద్యాశాఖ



2 లో..

# పోలీసులకు ఈ - వాహనాలు
- త్రీ ట్రిలియన్ డాలర్ ఎకానమి సాధనలో పోలీస్ శాఖ పాత్ర కీలకం
- రాష్ట్ర సమగ్ర అభివృద్ధి కి రూరల్ అగ్రి రీజియన్ పై దృష్టి
- ప్రీ బడ్జెట్ సమావేశాల్లో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క



**హైదరాబాద్, నీలగిరివార్త :** 2047 నాటికి త్రీ ట్రిలియన్ డాలర్ ఎకానమి సాధించడమే లక్ష్యంగా రాష్ట్రం ముందుకు పోతున్న క్రమంలో ఈ లక్ష్య సాధనలో పోలీస్ శాఖ పాత్ర కీలకమని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క అన్నారు. గురువారం డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ సచివాలయంలో మొదట హోంశాఖ తదుపరి మంత్రి దుదిల్ల శ్రీధర్ బాబుతో కలిసి పరిశ్రమలు, ఐటీ శాఖల ప్రీ బడ్జెట్ సమావేశంలో డిప్యూటీ సీఎం పలు సూచనలు చేశారు. రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టేందుకు పెద్ద సంఖ్యలో పెట్టుబడిదారులు వస్తున్న నేపథ్యంలో శాంతిభద్రతలు కీలకం అన్నారు. ఈ అంశంలో ఏ చిన్న పొరపాటుకు హోంశాఖ అధికారులు, సిబ్బంది అవకాశం ఇవ్వరాదని, ప్రతి కదలిక మీ కనుసన్నల్లో ఉండాలని సూచించారు. విధుల నిర్వహణ క్రమంలో హోంశాఖకు రాష్ట్ర ప్రభుత్వం నుంచి పూర్తి సహాయ సహకారాలు ఉంటాయని తెలిపారు. హైదరాబాద్ నగరం ప్రపంచంలో మేటి నగరంగా ఎదుగుతున్న క్రమంలో వేగంగా పలు సంస్కరణలు చేపడుతున్నామని ఇందులో భాగంగా పోలీస్ శాఖలో దశలవారీగా ఎలక్ట్రిక్ వాహనాల వినియోగాన్ని పెంచాలని సూచించారు. అదేవిధంగా నేర నియంత్రణలో సీసీ కెమెరాల పాత్ర గణనీయంగా ఉంటుంది ఈ నేపథ్యంలో రాష్ట్రంలో సీసీ కెమెరాల వినియోగాన్ని పెద్ద సంఖ్యలో చేపట్టాలని, అవసరమైన చోట మరమ్మతులు చేపట్టాలని చిన్న కదలికను సైతం వేను వెంటనే గుర్తించి నిఘాను పటిష్టం చేసేందుకు సీసీ కెమెరాల వినియోగాన్ని పెంచాలని అందుకు అవసరమైన సహకారాన్ని రాష్ట్ర ప్రభుత్వం అందిస్తుందని తెలిపారు. 2047 త్రీ ట్రిలియన్ డాలర్ ఎకానమిగా లక్ష సాధనలో పబ్లిక్, ప్రైవేట్ మోడల్ అనివార్యమని ఆ విధంగా ప్రణాళికలు సిద్ధం చేసుకుని ముందుకు వెళ్లాలని పరిశ్రమలశాఖ అధికారులకు డిప్యూటీ సీఎం సూచించారు. రాష్ట్ర సమగ్ర అభివృద్ధికి రూరల్ అగ్రి రీజియన్ ఎకానమి సమ ప్రాధాన్యత ఇవ్వాలని డిప్యూటీ సీఎం సూచించారు. ఈ రంగంలో పెద్ద ఎత్తున పెట్టుబడులు, పరిశ్రమలు వచ్చే విధంగా ప్రణాళికలు సిద్ధం చేయాలని పరిశ్రమల శాఖ అధికారులను ఆదేశించారు. మైక్రో, స్మాల్, మీడియం ఇండస్ట్రీస్‌లను

మిగతా 2వ పేజీలో..

## హైదరాబాద్‌లో నెట్‌ఫ్లిక్స్ స్టూడియో
- ప్రారంభించిన సిఎం రేవంత్ రెడ్డి
- ఫ్యూచర్‌సిటిలో ఏర్పాటుకు భూమి కేటాయిస్తామని ప్రకటన



**హైదరాబాద్, నీలగిరివార్త :** నెట్‌ఫ్లిక్స్‌ను హైదరాబాద్‌కు ఆహ్వానిస్తున్నట్లు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తెలిపారు. హైదరాబాద్ అన్ని అవకాశాలను కల్పిస్తుందని, తమ ప్రభుత్వం అన్ని విధాలుగా సహకరిస్తుందని చెప్పారు. హైటెక్‌సిటీలోని నెట్‌ఫ్లిక్స్‌కు చెందిన ఐలైన్ స్టూడియోస్ కార్యాలయాన్ని సీఎం రేవంత్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బాల్యం నుంచే తనకు సినిమాలు అంటే ఇష్టం ఇష్టమన్నారు. నెట్‌ఫ్లిక్స్ హైదరాబాద్‌కు వచ్చిందంటే హాలీవుడ్ నగరానికి వచ్చినట్లే అని సీఎం వ్యాఖ్యానించారు. నెట్‌ఫ్లిక్స్‌తో తన కల నిజం కాబోతోందని వ్యాఖ్యానించారు. నెట్‌ఫ్లిక్స్ ఐలైన్ స్టూడియోస్ విస్తరణకు తమ ప్రభుత్వం నుంచి పూర్తి

మిగతా 2వ పేజీలో..



2 లో..

## పేదవాడికి మెరుగైన వైద్యం అందాలి
- మానవత్వంతో కూడిన సేవగా ఉండాలి
- హైదరాబాద్ మెడికోవర్ ఆస్పత్రి ప్రారంభించిన సిఎం



## పాలమూరు జిల్లాలో విషాదం
- కుటుంబ కలహాలతో తల్లీకూతుళ్ల ఆత్మహత్య

**మహబూబ్‌నగర్, నీలగిరివార్త :** మహబూబ్‌నగర్ జిల్లా భూత్పూర్‌లోని వెల్కిచర్ల గ్రామంలో తీవ్ర విషాదం చోటుచేసుకుంది. తల్లి, ఇద్దరు కూతుళ్లు ఆత్మహత్య చేసుకున్నారు. గత కొంత కాలంగా కుటుంబంలో చిన్న చిన్న గొడవలు జరుగుతున్నట్లు సమాచారం. తీవ్ర మనస్థాపానికి చెందిన జంగమ్మ జీవితంపై విరక్తి చెంది ఆత్మహత్య చేసుకోవాలని నిర్ణయించుకున్నట్లు తెలుస్తోంది. ఈ క్రమంలోనే గురువారం ఉదయం జంగమ్మ(42)తన ఇద్దరు కూతుళ్ళ, కుమారుడితో కలిసి దగ్గరలోని వ్యవసాయ బావి వద్దకు వెళ్లింది. మొదట ఇద్దరు

మిగతా 2వ పేజీలో..

# ఓయూ తెలంగాణాకు ఐకాన్
- వెయ్యి కోట్లతో అభివృద్ధికి రూట్‌మ్యాప్
- నిధులు మంజూరు చేయడం అభినందనీయం
- ముఖ్యమంత్రికి ఉత్తమ్ ప్రత్యేక ధన్యవాదాలు



**హైదరాబాద్, నీలగిరివార్త :** ఉస్మానియా విశ్వవిద్యాలయం తెలంగాణా రాష్ట్రానికి ప్రత్యేక ఐకాన్ గా నిలిచిందని రాష్ట్ర నీటిపారుదల, పౌర సరఫరాల శాఖామంత్రి కెప్టెన్ ఎన్.ఉత్తమ్ కుమార్ రెడ్డి పేర్కొన్నారు. అటువంటి విశ్వవిద్యాలయం మన రాష్ట్రంలో ఉండడం మన కెంతో గర్వకారణమని ఆయన చెప్పారు. ఇంతటి పేరెన్నికగన్న ఉస్మానియా విశ్వవిద్యాలయం అంతర్జాతీయ స్థాయికి ఎదగాలని తాను కాంక్షిస్తున్నానని ఆయన చెప్పారు. గురువారం ఉదయం ఉస్మానియా విశ్వవిద్యాలయం ఇంజినీరింగ్ విభాగంలో ఆయన నిర్మాణ్-26 సాంకేతిక సదస్సును ప్రారంభించారు. సందర్భంగా మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ 1917 లో స్థాపించిన ఈ విశ్వవిద్యాలయం తెలంగాణా


మిగతా 2వ పేజీలో..

# నీటి వినియోగంలో జాగ్రత్తలు ముఖ్యం
- భవిష్యత్ అవసరాలను దృష్టిలో పెట్టుకోవాలి
- జిల్లాల వారీగా పెట్టుబడులు, ఉద్యోగ అవకాశాలు
- సంపద సృష్టిస్తేనే మెరుగైన సమాజం సాధ్యం
- రెండోరోజు కలెక్టర్ల సదస్సులో సిఎం చంద్రబాబు



**అమరావతి, నీలగిరివార్త :** నీటిని సక్రమంగా వినియోగించుకుంటేనే ప్రయోజనం ఉంటుందని ముఖ్యమంత్రి చంద్రబాబు అన్నారు. భవిష్యత్ తరాలకు ఎలాంటి ఇబ్బంది లేకుండా చూడాల్సిన బాధ్యత మనందరిపై ఉందన్నారు. సచివాలయంలో సీఎం అధ్యక్షతన రెండోరోజు కలెక్టర్ల సదస్సు ప్రారంభమైంది. పెట్టుబడులు, వైద్యం, సూపర్ సిక్స్- సంక్షేమం, ఆదాయార్జన శాఖలు, విద్య- నైపుణ్యాభివృద్ధి తదితర అంశాలపై

మిగతా 2వ పేజీలో..



## అసెంబ్లీలో రిటైర్డ్ ఉద్యోగుల సమస్యలు ప్రస్తావిస్తా
- ప్రభుత్వ తీరును ఎండగడతామన్న హరీష్ రావు

**హైదరాబాద్, నీలగిరివార్త :** ప్రభుత్వ ఉద్యోగ, ఉపాధ్యాయలు, రిటైర్డ్ ఉద్యోగులపై ముఖ్య మంత్రి కర్కశంగా వ్యవహరిస్తున్నారని మాజీ మంత్రి, ఎమ్మెల్యే హరీష్ రావు ఆరోపించారు. ఉద్యోగులకు రావలసిన హక్కులను

మిగతా 2వ పేజీలో..

# 6 లక్షల టన్నుల యూరియా కావాలి

**కేంద్రానికి మంత్రి తుమ్మల లేఖ**



**హైదరాబాద్, నీలగిరివార్త :** ఈ ఏడాది ఖరీఫ్ కోసం ముందస్తుగా యూరియా నిల్వలు సిద్ధం చేయాలని తెలంగాణ ప్రభుత్వం నిర్ణయించింది ఈ నేపథ్యంలో రానున్న మూడు నెలలకు 6 లక్షల మెట్రిక్ టన్నులు యూరియా కేటాయించాలని కేంద్రాన్ని రాష్ట్ర ప్రభుత్వం కోరింది. ఏప్రిల్, మే, జూన్ నెలలకు 2 లక్షల మెట్రిక్ టన్నుల యూరియా అవసరమని స్పష్టం చేసింది. ఈ మేరకు కేంద్ర మంత్రి జేపీ నడ్డాకు లేఖ రాసినట్లు రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు గురువారం హైదరాబాద్‌లో వెల్లడించారు.

# పేదవాడికి మెరుగైన వైద్యం అందాలి

**హైదరాబాద్ మెడికోవర్ ఆస్పత్రి ప్రారంభించిన సిఎం**



**హైదరాబాద్, నీలగిరివార్త :** రాష్ట్ర సమగ్ర అభివృద్ధి కేవలం భవన నిర్మాణంతోనే సాధ్యం కాదు, నాణ్యమైన విద్య, వైద్యం సామాన్యుడికి చేరినప్పుడే అసలైన ప్రగతి అని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. 'వైద్యం యాంత్రికంగా ఉండకూడదు.. అది మానవత్వంతో కూడిన సేవగా ఉండాలి' అనే నినాదంతో కాంగ్రెస్ సర్కార్ కీలక అడుగులు వేస్తోందని తెలిపారు. హైదరాబాద్ నగరం నేడు ప్రపంచ పటంలో నిలవడానికి గత పాలకులు ఎంతో కృషి చేశారు అని అన్నారు. హైదరాబాద్‌లో మెడికవర్ ప్రైవేట్ హాస్పిటల్ ప్రారంభోత్సవం సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. దేశంలోని ఫార్మా ఉత్పత్తుల్లో 40 శాతం వాటా ఒక్క హైదరాబాద్‌దే కావడం ఎంతో గర్వకారణం. కరోనా సమయంలో ప్రపంచాన్ని కాపాడిన మూడు వ్యాక్సిన్లు మన జినోమ్ వ్యాలీ నుంచే ఉత్పత్తి కావడం రాష్ట్రానికి గర్వకారణం' అని అన్నారు.

# అసెంబ్లీలో రిటైర్డ్ ఉద్యోగుల సమస్యలు ప్రస్తావిస్తా

మొదటిపేజీ తరువాయి..

వేడుకోవాల్సిన పరిస్థితి ఏర్పడడం దురదృష్టకరమని అన్నారు. తెలంగాణ రిటైర్డ్ ఎంప్లాయిస్ అసోసియేషన్ ప్రతినిధులు గురువారం హరీష్ రావును కలిసి వినతి పత్రం అందచేశారు. ప్రభుత్వ తీరు వల్ల బెన్‌ఫిట్లు, పెన్షన్ బకాయిలు రాక మనోవేదనకు గురై ఎంతో మంది ప్రాణాలు కోల్పోతున్నారని,వందల సంఖ్యలో అనారోగ్యంపాలై ఆసుపత్రుల చుట్టూ తిరుగుతున్నారని విమర్శించారు. ప్రభుత్వం బకాయిలు చెల్లించే వరకు ప్రభుత్వాన్ని వదిలి పెట్టమని, రిటైర్డ్ ఉద్యోగుల పోరాటానికి బీఆర్ ఎస్ అండగా అంటుందని, అసెంబ్లీ వేదికగా నిలదీస్తామని భరోసా ఇచ్చారు.

# దేశంలో గ్యాస్ సంక్షోభం

మొదటిపేజీ తరువాయి..

పలు ప్రాంతాల్లో హోటళ్లు, రెస్టారెంట్లు 'తాత్కాలికంగా' మూతబడటం ప్రారంభమైంది. దేశంలో చమురు, ఎల్పీజీ నిల్వలు సరిపడా ఉన్నాయని కేంద్రం చెబుతున్నప్పటికీ.. పలు ప్రాంతాల్లో కొరత ఆందోళన కలిగిస్తోంది. హోటళ్లు ప్రత్యామ్నాయ ఇంధనంపై దృష్టి సారిస్తున్నాయి. ఆలయాలు, మఠాలపై సైతం వంటగ్యాసు కొరత ప్రభావం కనిపిస్తోంది. అయోధ్యలోని ప్రసిద్ధ అమావా ఆలయంలో 'రామ్ రసోయీ' అన్నదాన కేంద్రాన్ని తాత్కాలికంగా మూసివేశారు. మైక్రోవేవ్ అవెన్‌లు, ఇండక్షన్ ప్లేట్ల వాడకం ప్రారంభించాలని ఐఆర్‌సీటీసీ పశ్చిమ జోన్‌లోని కేటరింగ్ యూనిట్లను ఆదేశించింది.

# యుద్ధ మేఘాలు దాటుకుని..

మొదటిపేజీ తరువాయి..

దాటింది. తన ప్రయాణాన్ని ఎవరూ ట్రాక్ చేయకుండా చురుగ్గా వ్యవహరించింది. మార్చి ఒకటిన ఈ ట్యాంకర్ సౌదీ అరేబియా పోర్ట్ వద్ద చమురు లోడ్ చేసుకుంది. మారిటైమ్ ట్రాకింగ్ డేటా ప్రకారం.. దాని సిగ్నల్స్ మార్చి 8న హర్మూజ్‌లో కనిపించాయి. ఆ తర్వాత అది జాడలేకుండా పోయింది. నౌకలోని సిబ్బంది ఆటోమేటిక్ ఐడెంటిఫికేషన్ సిస్టమ్ , ట్రాన్స్‌పాండర్లను స్విచ్ఛాఫ్ చేశారని తెలుస్తోంది. ప్రస్తుతం అడుగడుగునా ప్రమాదకరంగా మారిన హర్మూజ్‌లో గుర్తింపు తెలియకుండా సిబ్బంది ఈ నిర్ణయం తీసుకున్నారు. జలసంధిని దాటి ఇండియా దిశగా ప్రయాణిస్తున్నప్పుడు.. అంటే ఒకరోజు తర్వాత మళ్లీ ట్రాకింగ్ సిస్టమ్స్‌లో ఈ షిప్ కనిపించింది. సంక్షోభ సమయాల్లో ప్రత్యర్థులకు చిక్కకుండా ఉండేందుకు అసాధారణ పరిస్థితుల్లో షిప్పింగ్ కంపెనీలు ఈ టెక్నిక్‌ను వాడుతుంటాయి. దీనిని గోయింగ్ డార్క్ గా చెప్తుంటారు. అంతర్జాతీయ సముద్రయాన నిబంధనల ప్రకారం.. భద్రత, రియల్ టైమ్ ట్రాకింగ్ కోసం ఏఐఎస్‌ను ఎప్పుడూ యాక్టివ్‌గానే ఉంచాలి. ఇక, ఇప్పుడు ముంబయికు షెన్‌లాంగ్.. 1,35,335 మెట్రిక్ టన్నుల చమురును మోసుకొచ్చింది. గ్రీస్‌లోని డైనకామ్ ట్యాంకర్ మేనేజ్‌మెంట్ లిమిటెడ్ ఈ నౌక కార్యకలాపాలు చూస్తోంది. 29 మంది సిబ్బందిలో భారతీయులతో సహా పాకిస్థాన్, ఫిలిప్పీన్స్ జాతీయులు ఉన్నారు. కెప్టెన్ సుఖ్జాంత్ సింగ్ సింధు భారతీయుడే కావడం విశేషం.

# ఓయూ తెలంగాణాకు ఐకాన్

మొదటిపేజీ తరువాయి..

రాష్ట్రానికి ప్రత్యేక గుర్తింపు తెచ్చిందన్నారు.అందుకు కొనసాగింపుగా 1929 లో విశ్వవిద్యాలయం సౌజన్యంతో ప్రారంభం అయిన ఇంజినీరింగ్ కళాశాల యావత్ భారతదేశంలోనే అత్యంత ప్రాశస్త్యమైన కళాశాలలలో ఆరవ స్థానంలో నిలిచిందని ఆయన చెప్పారు. అంతటి ప్రఖ్యాతి గాంచిన విశ్వవిద్యాలయం అభివృద్ధికీ ప్రత్యేకంగా ప్రణాళికలు రూపొందించడమే కాకుండా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఏకంగా 1,000 కోట్లు నిధులు మంజూరు చేయడం అభినందనీయమని ఆయన ప్రశంసించారు. ఉస్మానియా విశ్వవిద్యాలయం చరిత్రలోనే ఇంత పెద్ద ఎత్తున నిధులు మంజూరు చేయడం చారిత్రాత్మక ఘట్టంగా ఆయన అభివర్ణించారు. అంతర్జాతీయ స్థాయిలో ఈ విశ్వవిద్యాలయాన్ని తీర్చిదిద్దాలి అన్నదే ప్రభుత్వ సంకల్పం అని వెల్లడించారు.

# నీటి వినియోగంలో జాగ్రత్తలు ముఖ్యం

మొదటిపేజీ తరువాయి..

చర్చిస్తున్నారు. జిల్లాల వారీగా పెట్టుబడులు, ఉద్యోగ అవకాశాలను సీఎం అధికారులకు వివరించారు. రాష్ట్రాన్ని పారిశ్రామిక హబ్‌గా మార్చేందుకు అన్ని రకాల చర్యలు తీసుకుంటున్నాం. సంపద సృష్టించేందుకు ఉన్న అన్ని అవకాశాలను ఉపయోగించుకోవాలి. స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్‌లో ఎలా ఉన్నామో జిల్లాల వారీగా వివరాలు ఉండాలి. గత వైకాపా హయాంలో పెట్టుబడులకు ఎవరూ ముందుకు రాలేదు. ఉన్న కంపెనీలు కూడా పారిపోయిన పరిస్థితి అందరం చూశాం. వనరులు ఉన్నా సరైన రీతిలో ఉపయోగించుకోవాలి. లేదంటే వ్యర్థమేనని చంద్రబాబు అన్నారు. ఈ సందర్భంగా అధికారులకు పలు కీలక అంశాలపై సీఎం దిశానిర్దేశం చేశారు.

# తెలంగాణలో కమర్షియల్ సిలిండర్ల కొరత

- నేడు చమురు కంపెనీలతో ప్రభుత్వం చర్చలు
- మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి వెల్లడి

**హైదరాబాద్, నీలగిరివార్త :**



తెలంగాణలో కమర్షియల్ సిలిండర్ల కొరత వాస్తవమేనని రాష్ట్ర పౌర సరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి స్పష్టం చేశారు. గురువారం హైదరాబాద్‌లో మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి విలేకర్లతో మాట్లాడుతూ.. రాష్ట్రంలో నిత్యం సరఫరా అవుతున్న వంట గ్యాస్ సిలిండర్లలో దాదాపు 86 శాతం డొమెస్టిక్ కనెక్షన్లేనని ఆయన స్పష్టం చేశారు. అలాగే మిగిలిన 14 శాతం మాత్రమే కమర్షియల్ అని వివరించారు. ప్రస్తుతానికి డొమెస్టిక్ సిలిండర్ల సరఫరాలో ఎలాంటి కొరత లేదని తమ శాఖ అధికారులు వెల్లడించారని చెప్పారు. కానీ కమర్షియల్ సిలిండర్ల సరఫరాలో మాత్రం కొన్ని ఇబ్బందులు ఉన్నాయన్నది వాస్తవమని తెలిపారు. రాష్ట్రంలో వంట గ్యాస్ తాజా పరిస్థితిపై చర్చించేందుకే ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి, పౌర సరఫరాల శాఖ ఉన్నతాధికారులు, చమురు కంపెనీల ప్రతినిధులతో శుక్రవారం సమీక్షిస్తామని మంత్రి ఉత్తమ్ వివరించారు. రాష్ట్రంలో రోజూ ఎన్ని కమర్షియల్ సిలిండర్లు అవసరం, సరఫరా ఏ మేరకు ఉంది, గ్యాస్ కొరతకు గల కారణాలు, అందుకు అధిగమించేందుకు తీసుకోవాల్సిన చర్యలతోపాటు ప్రత్యామ్నాయాలపై దృష్టి పెట్టేందుకున్న మార్గాలన్నింటిపై చర్చించనున్నట్లు మంత్రి ఉత్తమ్ వివరించారు. అలాగే పూర్తి వివరాలతో రావాలని ఆయిల్ కంపెనీల ప్రతినిధులతోపాటు అధికారులకు సమాచారం ఇచ్చామన్నారు. పరిస్థితి చేయి దాటి పోకుండా ఉండేందుకు ఎప్పటికప్పుడు పరిస్థితిని పర్యవేక్షిస్తున్నట్లు మంత్రి ఉత్తమ్ వెల్లడించారు.రో వైపు.. ఇరాన్, ఇజ్రాయెల్ మధ్య భీకర పోరు కొనసాగుతోంది. దీని ప్రభావంతో దేశవ్యాప్తంగా గ్యాస్, చమురుకు తీవ్ర కొరత ఏర్పడింది. గ్యాస్ సిలిండర్లకు ఎలాంటి కొరత లేదని కేంద్రం చెబుతున్నప్పటికీ.. వాస్తవ పరిస్థితి మాత్రం పూర్తి భిన్నంగా ఉంది. తెలంగాణలో వంట గ్యాస్ సిలిండర్ల సరఫరాకు ఇబ్బందులు ఏర్పడ్డాయి. దాంతో హోటళ్లు, హాస్టల్స్, మెస్‌లకు అవసరమైన మేర కమర్షియల్ సిలిండర్ల సరఫరా లేకపోవడంతో నగరంలో చాలా ప్రాంతాల్లో అవి మూతపడ్డాయి. ఈ నేపథ్యంలో గ్యాస్ సిలిండర్ల కొరత నివారణకు రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక చర్యలు చేపట్టింది. అందుకోసం శుక్రవారం వివిధ శాఖల ఉన్నతాధికారులతో పౌర సరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి సమీక్ష నిర్వహించనున్నారు.

# యుద్ధ డిమాండ్లను అంగీకరించాల్సిందే


- అప్పుడే యుద్ధ విరమణకు అంగీకరిస్తాం
- ప్రపంచానికి తేల్చి చెప్పిన ఇరాన్
- పరస్పరదాడులతో ఉద్రిక్తతలు
- రెండు ట్యాంకర్లపై 'సూసైడ్ బోటు'తో దాడి
- మరిన్ని దాడులు చేస్తామంటూ ట్రంప్ హెచ్చరిక



**టెహ్రాన్ :** ఇరాన్ వర్సెస్ ఇజ్రాయెల్, అమెరికా దేశాల మధ్య యుద్ధం 13వ రోజుకు చేరుకుంది. ఇజ్రాయెల్, అమెరికా దేశాలు సంయుక్తంగా ఇరాన్‌పై మిస్సైల్స్, డ్రోన్లతో దాడులు చేస్తున్నాయి. ఈ దాడుల్లో ఇప్పటి వరకు 1300 మంది ఇరానీయులు చనిపోయినట్లు తెలుస్తోంది. ఇరాన్ కూడా ఏమాత్రం వెనక్కు తగ్గటం లేదు. రెండు దేశాలపై విరుచుకుపడుతోంది. అరబ్ దేశాలలోని అమెరికా ఎయిర్‌బేస్‌లపై దాడులు చేస్తోంది. యుద్ధం కారణంగా ప్రపంచ దేశాలు ఇబ్బంది పడాల్సిన పరిస్థితి ఏర్పడింది. ఆయిల్, గ్యాస్ ఎరువుల కొరత తీవ్రంగా వేధిస్తోంది. పశ్చిమాసియా దేశాల్లో ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్న వేళ ఇరాన్ అధ్యక్షుడు మసూద్ పెజెష్కియాన్ కీలక ప్రకటన చేశారు. యుద్ధానికి ముగింపు పలకాలంటే తమ షరతులకు అంగీకరించాల్సిందేనని తేల్చి చెప్పారు. భవిష్యత్‌లోనూ తమ దేశంపై ఎవరూ దాడులు చేయకూడదని అన్నారు. తమ న్యాయపర హక్కులను ప్రపంచం గుర్తించాలని విజ్ఞప్తి చేశారు. పశ్చిమాసియాలో శాంతి, భద్రతలకు ఇరాన్ కట్టుబడి ఉందన్నారు. మరోవైపు అమెరికా అధ్యక్షుడు ట్రంప్ మరోసారి ఇరాన్ కు సీరియస్ వార్నింగ్ ఇచ్చారు. వాల్ స్ట్రీట్ జర్నల్ కథనం ప్రకారం.. ఇరాన్ కొత్త సుప్రీం లీడర్ అమెరికా డిమాండ్లకు ఒప్పుకోవాలని ట్రంప్ స్పష్టం చేశారు. న్యూక్లియర్ వెపన్స్ ప్రోగ్రామ్‌ను ఇరాన్ పూర్తిగా ఆపేయాల న్నారు. అలా జరగని పక్షంలో చావు తప్పదని హెచ్చరించారు.

# కాశ్మీర్ మాజీ సిఎంపై హత్యాయత్నం

- తృటిలో తప్పించుకున్న మాజీ ముఖ్యమంత్రి
- తనది 20 ఏళ్ల పగ అన్న దుండగుడు



**జమ్ము :** జమ్మూకశ్మీర్ మాజీ ముఖ్యమంత్రి ఫరూక్ అబ్దుల్లాపై హత్యాయత్నం జరిగింది. ఓ వివాహ వేడుకలో నిందితుడు ఆయనపై కాల్పులకు పాల్పడేందుకు ప్రయత్నించాడు. వెంటనే భద్రతా సిబ్బంది అప్రమత్తమవడంతో ఫరూక్ సురక్షితంగా బయటపడ్డారు. 20 ఏళ్లుగా తాను ఫరూక్‌ను చంపాలనుకుంటున్నానని నిందితుడు పోలీసులతో పేర్కొన్నాడు. బుధవారం జమ్మూ శివార్లలోని హోటల్‌లో జరిగిన ఓ వివాహ వేడుకకు ఫరూక్ అబ్దుల్లా హాజరయ్యారు. ఆయనతో పాటు జమ్మూకశ్మీర్ డిప్యూటీ సీఎం సురీందర్ చౌదరీ కూడా ఉన్నారు. ఈ క్రమంలో ఓ వ్యక్తి వెనక నుంచి ఫరూక్‌పై పాయింట్ బ్లాంక్ రేంజ్‌లో తుపాకీతో కాల్చేందుకు ప్రయత్నించాడు. అక్కడ ఉన్నవారు వెంటనే అతడిని పట్టుకొని చితకబాదారు. దీనికి సంబంధించిన సీసీటీవీ దృశ్యాలు కూడా తాజాగా వెలుగులోకి వచ్చాయి. నిందితుడు జమ్మూకి చెందిన 63 ఏళ్ల కమల్‌సింగ్ జమ్వాల్‌గా పోలీసులు గుర్తించారు. జమ్మూలో దుకాణాలు నడుపుతోన్న కమల్ విచారణ సమయంలో కీలక విషయాలు వెల్లడించాడు. గత 20 ఏళుగా తాను ఫరూక్ అబ్దుల్లాను చంపాలనుకుంటున్నానని పేర్కొన్నాడు. ఇది తన వ్యక్తిగత అజెండాగా వెల్లడించాడు. కాల్పులకు ఉపయోగించిన తుపాకీకి లైసెన్స్ ఉన్నట్లు తెలిపాడు.

# యాదాద్రీశుడిని దర్శించుకున్న గవర్నర్

**యాదాద్రి, నీలగిరివార్త :**



యాదగిరిగుట్టలో కొలువైన శ్రీలక్ష్మీనరసింహ స్వామి వారిని తెలంగాణ నూతన గవర్నర్ శివ ప్రతాప్ శుక్లా దర్శించుకున్నారు. శ్రీ లక్ష్మీనరసింహస్వామి వారి దర్శనం కోసం గురువారం ఉదయం యాదగిరిగుట్టకు గవర్నర్ శివ ప్రతాప్ శుక్లాతోపాటు ఆయన కుటుంబసభ్యులు చేరుకున్నారు. ఈ సందర్భంగా వారికి ఆలయ అర్చకులు పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. గర్భాలయంలో స్వామి అమ్మవార్లకు గవర్నర్ దంపతులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం గవర్నర్ శివప్రతాప్ శుక్లాతోపాటు ఆయన కుటుంబ సభ్యులకు ఆలయ అర్చకులు వేద ఆశీర్వచనం ఇచ్చారు. ఆ తర్వాత వారికి ఆలయ ఈవో భవానీ శంకర్ స్వామివారి జ్ఞాపికతోపాటు ప్రసాదాన్ని అందజేశారు. గవర్నర్ రాక సందర్భంగా యాదగిరిగుట్ట పరిసర ప్రాంతాల్లో ప్రత్యే

# రేపటి నుంచే టెన్త్ పరీక్షలు



**హైదరాబాద్, నీలగిరివార్త :** పదో తరగతి వార్షిక పరీక్షలు ఈ నెల 14 నుంచి ప్రారంభంకానున్నాయి. ఈ మేరకు అధికారులు సకల ఏర్పాట్లు పూర్తి చేశారు. పరీక్షలు శనివారం ప్రారంభమై.. ఏప్రిల్ 16వ తేదీ వరకు జరుగుతాయి. ఉదయం 9.30 గంటలకు పరీక్షలు ప్రారంభం అవుతాయి. సకాలంలో పరీక్షా కేంద్రాలకు చేరుకోవాలని అధికారులు సూచించారు. అయితే పరీక్షలకు ఐదు నిమిషాలు ఆలస్యంగా వచ్చే విద్యార్థులను అనుమతిస్తారు. ఆ తర్వాత వచ్చే వారిని అస్సలు అనుమతించబోరు. అంటే ఉదయం 9:35 తర్వాత వచ్చే విద్యార్థులను పరీక్షకు అనుమతించబోరు. విద్యార్థులు గంట ముందుగానే పరీక్ష కేంద్రాలకు చేరుకోవాలని అధికారులు సూచించారు. పరీక్షల నిర్వహణ కోసం రాష్ట్రవ్యాప్తంగా 2,676 సెంటర్లు ఏర్పాటు చేశారు. ప్రభుత్వ బడుల్లో 1,582 సెంటర్లు, ప్రైవేట్ బడుల్లో 1,094 సెంటర్లు ఏర్పాటు చేశారు. ఈ సారి 5,17,727 మంది విద్యార్థులు పరీక్ష రాయబోతున్నారు. పరీక్షల సందర్భంగా సెల్‌ఫోన్ల వినియోగంపై కఠిన ఆంక్షలు విధించారు. పరీక్ష కేంద్రాలను 'నో సెల్‌ఫోన్' జోన్లుగా ప్రకటించారు. పరీక్ష సిబ్బంది, స్కాడ్ సహా ఇతర అధికారులందరికీ ఈ నిబంధనలు వర్తిస్తాయి. తనిఖీలకు వచ్చే అధికారులు సైతం సెల్‌ఫోన్లు తీసుకెళ్లరాదు.

# 16 నుంచి ఒంటిపూట బడులు

**హైదరాబాద్, నీలగిరివార్త :**



తెలంగాణ రాష్ట్రంలో ఎండల తీవ్రత దృష్ట్యా పాఠశాల విద్యాశాఖ కీలక నిర్ణయం తీసుకుంది. రాష్ట్రవ్యాప్తంగా ఉన్న ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలలకు మార్చి 16 నుంచి ఏప్రిల్ 23 వరకు ఒంటిపూట బడులు నిర్వహించనున్నట్లు అధికారిక ఉత్తర్వులు జారీ చేసింది. ప్రతిరోజూ ఉదయం 8 నుంచి మధ్యాహ్నం 12:30 గంటల వరకు తరగతులు జరుగుతాయి. ప్రభుత్వ పాఠశాలల్లో మధ్యాహ్నం 12:30 గంటలకు భోజనం వడ్డించిన తర్వాత విద్యార్థులను ఇంటికి పంపిస్తారు. టెన్త్ ఎగ్జామ్స్ జరిగే స్కూళ్లలో షెడ్యూల్ మారుతుంది. అక్కడ మధ్యాహ్నం 1:00 గంట నుంచి సాయంత్రం 5:00 గంటల వరకు ఒంటిపూట బడులు నిర్వహిస్తారు. పదో తరగతి విద్యార్థులకు పరీక్షల దృష్ట్యా యథావిధిగా ప్రత్యేక తరగతులు కొనసాగుతాయి. అకడమిక్ క్యాలెండర్ ప్రకారం.. ఏప్రిల్ 24 నుంచి జూన్ 11 వరకు విద్యార్థులకు వేసవి సెలవులు ఉండనున్నాయి. తిరిగి 2026-27 విద్యా సంవత్సరం జూన్ 12 నుంచి ప్రారంభం కానుంది. ఎండలు పెరుగుతున్న నేపథ్యంలో విద్యార్థుల ఆరోగ్యాన్ని దృష్టిలో ఉంచుకుని విద్యాశాఖ ఈ నిర్ణయం తీసుకుంది.

# హైదరాబాద్‌లో నెట్‌ఫ్లిక్స్ స్టూడియో

మొదటిపేజీ తరువాయి..

సహకారం ఉంటుందని స్పష్టం చేశారు. ఫోర్త్‌సిటీని నిర్మిస్తున్నామని.. నెట్‌ఫ్లిక్స్ విస్తరణకు కావాల్సిన భూమిని ఫ్యూచర్ సిటీలో ఇవ్వడానికి సిద్ధంగా ఉన్నామని పేర్కొన్నారు. నెట్‌ఫ్లిక్స్ కార్పొరేట్ ఆఫీస్‌ను ఫ్యూచర్ సిటీకి తీసుకురావాలని కోరారు. ఈ కార్యక్రమానికి పరిశ్రమలు, ఐటీ శాఖల మంత్రి డి. శ్రీధర్‌బాబు, సినీనటుడు రానా దగ్గుబాటి, నెట్‌ఫ్లిక్స్ ఐలైన్ స్టూడియోస్ సీఈఓ జెఫ్ షాపిరో, తెలంగాణ ఫిల్మ్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ చైర్మన్ దిల్ రాజు హాజరయ్యారు. ఈ సందర్భంగా సీఎం రేవంత్‌రెడ్డి ప్రసంగించారు. తనకు సినిమాలపైన ఆసక్తి ఉందని.. తన బాల్యం నుంచి ఇప్పటి వరకు చిత్రరంగంలో అనేక మార్పులు వచ్చాయని సీఎం రేవంత్‌రెడ్డి ప్రస్తావించారు. బాహుబలి, కల్కి, ఆర్ఆర్ఆర్, అరుంధతి వంటి అత్యున్నత సాంకేతికతతో కూడిన సినిమాలు వచ్చాయని చెప్పుకొచ్చారు.

# పాలమూరు జిల్లాలో విషాదం

మొదటిపేజీ తరువాయి..

కూతుళ్లు జ్యోతి(15), శైలజ(13) బావిలో తోసింది. ఆ తర్వాత జంగమ్మ బావిలో దూకి ఆత్మహత్యకు పాల్పడింది. అయితే, ఆమె కుమారుడు భయంతో అక్కడ నుంచి తప్పించుకొని ప్రాణాలు దక్కించుకున్నాడు. ఈ విషయం తెలుసుకున్న గ్రామస్థులు మృతదేహాలను బావి నుంచి మృతదేహాలను వెలికి తీశారు. సమాచారం అందుకున్న పోలీసులు ఘటనా స్థలానికి చేరుకున్నారు. కేసు నమోదు చేసుకొని దర్యాప్తు ప్రారంభించారు.

# పోలీసులకు ఈ - వాహనాలు

మొదటిపేజీ తరువాయి..

పెద్ద ఎత్తున ప్రోత్సహించాలనేది ప్రజా ప్రభుత్వం ఆలోచన అని తెలిపారు. రాష్ట్ర నలుమూలలోని యువతకు పెద్ద సంఖ్యలో ఉపాధి తో పాటు పారిశ్రామికవేత్తలుగా తీర్చిదిద్దేందుకు అవకాశం ఉన్న రంగం అని తెలిపారు. జీసీసీలతో రాష్ట్రం దేశంలోనే ప్రథమ స్థానంలో ఉందని, ఇదే వేగాన్ని కొనసాగించేందుకు ప్రభుత్వ నుంచి ప్రోత్సాహం కల్పిస్తామని ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుదిల్ల శ్రీధర్ బాబు అన్నారు. డాటా సెంటర్లలో ఎఐ వినియోగాన్నిపెద్ద ఎత్తున చేపట్టాలని మంత్రి శ్రీధర్ బాబుకు సూచించారు.

# నిజామాబాద్ జిల్లాలో దారుణ హత్య

మొదటిపేజీ తరువాయి..

కేసు నమోదు చేసి దర్యాప్తు జరుపుతున్నారు.పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం... నిజామాబాద్ జిల్లా ఇందల్వాయి మండలంలో ఈ దారుణ ఘటన చోటుచేసుకుంది. కాంగ్రెస్‌లో కీలక నేతగా గుర్తింపు పొందిన ఇమ్మడి గోపీపై ఆయనకు బంధువైన సతీశ్ దాడి చేశాడు. ముందుగా కారుతో గుద్ది, అనంతరం కత్తితో దాడి చేసి గోపీని హత్య చేసినట్లు పోలీసులు చెబుతున్నారు. ఈ దాడిలో తీవ్ర గాయాల కారణంగా గోపీ అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోయారు. ఈ సంఘటన అనంతరం సతీశ్ నేరుగా పోలీస్ స్టేషన్‌కు వెళ్లి లొంగిపోయాడు. పోలీసులు అతన్ని అదుపులోకి తీసుకుని విచారణ ప్రారంభించారు. సతీశ్, ఇమ్మడి గోపీకి వరుసకు మేనల్లుడు. ఒకే కుటుంబానికి చెందిన వారైనా, గ్రామ రాజకీయాల్లో ఏర్పడిన విభేదాలు వారిద్దరి మధ్య తీవ్ర శత్రుత్వంగా మారాయి. గ్రామంలో రాజకీయంగా ఇద్దరూ ప్రభావం చూపే స్థాయిలో ఉండటంతో, కాలక్రమేణా వీరి మధ్య విభేదాలు పెరిగాయి. ముఖ్యంగా గ్రామ సర్పంచ్ ఎన్నికల తర్వాత ఈ విభేదాలు మరింత తీవ్రమయ్యాయని స్థానికులు చెబుతున్నారు. గత గ్రామ పంచాయతీ ఎన్నికల్లో గౌరవరం గ్రామంలో సర్పంచ్ పదవికి ఇమ్మడి గోపీ భార్య పోటీ చేసి విజయం సాధించారు. అదే ఎన్నికల్లో సతీశ్ భార్య కూడా సర్పంచ్ పదవికి పోటీ చేశారు. అయితే ఆ ఎన్నికల్లో ఆయన భార్య ఓడిపోయారు. అప్పటి నుంచి రెండు కుటుంబాల మధ్య రాజకీయంగా తీవ్రమైన విభేదాలు మొదలయ్యాయి. గ్రామ రాజకీయాల్లో ఆధిపత్యం కోసం ఇరువర్గాల మధ్య తరచూ గొడవలు జరిగేవని తెలుస్తోంది. సర్పంచ్ ఎన్నికల ఫలితాల తర్వాత పరిస్థితి మరింత ఉద్రిక్తంగా మారింది. చిన్న చిన్న విషయాలపై కూడా ఇరువర్గాల మధ్య తగాదాలు జరిగేవని సమాచారం. ఇమ్మడి గోపీ హత్యతో గౌరవరం గ్రామంలో ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. ఘటన తెలిసిన వెంటనే గ్రామానికి పెద్దఎత్తున పోలీసులు చేరుకున్నారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీసులు గ్రామంలో భద్రతను పెంచారు. స్థానికంగా గోపీ కీలక నాయకుడిగా గుర్తింపు పొందారని ఆయన అనుచరులు చెబుతున్నారు. గోపీ మరణంతో గ్రామ ప్రజలు కూడా తీవ్ర దిగ్భ్రాంతికి గురయ్యారు. హత్య చేసిన తర్వాత సతీశ్ పోలీసులకు లొంగిపోయాడు. ఆ తర్వాత అతన్ని అదుపులోకి తీసుకుని విచారణ చేపట్టారు. హత్యకు అసలు కారణాలు ఏమిటి..?, ముందుగా ప్రణాళికతోనే గోపీని హత్య చేశాడా..? అనే పలు కోణాల్లో పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు. ప్రాథమికంగా చూస్తే కుటుంబ రాజకీయ విభేదాలే ఈ హత్యకు ప్రధాన కారణంగా పోలీసులు భావిస్తున్నారు. అయితే పూర్తి వివరాలు దర్యాప్తు తర్వాతే వెల్లడయ్యే అవకాశం ఉంది.

printed, Published and Owned by GUNTOJU VISHNU MURTHY, Printed at V.M. PRINTERS Plot No : 08, Shiva shankar colony, Kuntloor( vil), Abdulpurmet(mdl), Rangareddy(dist). Telangana. Published at V.M.PUBLICATIONS Plot No : 108, Shiva shankar colony, Kuntloor( vil), Abdulpurmet(mdl),Telangana State. Pin : 501505, Editor : GUNTOJU VISHNU MURTHY, RNI No : APTEL/31957/2009. Cell No : 96765 49223.

# నీలగిరి వార్త

మన కోసం మన వార్త

03

శుక్రవారం

13.03.2026


## నవాబు పేట్ మండల రాజకీయ పార్టీల నాయకుల సమావేశ వేదిక

**నీలగిరి వార్త వికారాబాద్ జిల్లా ప్రతినిధి నవాబుపేట్ మండలం**

మండల తాసిల్దార్ కార్యాలయంలో రాజకీయ పార్టీ నాయకులతో సమావేశం నిర్వహించడం జరిగింది ఇట్టి సమావేశం నందు క్రింద విషయం చర్చించి వాటిపైన సూచనలు సేకరించడం జరిగిందని ఈ సమావేశానికి నందు అందరూ ఎలక్షన్ కమిషనర్ గుర్తించబడిన జాతీయ రాజకీయ పార్టీల నాయకులను మండలంలోని గ్రామాల వారిగా సమావేశానికి హాజరై ఈ క్రింది విషయాలను చర్చించి సూచనలు స్వీకరించి నిర్ణయాలు తీసుకోవడమైనది మన రాష్ట్రంలో రాష్ట్ర ఎలక్షన్ కమిషన్ ఆధ్వర్యంలో నిర్వహించే స్పెషల్ ఇంటర్వ్యూ స్పెషల్ ఇంటర్వ్యూ రివిజన్ గురించి చర్చించి అందరి సహకారం అందించవలసిందిగా కోరడమైనది ఓటర్ లిస్ట్ నందు సవరణలు ఫారం ఎనిమిదిలో దరఖాస్తులు చేసుకోవాల్సిందిగా వారికి వారి సవరణ దరఖాస్తు చేసుకోవడానికి సూచనలు చేసి ఓటర్ లిస్ట్ నందు సవరణలు చేయడానికి సూచించడం అయినది రాష్ట్రంలో నిర్వహించే స్త్రీలకు పార్టీల తరపున బూత్ లెవెల్ ఏజెంట్స్ బిఎల్ఏ ను పార్టీల నుండి నియామించి బూత్ లెవెల్ ఆఫీసర్స్ ఫారం ను సమర్పించి అదేవిధంగా బూత్ లెవెల్ ఆఫీసర్లకు సహకరించి ప్రజల్లో ఓటర్ నమోదు కొరకు సహకరించడమైందని తప్పులు లేని ఓటర్ లిస్టు ని తయారు చేయడానికి అందరూ సహకరించవాలని తీర్మానం చేయడమైనది.



## విద్యార్థి బి. రంగప్పకు ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి అభినందనలు

**మల్కాజిగిరి నీలగిరి వార్త**

మల్కాజిగిరి: మన విద్యార్థుల ప్రతిభకు ఆకాశమే హద్దు అని మరోసారి నిరూపితమైంది. 2025-26 ఇన్‌స్పైర్ మనక్ అవార్డుకు నామినేట్ అయిన 8వ తరగతి విద్యార్థి బి. రంగప్పను మల్కాజిగిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి ప్రత్యేకంగా అభినందించారు. ప్రాజెక్ట్ పరిశీలన రంగప్ప రూపొందించిన సైన్స్ ప్రాజెక్ట్ వివరాలను ఎమ్మెల్యే ఆసక్తిగా విన్నారు.కళాశాల సహకారం విద్యార్థి ప్రతిభను గుర్తించిన ఎమ్మెల్యే, వెంటనే తన ఇంజనీరింగ్ కళాశాల ఈసీఈ డిపార్ట్‌మెంట్ హెచ్ ఓ డి తో మాట్లాడారు. విద్యార్థి అన్వేషణకు మద్దతుగా నిలవాలని, ప్రోటోటైప్ తయారీలో పాఠశాలతో సహకరించాలని సూచించారు.ఈ కార్యక్రమాన్ని మాజీ కార్పొరేటర్ జగదీష్ గౌడ్ దగ్గరుండి సమన్వయం చేశారు.ఈ సమావేశంలో కరస్పాండెంట్ పి. రవి కిరణ్, హెడ్ మాస్టర్ సి హెచ్ ఉషా రాణి, మెంటర్ మరియు ఫిజిక్స్ టీచర్ జి. అశోక్ మరియు విద్యార్థి తల్లిదండ్రులు పాల్గొని సంతోషాన్ని వ్యక్తం చేశారు.



## ఘనంగా కాంగ్రెస్ నేత నరేష్ జన్మదిన వేడుకలు

**శేరిలింగంపల్లి నీలగిరి వార్త**

కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు అనిల్ కుమార్ యాదవ్ అనుచరుడు నరేష్ జన్మదినం సందర్భంగా గురువారం కాంగ్రెస్ కార్యకర్తలు ఆయనను కలసి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేసారు. ఈ సందర్భంగా కార్యకర్తలు శాలువాల తో సత్కారించి కేక్ కట్ చేసి నరేష్ కి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. నరేష్ ఆయురారోగ్యాలతో పాటు పార్టీ లో మంచి భవిష్యత్తు ఉండాలని ఆకాంక్షిస్తూ అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మహేందర్ ( టీంకు ) పవన్, అంబు, నాగరాజు, పిల్లి అనిల్, సాయి,పలువురు కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



## టీఎన్జీవో కాలనీలో గుంతలమయంగా మారిన రోడ్లు: దేవరకొండ బాలకృష్ణ

**శేరిలింగంపల్లి నీలగిరి వార్త..**

శేరిలింగంపల్లి నియోజకవర్గ పరిధిలోని గచ్చిబౌలి డివిజన్టీఎన్జీవో కాలనీలో పి ఏ సి చైర్మన్ ఆర్కెపూడి గాంధీరోడ్డు శంకుస్థాపన ఫిబ్రవరి 7వ తారీఖున జరిగింది. కానీ ఇంకా పనులు ప్రారంభం కాకపోవడం వల్ల రోడ్డు పరిస్థితి మరింత అధ్వాన్నంగా మారింది. కాలనీ లోపల చాలా స్కూల్స్, కమర్షియల్ కాంప్లెక్సెస్ రెసిడెన్సెస్ ఉన్నాయి. వారందరు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. తరితగతిన పనులు పూర్తి చేయాలని దేవరకొండ బాలకృష్ణ కాలనీవాసులు కోరుతున్నారు.



## ప్రజల మన్ననలు పొందేలా

# ప్రజా ప్రతినిధులు పని చేయాలి

- రాష్ట్ర నీటిపారుదల, పౌర సరఫరాల శాఖల మంత్రి వర్యులు నలమాద ఉత్తమ కుమార్ రెడ్డి
- శిక్షణ కార్యక్రమాన్ని ప్రజాప్రతినిధులు సద్వినియోగం చేసుకోవాలి
- గ్రామ పంచాయతీ నిధులను ప్రణాళిక బద్ధంగా వినియోగించాలి
- ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా ప్రజా ప్రతినిధులకు నిర్వహించిన శిక్షణ కార్యక్రమంలో పాల్గొన్న మంత్రి, జిల్లా కలెక్టర్

**నీలగిరి వార్త, సూర్యాపేట:-**










గురువారం ప్రజాపాలన - ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా స్థానిక రవి ఫంక్షన్ హాల్ లో నూతనంగా ఎన్నుకోబడిన సర్పంచులు, మునిసిపల్ చైర్ పర్సన్, వార్డు కౌన్సిలర్ లు, ఇతర ప్రజా ప్రతినిధులకు నిర్వహించిన శిక్షణ కార్యక్రమం లో ముఖ్య అతిధిగా రాష్ట్ర ఇరిగేషన్ శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి పాల్గొన్నారు. జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్, జిల్లా ఎస్పి నరసింహ తో కలిసి జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు.ఈ సందర్భంగా మంత్రి నలమాధ ఉత్తమ కుమార్ రెడ్డి మాట్లాడుతూ మార్చి 6 నుంచి జూన్ 12 వరకు ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యక్రమాన్ని ముఖ్యమంత్రి, రాష్ట్ర కేబినెట్ ఆలోచనల మేరకు రాష్ట్ర వ్యాప్తంగా అమలు చేస్తున్నామని, ప్రజల కోసం రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వాలు చేస్తున్న అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలు గురించి అవగాహన కల్పించడంతో పాటు అర్హులైన లబ్ధిదారు లకు అవి చేరేలా చూడాలని తెలిపారు.ప్రజలకు మంచి చేయాల్సిన బాధ్యత మనపై నేడు ఉందని అన్నారు. ప్రతి రోజు ఉదయం, సాయంత్రం కొంత సమయం కేటాయిస్తే క్షేత్రస్థాయిలో మంచి మార్పు కనిపిస్తుందని అన్నారు. పాలక వర్గాలు లేక గ్రామాలకు నిధులు రాలేదని, గత నెలన్నర కాలంలో పెద్ద ఎత్తున నిధులు విడుదల అయ్యాయని, మార్చి 31 లోపు మరిన్ని నిధులు విడుదల అవుతాయని మంత్రి తెలిపారు. ప్రతి గ్రామానికి జనాభా ఆధారంగా 5 లక్షల నుంచి 60 లక్షల రూపాయల వరకు నిధులు విడుదల అయ్యాయని, ఈ నిధులు ప్రణాళికాబద్ధంగా వినియోగించుకోవాలని అన్నారు. చట్ట పరిధిలో నిధులను సద్వినియోగం చేయాలని, ఒక్క రూపాయి కూడా దుర్వినియోగం కాకుండా కాపలాదారుగా ఉండాలని తెలిపారు.పేద ప్రజలకు నిరంతరం మంచి చేసే విధంగా, రాజకీయాలక తీతంగా ప్రభుత్వం పని చేస్తున్నదని అన్నారు. ఎన్నికల వరకే రాజకీయాలు ఉంటాయని, ప్రస్తుతం గెలిచిన ప్రతి ఒక్క ప్రజా ప్రతినిధి ఆ ప్రాంతాల అభివృద్ధి కోసం పని చేయాలని కోరారు. ప్రతి ప్రాంత అభివృద్ధికి పార్టీలకతీతంగా తన సహకారం ఉంటుందని ఆయన తెలిపారు. రాబోయే వేసవిలో త్రాగునీటి సమస్య ఏ గ్రామంలో లేకుండా ఉండే విధంగా అధికారులు, నూతన ప్రజాప్రతినిధులు సమన్వయంతో పని చేయాలని మంత్రి సూచించారు. గ్రామాలలో సమస్యలు కేవలం డబ్బుతో మాత్రమే పరిష్కారం కావని అన్నారు. సిసి రోడ్ల, డ్రైయిన్ నిర్మాణ పనులు నాణ్యతతో చేపట్టడం చాలా కీలకమని అన్నారు. గ్రామాలలో నిర్మించే నూతన రోడ్లు, డ్రైయిన్ సమయంలో అధికారులు ప్రజా ప్రతినిధుల పర్యవేక్షణ అధికంగా ఉండాలని, ఎక్కడ కూడా మురుగునీరు నిల్వ ఉండకుండా చూడాలని అన్నారు. తెలంగాణలో ఈ ఖరీఫ్ సీజన్లో దేశంలో ఎక్కడ లేని విధంగా 148 లక్షల మెట్రిక్ టన్నుల వరి ధాన్యం పండినదని, రైతుల నుండి 72 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని కొనుగోలు చేసి ఒక ఖరీఫ్ పంటకే రైతులకు 20 వేల కోట్లు చెల్లించినామని, కొనుగోలు బోనస్ కింద 40 వేల కోట్లు చెల్లించినామని, ఈ రబీ సీజన్లో 90 లక్షల మెట్రిక్ తన్నుల వరి ధాన్యం కొనుగోలు చేయుటకు లక్ష్యంగా పెట్టుకున్నామని అన్నారు. ప్రజలతో నిరంతరం ప్రజా ప్రతినిధులు అందుబాటులో ఉంటూ సమయస్ఫూర్తితో ప్రజల సమస్యలకు పరిష్కారం చూపాలని అన్నారు. నేటి శిక్షణ కార్యక్రమాన్ని ప్రజా ప్రతినిధులు సరిగ్గా వినియోగించు కోవాలని సూచించారు. లిజిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి ఆదేశాలు మేరకు రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రజా పాలన - ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యక్రమం విజయవంతం చేసేందుకు స్థానిక ప్రజా ప్రతినిధులను భాగస్వామ్యం చేయడం కీలకమని తెలిపారు. 99 రోజుల కార్యక్రమం పై స్థానిక ప్రజాప్రతినిధులకు అవగాహన కల్పించేందుకు శిక్షణ కార్యక్రమం నిర్వహించాలని ముఖ్యమంత్రి ఆదేశాల మేరకు నేడు ఈ శిక్షణ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ప్రజా ప్రతినిధులకు గుర్తింపు కార్డులు, 99 రోజుల కార్యక్రమంపై మెటీరియల్ అందించామని అన్నారు. ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా 99 రోజుల పాటు 10 థీమ్స్ లో చేపట్టే ప్రోగ్రాంలలో ప్రజా ప్రతినిధుల భాగస్వామ్యం, ప్రభుత్వ ప్రతిష్టాత్మక కార్యక్రమాలైన వివిధ సంక్షేమ, అభివృద్ధి పనుల అమలు గురించి అవగాహన, పంచాయతీ, మున్సిపల్ చట్టాల గురించి కూడా శిక్షణ అందిస్తామని కలెక్టర్ తెలిపారు. నేటి శిక్షణ కార్యక్రమాన్ని స్థానిక సంస్థల ప్రజా ప్రతినిధులు పూర్తి స్థాయిలో సద్వినియోగం చేసుకుంటే క్షేత్రస్థాయిలో ప్రజలకు మెరుగైన సేవలు అందించే అవకాశం ఉంటుందని అన్నారు. ఇంటారాక్టివ్ సెషన్ లాగా నేటి శిక్షణ కార్యక్రమం ఉంటుందని, ప్రతి ఒక్కరూ తమకు ఉన్న సందేహాలను ఎప్పటికప్పుడు నివృత్తి చేసుకోవాలని కలెక్టర్ కోరారు.ఈ కార్యక్రమంలో కోదాడ శాసనసభ్యులు పద్మావతి రెడ్డి, తుంగతుర్తి శాసనసభ్యులు మందుల సామేలు, తెలంగాణ టూరిజం డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ పటేల్ రమేష్ రెడ్డి, అదనపు కలెక్టర్ కె. సీతారామారావు,జెడ్పీ సిఈఓ శిరీష, డిపిఓ యాదగిరి, సిపిఓ కిషన్, డివైఎస్ఓ వెంకట రెడ్డి, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ వెంకటరమణ, సర్పంచులు, మునిసిపల్ చైర్ పర్సన్లు, వార్డు కౌన్సిలర్ లు, ప్రజా ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

# తహసీల్దార్ కార్యాలయంలో ఆర్ఐ పై అవినీతి ఆరోపణలు

**- వారసత్వ ఫైళ్లపై నెలల తరబడి వేధింపులు ఫీల్డ్ ఎంక్వైరీకూ డబ్బుల డిమాండ్?**





ప్రజలకు సేవ చేయాల్సిన తహసీల్దార్ కార్యాలయం అవినీతికి అడ్డాగా మారిందన్న ఆరోపణలు తీవ్రంగా వినిపిస్తున్నాయి ముఖ్యంగా అక్కడ పనిచేస్తున్న ఆర్ఐ (రెవెన్యూ ఇన్స్పెక్టర్) పై స్థానికులు, బాధితులు తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు వారసత్వపు రిజిస్ట్రేషన్‌కు సంబంధించిన ఫైళ్ల విషయంలో బాధితులను నెలల తరబడి కార్యాలయం చుట్టూ తిప్పిస్తూ డబ్బులు డిమాండ్ చేస్తున్నాడని ఆరోపిస్తున్నారు బాధితులు తెలిపిన వివరాల ప్రకారం వారసత్వానికి సంబంధించిన ఫైళ్లు ఆరు నెలలు గడిచినా ముందుకు కదలకపోవడం గమనార్హంగా మారింది ఫైల్ ముందుకు సాగాలంటే ముందుగా డబ్బులు ఇవ్వాల్సిందేనని, లేకపోతే ఫైల్ అదే దశలో నిలిచిపోతుందని బాధితులు వాపోతున్నారు ఫీల్డ్ ఎంక్వైరీ చేయాలంటే ముందుగా జేబులో డబ్బులు పెట్టాల్సిందేనని డబ్బులు ఇవ్వకపోతే ఫీల్డ్‌కు రావడం కూడా జరగదని వారు ఆరోపిస్తున్నారు ఇంకా కొందరు బాధితుల మాటల్లో చెప్పాలంటే ఎక్కువ మొత్తంలో డబ్బులు తీసుకున్న సందర్భాల్లో అసలు ఫీల్డ్ ఎంక్వైరీకి వెళ్లకుండానే వెళ్లినట్టుగా నమోదు చేసి ఫైళ్లను ఓకే చేస్తున్నాడని కూడా ఆరోపణలు వినిపిస్తున్నాయి దీంతో కార్యాలయ పనితీరుపై ప్రజల్లో అనుమానాలు వ్యక్తమవుతున్నాయి ఇదిలా ఉండగా కార్యాలయంలో పని కోసం ముందుగా ఆర్ఐను కలిస్తే విపిఓ పట్టించుకోకపోవడం విపిఓను ముందుగా కలిస్తే ఆర్ఐ పట్టించుకోకపోవడం కూడా బాధితులకు మరింత ఇబ్బందిగా మారిందని స్థానికులు చెబుతున్నారు “ఎవరు ముందుగా అప్రోచ్ అయితే వారికే డబ్బులు వస్తాయిడ నాకేం వస్తుంది” అంటూ బాధితులను నెలల తరబడి తిప్పిస్తున్నారని వారు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు ఫైల్ గురించి అడిగితే “నీ ఫైల్ నా దగ్గర లేదు” అంటూ బాధితులను తిరిగి తిరిగి కార్యాలయానికి రావాల్సిన పరిస్థితి కల్పిస్తున్నాడని ఆరోపిస్తున్నారు అంతేకాకుండా కార్యాలయంలో ఒక్కో సర్టిఫికెట్‌కు ఒక్కో రేటు నిర్ణయించి డబ్బులు వసూలు చేస్తున్నారని డబ్బులు ఇవ్వకపోతే పనులు జరగవని స్థానికులు తీవ్రంగా ఆరోపిస్తున్నారు ప్రభుత్వ సేవలు పొందడానికి ప్రజలు లంచాలు ఇవ్వాల్సిన పరిస్థితి ఏర్పడటం దురదృష్టకరమని వారు మండిపడుతున్నారు ఈ అవినీతి





వ్యవహారానికి సంబంధించిన పూర్తి వివరాలు, బాధితుల వాంగ్మూలాలు, సంబంధిత ఆధారాలతో ఆ ఆర్ఐ ఎవరు? ఎలా అవినీతి జరుగుతోంది? అనే అంశాలను త్వరలోనే “నీలగిరి వార్త” ప్రజల ముందుకు తీసుకురానుంది. ప్రజలకు నిజాలు తెలియజేసే దిశగా పూర్తి కథనాన్ని త్వరలో ప్రచురించనున్నట్లు సమాచారం

# మహిళా సాధికారతే లక్ష్యం మహిళలందరూ అన్ని రంగాల్లో పురోగమించాలి

**- టీపీసీసీ ప్రధాన కార్యదర్శి, అంతర్జాతీయ ఆర్య వైశ్య ఫెడరేషన్ జాతీయ వర్కింగ్ ప్రెసిడెంట్ రాష్ట్ర అధ్యక్షుడు ఉప్పల శ్రీనివాస్ గుప్త**

**ఎల్బీనగర్ నీలగిరి వార్త (మార్చి 12):**

అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని గురువారం చైతన్యపురి కమ్యూనిటీ హాల్‌లో "ఓం శ్రీ మాత్రే నమః" సంస్థ మంజుల ఆధ్వర్యంలో నిర్వహించిన అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకల్లో ఉప్పల శ్రీనివాస్ గుప్త ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా మహిళలకు శుభాకాంక్షలు తెలియజేసిన శ్రీనివాస్ గుప్త, సమాజ అభివృద్ధిలో మహిళల పాత్ర ఎంతో గొప్పదని అన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో కాంగ్రెస్ ప్రభుత్వం మహిళలకు 75 % మున్సిపల్ చైర్మన్ గా , కౌన్సిలర్ లుగా అవకాశం కల్పించాడు అని ఆయన అన్నారు. పురుషులకు దీటుగా అన్ని రంగాల్లో అభివృద్ధి చెందాలి అని ఆయన అన్నారు.

కుటుంబం నుండి దేశ నిర్మాణం వరకు ప్రతి రంగంలో మహిళలు విశేషమైన సేవలు అందిస్తున్నారని పేర్కొన్నారు. మహిళలకు సమాన హక్కులు,



అవకాశాలు కల్పించేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మహిళా సంఘాల ప్రతినిధులు, కాలనీ వాసులు మరియు స్థానిక నాయకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకుని మహిళలను సత్కరించి, వారికి శుభాకాంక్షలు తెలియజేశారు.

# ప్రతిమ హాస్పిటల్లో క్యాన్సర్ పై ఉచిత చికిత్సలు

**వరంగల్ బ్యూరో నీలగిరి వార్త**

గురువారం రోజున స్థానిక వరంగల్ శ్రీ గోవిందరాజుల గుట్ట ఆలయ ప్రాగాణంలో ఏర్పాటు చేసిన చాత్తాద శ్రీవైష్ణవ సంఘము జిల్లా అధ్యక్షులు శ్రీ తిరుణగిరి చందర్ వారి కార్యవర్గ సభ్యుల ఆధ్వర్యంలో జరిగిన సభ్యుల కార్యకర్తల సమావేశంలో బంధుసేవకై 3 సంవత్సరాల పాటు వివిధ కార్యక్రమాలు నిర్వహించాలని ఎజెండా గా వన సమారాధన, ఆత్మీయ సమ్మేళనం, సర్వసభ్య సమావేశాలు, ఆధ్యాత్మిక పారాయణాలు, దైవ దర్శన యాత్రలు, ముక్యంగా చదివే విద్యార్థులకు ఉపకార వేతనాలు, వితంతు వృద్ధులకు ప్రత్యేక ఆర్థిక సహరాన్ని రామానూజ ట్రస్ట్ నుండి, రాష్ట్ర సంఘము నుండి నిధులు తెప్పించడం, మహిళల ఆరోగ్యం పట్ల శ్రద్ధ, ఇత్యాధి ప్రణాళిక తో సభ్యులు నర్సంపేట, వరంగల్, వర్ధన్నపేట బంధువులు కార్యకర్తలు సంఘము సేవలో పాల్గొనాలని, గుట్ట అర్చకుల ఆధ్వర్యంలో రాబోయే బ్రహ్మోస్తవాలు కుల సంఘము సభ్యులు మహిళలు అధిక సంఖ్యలో పాల్గొనాలని, అధ్యక్షులు చందర్ సభ్యులనుద్దేశించి మాట్లాడారు, ముఖ్య సలహా దారు దాస్యం. రంగనాధ స్వామి మాట్లాడుతు ప్రతిమ హాస్పిటల్ నిర్వహించే ఉచిత క్యాన్సర్ కరపత్ర పంపిణి చేస్తూ క్యాన్సర్ ఉచిత పరీక్షలు చేసుకోవాలని చెప్పారు. ఈ కార్యక్రమంలో తోలుత కార్యవర్గ సభ్యులచె ప్రమాణ స్వీకారం చేయించినారు, ఇట్టి కార్యక్రమంలో అధ్యక్షులు. టి. చందర్,కార్యదర్శి రూపావతి ఉపాధ్యక్షులు దాస్యం. శ్రీనివాస స్వామి, మహిళ ఉపాధ్యక్షులు గోవిందం. పద్మావతి, కోశాధికారి. దాస్యం. నారాయణస్వామి, సంయుక్త కార్యదర్శి దాస్యం. రవి,సంప్రదాయ కార్యదర్శి. వరయోగుల వేణుమాధవ్, లక్ష్మణ స్వామి,వరుణ్ స్వామి, వెంకటేశ్వర్లు, క్రాంతి, లక్ష్మీ ప్రసాద్ జగన్నాధం, వేణు,కిరణ్, రాము, వెంకటేశ్వర్లు, కూర్మాచలం. కృష్ణ గోవిశీదు, హేమంత్, యదుగిరి.



వెంకటేశ్వర్లు, తిరునగిరి. యాదగిరి తదితరులు పాల్గొని గోశాల సందర్శించి సేవించుకొని సమావేశం పూర్తి చేసుకున్నారు, డివిజన్ వరంగల్ సిటీ అధ్యక్షులుగా జగన్నాదం. వేణుస్వామి, ప్రధాన కార్యదర్శి. వరయోగుల. శ్రీకాంత్, ఉపాధ్యక్షులు కూర్మాచలం. కృష్ణ గోవింద్, మహిళ ఉషశ్రీ కోశాధికారి. జగన్నాధం. కిరణ్ స్వామి, గౌరవాధ్యక్షులుగా వరయోగుల. వెంకటేశ్వర్లు, ఈసీ సభ్యులుగా జగన్నాధం. క్రాంతి కుమార్, వరయోగుల. కృష్ణ స్వామి, కుర్మాచలం. హేమంత్, జగన్నాదం. రాము,రాంప్రసాద్ అందరూ ఏకగ్రీవ తీర్మాణం తో సభ్యులు ప్రమాణ స్వీకారం చేశారు.

# పలు వివాహ వేడుకలకు హాజరైన చల్మెడ

**- బిఆర్ఎస్ పార్టీ వేములవాడ నియోజకవర్గ ఇన్చార్జి చల్మెడ లక్ష్మీనరసింహారావు**

**నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి**

రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ మండలం లింగంపల్లి గ్రామానికి చెందిన బిఆర్ఎస్ నాయకులు ఆకుల అంజయ్య-మల్లవ్వల కుమారుడు ఆకుల వెంకటేష్ వివాహ వేడుక వేములవాడ పట్టణంలోని రాజశ్రీ ఫంక్షన్ హాల్లో జరగగా లిబిఆర్ఎస్ పార్టీ వేములవాడ నియోజకవర్గ ఇన్చార్జి చల్మెడ లక్ష్మీ నరసింహారావు హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు. వారి వెంట సీనియర్ నాయకులు గోపు పరశు రాములు, అరె మహేందర్, కుంట బాలరాజు భూమయ్య, మహిపాల్, బాబు, తదితరులు పాల్గొన్నారు.

**చందుర్తి మండలంలోని వివాహ వేడుకకు హాజరైన చల్మెడ**

చందుర్తి మండలం ఎన్గంటి గ్రామానికి చెందిన బిఆర్ఎస్ నాయకులు గుంటీ గంగాధర్ మేన కోడలు మ్యాకల భవాని వివాహ వేడుకకు బిఆర్ఎస్ పార్టీ వేములవాడ నియోజకవర్గ ఇన్చార్జి చల్మెడ లక్ష్మీనరసింహారావు హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు. వారి వెంట మండల అధ్యక్షుడు మ్యాకల ఎల్లయ్య, సీనియర్ నాయకులు జలగం కిషన్ రావు, తిప్పని శ్రీనివాస్, బైరగోని రమేష్ అసిన్పర్తి సుధాకర్, ఎండి ఇస్మాయిల్, మాదాసు ప్రసాద్, దుమ్మా ఆనంద్, పోతరాజు నాగేష్ ,కుటుంబ జనార్ధన్ లింగంపల్లి తిరుపతి ,స్వామి తదితరులు పాల్గొన్నారు.





# అమెరికా 'వాసవి' ప్రతినిధులకు కామారెడ్డిలో ఘన సన్మానం

**- అధ్యక్షులు మొగిలిపల్లి భూమేష్ గుప్త సమర్థ నాయకత్వంలో వైశ్య ఐక్యతకు సరికొత్త బాటలు:**

**నీలగిరి వార్త జిల్లా ప్రతినిధి**

ఎన్.ఆర్.ఐ.వి.ఏ నేతలకు ఆత్మీయ స్వాగతంకామారెడ్డి: అమెరికా గడ్డపై ఆర్యవైశ్యుల ఖ్యాతిని చాటుతూ, సేవా కార్యక్రమాల్లో అంతర్జాతీయ గుర్తింపు పొందిన ఎన్.ఆర్.ఐ.వి.ఏ (ఎన్నారై వాసవి ప్రతినిధులు) ప్రతినిధులు కామారెడ్డి పట్టణానికి విచ్చేసిన సందర్భంగా వారికి అపూర్వ స్వాగతం లభించింది. కామారెడ్డి పట్టణ ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ సన్మాన కార్యక్రమం వైశ్య సమాజం యొక్క ఐక్యతకు నిదర్శనంగా నిలిచింది.

విదేశాల్లో ఉన్నా స్వజాతి సేవలో నిరంతరం:

సముద్రాల అవతల నివసిస్తున్నా, మాతృభూమిపై మక్కువతో ఆపదలో ఉన్న వైశ్యులకు అండగా నిలుస్తున్న సంస్థ ప్రతినిధులను కామారెడ్డి గడ్డపై గౌరవించుకోవడం గర్వకారణమని సంఘ సభ్యులు కొనియాడారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ప్రముఖులు:

- రమేష్ బాపనపల్లి అధ్యక్షుడు, ఎన్.ఆర్.ఐ.వి.ఏ
- ప్రవీణ్ తడకమల్ల కాబోయే అధ్యక్షుడు, ఎన్.ఆర్.ఐ.వి.ఏ
- మహేష్ జెమోల్ల ప్రధాన కార్యదర్శి, ఎన్.ఆర్.ఐ.వి.ఏ
- నాగేందర్ ఐత మాజీ అధ్యక్షుడు, ఎన్.ఆర్.ఐ.వి.ఏ
- శంకర్ శెట్టి మాజీ చైర్మన్, ఎన్.ఆర్.ఐ.వి.ఏ

**ఘనంగా సన్మాన మహోత్సవం:**

పట్టణ ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు మొగిలిపల్లి భూమేష్ గుప్తా గారు మరియు కార్యవర్గ సభ్యుల నేతృత్వంలో అతిథులను శాలువాలు, పూలమాలలతో ఘనంగా సత్కరించారు. కార్యదర్శి కూర శ్రీనివాస్ గుప్త, కోశాధికారి విశ్వనాథుల రాజేందర్ గుప్త మరియు పట్టణంలోని వివిధ వీధుల (గల్లీ) సంఘాల నాయకులు, ప్రముఖులు పెద్ద సంఖ్యలో పాల్గొని అతిథులకు శు



భాకాంక్షలు తెలియజేశారు.ి "ప్రపంచవ్యాప్తంగా ఉన్న వైశ్యులందరూ ఒకే కుటుంబం అనే భావనను ఈ కార్యక్రమం చాటిచెప్పింది. ప్రవాస భారతీయులు చేస్తున్న సేవా కార్యక్రమాలు ప్రతి ఒక్కరికీ స్ఫూర్తిదాయకం." అని వక్తలు అభిప్రాయపడ్డారు.

**కార్యక్రమ విశేషాలు:**

-ఐక్యత చాటిన యువత: ఈ కార్యక్రమంలో పట్టణంలోని వైశ్య యువకులు, ప్రముఖులు భారీగా పాల్గొని అతిథులకు సంఘీభావం తెలిపారు.

- సేవా సంకల్పం: సమాజ హితం కోరి పనిచేస్తున్న నాయకులను గౌరవించడం ద్వారా సేవా దృక్పథాన్ని పెంపొందించడం ఈ కార్యక్రమ ముఖ్య ఉద్దేశ్యం.

- ఆత్మీయ పలకరింపులు: విదేశాల్లో స్థిరపడినా తమ మూలాలను మరవకుండా కామారెడ్డికి విచ్చేసిన నేతలను పట్టణ ప్రజలు ఆత్మీయంగా అభినందించారు.

చివరగా, వాసవి మాత ఆశీస్సులతో వైశ్య సమాజం మరింత బలోపేతం కావాలని, ప్రపంచవ్యాప్తంగా ఉన్న వైశ్యులందరూ పరస్పరం సహకరించుకోవాలని ఆకాంక్షిస్తూ కార్యక్రమం ముగిసింది.

# ముదబ్బీర్ అలీ ఖాన్ ఆధ్వర్యంలో ఘనంగా 13వ ఇఫ్తార్ విందు

**ఎల్బీనగర్ నీలగిరి(వార్త 12):**

వనస్థలిపురం డివిజన్ పరిధిలోని గురుద్వారు రోడ్డులో బిఆర్ఎస్ సీనియర్ నాయకులు ముదబ్బీర్ అలీఖాన్ ఆధ్వర్యంలో ఇఫ్తార్ విందును బుధవారం రాత్రి ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎల్బీనగర్ ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్ రెడ్డి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు .ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ కుల మతాలకు అతీతంగా పండుగలను సామరస్యంగా జరుపుకోవాలని ఆయన సూచించారు. అనంతరం ముదబ్బీర్ అలీ ఖాన్ మాట్లాడుతూ గత 13 సంవత్సరాల నుండి నిర్వహించడం జరుగుతుందని ఆయన తెలిపారు .కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ జిట్టా రాజశేఖర్ రెడ్డి, వనస్థలిపురం డివిజన్ భారస పార్టీ అధ్యక్షులు చింతల రవికుమార్, మధు గౌడ్, నవీద్, సంజయ్,కిషోర్ కుమార్ మరియు పలువురు భారస నాయకులు, ముస్లిం పెద్దలు పాల్గొన్నారు.



# గంగ్యాడ జడ్పీ హైస్కూల్ పహరి గోడ నిర్మాణం పనులు చేపట్టిన

**- గ్రామ సర్పంచ్ దోసాడ మల్లేష్**

**నీల గిరి వార్త వికారాబాద్ జిల్లా ప్రతినిధి నవాబుపేట్ మండలం**

నవాబుపేట్ మండల పరిధిలోని గంగ్యాడ గ్రామంలో జడ్.పి.హెచ్.ఎస్ హైస్కూల్ పహరి గోడ నిర్మాణానికి గ్రామ సర్పంచ్ శంకుస్థాపన చేయడం జరిగింది ఎన్ఆర్ఈజీఎస్ నిధులతో పది లక్షలు అదే విధంగా ఎస్ డి ఎఫ్ స్పెషల్ ఫండ్ కింద 5 లక్షలు నిధులతో స్కూల్ ప్రహరీ గోడ నిర్మించడం జరుగుతుందని తెలిపారు అదే విధంగా స్మశాన వాటిక పహరి గోడ నిర్మించుటకు ఎంపీడీవో నిధులను మంజూరు చేస్తానని పేర్కొన్నారు. గ్రామానికి కొత్తగా రెండు బోర్ బావిలు నిర్మించుటకు ఏర్పాటు చేస్తామని పేర్కొన్నారు గ్రామంలో వివిధ డెవలప్మెంట్ అంశాలపై గ్రామ సర్పంచ్ మాట్లాడడం జరిగింది గ్రామంలో అభివృద్ధి లక్ష్యంగా ప్రజా ప్రణాళిక కార్యక్రమంలో గ్రామాన్ని పారిశుద్ధంగా ఉంచడమే దిశగా వెళ్తున్నామని అన్నారు .ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ భానూరి హరీశ్వర్ రెడ్డి వార్డు సభ్యులు యాదయ్య రాజు శ్రీధర్ రాజేశ్వర్ గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.



# ఇఫ్తార్ విందు కార్యక్రమంలో పాల్గొన్న

**- ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి, కలెక్టర్ డాక్టర్ సత్య శారద.**

**వరంగల్ బ్యూరో నీలగిరి వార్త**

గురువారం గ్రేటర్ వరంగల్ 16వ డివిజన్ పరిధిలోని జాన్ పాక గోల్డెన్ విల్లా యందు 15వ,16వ ,17వ డివిజన్ గీసుగొండ మండల పరిధిలోని ముస్లిం,మైనారిటీలకు ఏర్పాటు చేసిన ఇఫ్తార్ విందు కార్యక్రమంలో వరంగల్ జిల్లా కలెక్టర్ సత్య శారద తో కలిసి పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాశ్ రెడ్డి పాల్గొన్నారు. అనంతరం ముస్లిం సోదరులకు రంజాన్ శుభాకాంక్షలు తెలియజేశారు. రంజాన్ మాసం పవిత్రత, సహనం, సోదరభావానికి ప్రతీక అని తెలిపారు. ప్రజలందరూ సుఖ సంతోషాలతో ఉండాలని అల్లా ఆశీస్సులు అందరిపైనా ఉండాలని ప్రార్థనలు జరిపారు.




# నూతన వధూవరులను ఆశీర్వదించిన.

**- వరంగల్ డీసీసీ అధ్యక్షులు మొహమ్మద్ అయుబ్.**

**వరంగల్ బ్యూరో నీలగిరి వార్త**

గురువారం దూపం సంపత్ కుమార్తె విహాహ వేడుకకు హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించిన వరంగల్ డీసీసీ అధ్యక్షులు అయూబ్ మహమ్మద్ వారి వెంట కాంగ్రెస్ సీనియర్ నాయకులు కరాటే ప్రభాకర్ పలువురు కాంగ్రెస్ సీనియర్ నాయకులు హాజరయ్యారు.



# బిజెపి అధికార ప్రతినిధి గా రవికుమార్ యాదవ్ నియామకం

- శుభాకాంక్షలు తెలిపిన గణేష్ ముదిరాజ్..

మియాపూర్ నీలగిరి వార్త..

భారతీయ జనతా పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధిగా నియమితులైన రవి కుమార్ యాదవ్ ను మియాపూర్ డివిజన్ కు చెందిన బీజేపీ సీనియర్ నాయకులు గుండె గణేష్ ముదిరాజ్ మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు. రవికుమార్ యాదవ్ బిజెపి పార్టీ కి చేసిన సేవలను గుర్తించి ఈ పదవి ఇచ్చినందుకు అధిష్టానవర్గానికి కృతజ్ఞతలు తెలిపారు. ఆయన అండదండలతో మేము మరింత ఉత్సాహంగా పనిచేస్తామని గణేష్ ముదిరాజ్ అన్నారు.ఈ సందర్భంగా పార్టీ బలోపేతం, ప్రజా సమస్యలు మరియు రాబోయే పార్టీ కార్యక్రమాలపై సవివరంగా చర్చించారు. ప్రజల సమస్యలను ప్రభుత్వశీ దృష్టికి తీసుకెళ్లడంలో బీజేపీ నాయకులు ఎప్పటికప్పుడు ముందుండి పని చేస్తారని తెలిపారు.పార్టీ సిద్ధాంతాలను ప్రజల్లోకి తీసుకెళ్లి, పార్టీని మరింత బలపరచడానికి కలిసి కట్టుగా పనిచేయాలని రవికుమార్ యాదవ్ సూచించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు సారా రాము, కార్యకర్తలు పాల్గొన్నారు.




# మంత్రి పొన్నం ప్రభాకర్ ను కలిసిన భీమ్ భరత్

- మండల పరిధిలోని పలు గ్రామాలకు బస్సు సౌకర్యం కల్పించండి

నీలగిరి వార్త వికారాబాద్ జిల్లా ప్రతినిధి నవాబుపేట్ మండలం

నవాబ్ పేట మండలం గంగ్యాడ , పూలపల్లి , నారేగూడ , సిద్ధులూర్ గ్రామాల కి బస్ సౌకర్యం లేనందున విద్యార్థులకు , రైతులకు , ప్రజలు అనేక ఇబ్బందులు పడుతున్నారని వికారాబాద్ నుండి సిద్దలూర్ వయా గంగ్యాడ బస్ ను గతం లో మాదిరిగా నడపాలని ఆయా గ్రామ సర్పంచ్ లు భీమ్ భరత్ ను సంప్రదించగా వారు తెలంగాణ రాష్ట్ర రవాణా శాఖ మంత్రి వర్యులు , బి సి సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ ను మర్యాద పూర్వకంగా కలిసి వినతి పత్రం అందజేసిన చేవెళ్ళ నియోజక వర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి పామేన భీమ్ భరత్ ...ఈ కార్యక్రమంలో వీరితో పాటుగా పాల్గొన్న రాష్ట్ర అధికార ప్రతినిధి గౌరి సతీష్ చేవెళ్ల అసెంబ్లీ యూత్ కాంగ్రెస్ నాయకులు భానూరి ఉపేందర్ రెడ్డి పూల పల్లి గ్రామ నాయకులు ఏలిమేల మహేందర్ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, పాపయ్య బుచ్చయ్య, నారేగూడ గ నాయకులు దశరత్, ఉపసర్పంచ్ శ్రీనివాస్, విష్ణువర్ధన్ రెడ్డి, నాగేందర్ తదితరులు పాల్గొన్నారు నారేగూడ సర్పంచ్ దశరథ్ , గంగ్యాడ సర్పంచ్ మల్లేష్ , పూలపల్లి శ్రీనివాస్ రెడ్డి , మహేందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.....



# డ్రైనేజీ సమస్యను పరిశీలించాలని కమీషనర్‌కు విన్నవించిన అనురాధ

మల్కాజిగిరి నీలగిరి వార్త

అహ్మద్‌గూడ డబుల్ బెడ్‌రూమ్ ఇళ్ల వద్ద నెలకొన్న డ్రైనేజీ సమస్యను పరిష్కరించాలని ఎన్. అనురాధ మల్కాజిగిరి మునిసిపల్ కమీషనర్ టి. వినయ్ కృష్ణ రెడ్డి ని కలిసి వినతిపత్రం సమర్పించారు.గత నెల రోజులుగా సీవరేజ్ ట్రీట్‌మెంట్ ప్లాంట్ (ఎస్‌టీపీ) మూలపడటంతో డ్రైనేజీ నీరు రోడ్లపై నిలిచిపోతూ తీవ్ర దుర్గంధం వెదజల్లుతోందని ఆమె తెలిపారు. దీనివల్ల దోమల పెరుగుదల అధికమై స్థానికులు అనారోగ్య సమస్యలు ఎదుర్కొంటున్నారని కమీషనర్ దృష్టికి తీసుకెళ్లారు.సమస్య తీవ్రతను గమనించిన కమీషనర్ వెంటనే మునిసిపల్ ఈఈతో మాట్లాడి అహ్మద్‌గూడ ప్రాంతాన్ని క్షేత్రస్థాయిలో పరిశీలించి సమస్యను తక్షణమే పరిష్కరించాలని ఆదేశించారు. లబ్ధిదారుల సమస్యపై స్పందించిన అధికారులకు, అలాగే అనురాధకు స్థానికులు కృతజ్ఞతలు తెలిపారు.





# గచ్చిబౌలి కార్పొరేటర్‌గా బరిలోకి దేవరకొండ బాలకృష్ణ ప్రజా సంఘాల హర్షం

శేరిలింగంపల్లి నీలగిరి వార్త

సైబరాబాద్ నగరంలోని గచ్చిబౌలి డివిజన్‌లో ప్రజాసేవ లక్ష్యంగా ముందుకు వస్తున్న యువ నాయకుడు దేవరకొండ బాలకృష్ణ తన స్థిరమైన ఉద్యోగాన్ని వదిలి రాజకీయాలలోకి అడుగు పెట్టడం విశేషంగా మారింది. నానకరామ్‌గూడ లోని కెనరా బ్యాంకులో అసిస్టెంట్ మేనేజర్‌గా పనిచేస్తున్న ఆయన, ప్రజలకు మరింత దగ్గరగా ఉండి సేవ చేయాలనే సంకల్పంతో తన ఉద్యోగానికి రాజీనామా చేశారు. ప్రజల సమస్యలను ప్రత్యక్షంగా తెలుసుకుని వాటికి పరిష్కారం చూపాలనే ఉద్దేశంతో ఆయన రాజకీయ రంగప్రవేశం చేయడం గచ్చిబౌలి ప్రాంతంలో చర్చనీయాంశంగా మారింది. జనసేన పార్టీ సిద్ధాంతాలకు ఆకర్షితుడైన దేవరకొండ బాలకృష్ణ, ఆ పార్టీ తరఫున గచ్చిబౌలి కార్పొరేటర్ పదవికి పోటీ చేయడానికి సిద్ధమవుతున్నారు. ఈ సందర్భంగా బాలకృష్ణ మాట్లాడుతూ..ప్రజాసేవ చేయాలనే తపన తనను ఈ నిర్ణయం తీసుకునేలా చేసిందన్నారు. ఉద్యోగం ద్వారా పరిమిత స్థాయిలో మాత్రమే సేవ చేయగలిగానని, కానీ ప్రజాప్రతినిధిగా మారితే ప్రజల సమస్యలను ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించడానికి మరింత అవకాశం ఉంటుందని తెలిపారు. ముఖ్యంగా గచ్చిబౌలి ప్రాంతంలో పెరుగుతున్న ట్రాఫిక్ సమస్యలు, కాలనీలలో మౌలిక వసతుల లోపం, డ్రైనేజ్ సమస్యలు, పార్కులు, పచ్చదనం పరిరక్షణ వంటి అంశాలపై ప్రత్యేక దృష్టి పెట్టనున్నట్లు చెప్పారు. గచ్చిబౌలి ఐటీ హబ్‌గా అభివృద్ధి చెందుతున్నప్పటికీ, పలు కాలనీలలో ఇంకా మౌలిక సదుపాయాల కొరత ఉందని ఆయన పేర్కొన్నారు. స్థానిక ప్రజలతో సమన్వయం చేసుకుంటూ పారదర్శక పాలన అందించడం తన లక్ష్యమని తెలిపారు. ప్రజల సమస్యల పరిష్కారమే తన రాజకీయ ప్రయాణానికి ప్రధాన లక్ష్యమని స్పష్టం చేశారు. జనసేన పార్టీ సిద్ధాంతాలు అయిన పారదర్శకత, అవినీతి రహిత పాలన, యువతకు అవకాశాలు కల్పించడం వంటి అంశాలు తనను బలంగా ప్రభావితం చేశాయని దేవరకొండ బాలకృష్ణ తెలిపారు. ప్రజలకు సేవ చేయడమే తన ధ్యేయమని, గచ్చిబౌలి అభివృద్ధికి తన శక్తివంచన లేకుండా కృషి చేస్తానని చెప్పారు. స్థిరమైన బ్యాంకు ఉద్యోగాన్ని వదిలి ప్రజాసేవ కోసం రాజకీయాలలోకి రావడం యువతకు ఆదర్శంగా నిలుస్తుందని స్థానికులు అభిప్రాయపడుతున్నారు. ప్రజల మద్దతుతో గచ్చిబౌలి డివిజన్‌ను మరింత అభివృద్ధి దిశగా తీసుకెళ్లాలనే లక్ష్యంతో దేవరకొండ బాలకృష్ణ తన రాజకీయ ప్రయాణాన్ని ప్రారంభించారు. ప్రజా సంఘాల ప్రతినిధులు ఆయన నిర్ణయం పట్ల హర్షం వ్యక్తం చేసారు.



# ఇందిరమ్మ రాజ్యంలోనే పేదింటి కల నెరవేరింది - భీమ్ భరత్

- ఇందిరమ్మ ఇండ్లను ప్రారంభించిన:చేవెళ్ల నియోజక వర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి పామేన భీమ్ భరత్

నీలగిరి వార్త వికారాబాద్ జిల్లా ప్రతినిధి

నవాబుపేట్ మండలం

నవాబ్ పెట్ మండల పరిధిలో తిమ్మారెడ్డి పల్లీ గ్రామంలో నూతనంగా నిర్మించిన ఇందిరమ్మ ఇంటిని ఈరోజు ఘనంగా ప్రారంభించిన చేవెళ్ల నియోజక వర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి పామేన భీమ్ భరత్ ఈ సందర్భంగా వారు మాట్లా డుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఆనాడైనా ఏనాడైనా పేదల పక్షాన ఉంటుందని పేదల సంక్షేమం కోసమే కాంగ్రెస్ ప్రభుత్వం పని చేస్తుందని గత ఎన్నికల మేనిఫెస్టోలో ఇచ్చిన మాట ప్రకారం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రతి నియోజకవర్గానికి ఇందిరమ్మ ఇళ్లను మంజూరు చేయాలని మేనిఫెస్టో లో ఇచ్చిన మాట ప్రకారం ఇళ్లను మంజూరు చేస్తూ పేదల పక్షాన దేవునిలా నిలబడి పేదల కోసం ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేసిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానికి దక్కిందని అన్నారు.. ఈ కార్యక్రమంలో నవాబ్ పెట్ మండలం అధ్యక్షులు వెంకటయ్య , మండల వర్కింగ్ ప్రెసిడెంట్ సామ వెంకట్ రెడ్డి ,, యూత్ కాంగ్రెస్ నాయకులు ప్రసాద్ , యాదయ్య , మొయినాబాద్ మండలం అధ్యక్షులు మానయ్య , కరణం రఘు , తిమ్మారెడ్డి పల్లి సర్పంచ్ ప్రభాకర్ , లక్ష్మణ్ ,ఉపసర్పంచ్ మల్లేష్ గారు, మహేందర్ రెడ్డి ,సుఖేందర్ రెడ్డి , సంజీవ్ ,మహేష్, సికిందర్ రెడ్డి, వార్డు సభ్యులు గ్రామ కమిటీ అధ్యక్షులు ఇందిరమ్మ కమిటీ మెంబెర్స్ సీనియర్ నాయకులు , స్థానిక ప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులు కార్యకర్తలు ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



# భూ భారతి చట్టం ద్వారా రైతులకు శాశ్వత పరిష్కారం కాబోతుంది

- ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి

తాండూరు, మార్చి 12 నీలగిరి వార్త :

భూ భారతి చట్టం ద్వారా రైతులకు శాశ్వత పరిష్కారం కాబోతుందని తాండూరు ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి అన్నారు. గురువారం పెద్దేముల్ మండలం గిర్మాపూర్ గ్రామంలో నిర్వహించిన భూభారతిసమగ్ర భూసర్వే కార్యక్రమంలో తాండూర్ ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే సర్వే జరుగుతున్న రైతు రాంరెడ్డి పొలాన్ని సందర్శించి, రైతులతో పాటు సర్వేయర్లతో నేరుగా మాట్లాడి సర్వే సమయంలో ఎదురవుతున్న సమస్యలను తెలుసుకున్నారు. క్షేత్ర స్థాయిలో జరుగుతున్న ప్రక్రియను స్వయంగా పరిశీలించి, ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చూడాలని అధికారులకు సూచించారు.అనంతరం ఏర్పాటు చేసిన సభలో ఎమ్మెల్యే మాట్లాడుతూ ఎన్నికల్లో ఇచ్చిన హామీ ప్రకారం,ధరణి స్థానంలో భూ భారతి వ్యవస్థను తీసుకొచ్చామని తెలిపారు.గత పాలకుల నిర్లక్ష్యంతో రెవెన్యూ వ్యవస్థ గందరగోళానికి గురైందని అన్నారు.

రైతుల భూ సమస్యలకు శాశ్వత పరిష్కారం కల్పించాలనే ఉద్దేశంతో అధికారులు గ్రామాలకే వచ్చి సమగ్ర సర్వే నిర్వహిస్తున్నారని చెప్పారు.పట్టా సర్వే నెంబర్ స్థానంలో భూదార్ నెంబర్ ప్రవేశపెట్టబడుతుందని వివరించారు.భూ సర్వేలో భాగంగా పట్టా భూమి, గ్రామకంఠం, ప్రభుత్వ భూములను స్పష్టంగా వేరు చేసి గుర్తించడం జరుగుతుందని తెలిపారు.సర్వే సమయంలో ఎదురయ్యే సమస్యలను రెవెన్యూ మంత్రి దృష్టికి తీసుకెళ్లి పరిష్కారం చేయడానికి కృషి చేస్తామని హామీ ఇచ్చారు. భూ భారతి చట్టం ద్వారా రైతులకు పారదర్శకమైన, సుస్థిరమైన భూ రికార్డు వ్యవస్థ అందుబాటులోకి వస్తుందని ఎమ్మెల్యే తెలిపారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ శివరాం నాయక్, మర్కెట్ కమిటీ చైర్మన్ అంజయ్య, వైస్ చైర్మన్ నారాయణ రెడ్డి,నాయకులు లొంక నర్సింలు, రాంరెడ్డి తోపాటు రెవిన్యూ అధికారులు పలువురు పాల్గొన్నారు.



# జహంగీర్ పీర్ దర్గా అభివృద్ధికి నిధులు మంజూరి చేయండి

- షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్

- మైనారిటీ సంక్షేమం, ప్రజా సంస్థల శాఖ మంత్రి మహమ్మద్ అజారుద్దీన్ కు వినతి

నీలగిరి వార్త ప్రతినిధి షాద్ నగర్

రంగారెడ్డి జిల్లా కొత్తూరు మండలంలోని ప్రఖ్యాత జహంగీర్ పీర్ దర్గా అభివృద్ధికి మరిన్ని నిధులు అదనంగా మంజూరు చేయాలని మైనారిటీ సంక్షేమం, ప్రజా సంస్థల శాఖ మంత్రి మహమ్మద్ అజారుద్దీన్ ని రంగారెడ్డి జిల్లా షాద్ నగర్ ఎమ్మెల్యే, ప్రభుత్వ రంగ సంస్థల కమిటీ చైర్మన్ వీర్లపల్లి శంకర్ కోరారు. గురువారం రాజధాని లో మంత్రి అజారుద్దీన్ ని తన కార్యాలయంలో ప్రత్యేకంగా కలుసుకుని జహంగీర్ దర్గా అభివృద్ధి గురించి మాట్లాడారు. దాదాపు 12 కోట్ల హెచ్.ఎం.డి.ఏ నిధులతో దర్గా అభివృద్ధి పనులు జరుగుతున్నాయనీ మరో 8 కోట్ల రూపాయలు నిధులు అదనంగా మంజూరు చేయగలరని ఎమ్మెల్యే కోరారు. అదేవిధంగా దర్గా అభివృద్ధికి తమ వంతు సహకారం పెద్ద ఎత్తున అందించాలని ఎమ్మెల్యే మంత్రికి విన్నవించారు. దీనిపై స్పందించిన మంత్రి అజారుద్దీన్ ఇటీవల దర్గాను సందర్శించడం జరిగిందని దర్గా అభివృద్ధి కోసం ప్రభుత్వం ప్రత్యేక ప్రణాళిక చర్యలు చేపట్టి అభివృద్ధి చేసేందుకు ముందుకు వస్తుందని అన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే శంకర్ మంత్రికి ధన్యవాదాలు తెలియజేశారు..



# గొల్లగూడ గ్రామ అభివృద్ధి ధ్యేయంగా ప్రజా ప్రణాళిక కార్యక్రమం

- గ్రామ సర్పంచ్ పర్వేద కవిత శేఖర్

- ఉప సర్పంచ్. బాగోని మహేందర్

నీలగిరి వార్త వికారాబాద్ జిల్లా ప్రతినిధి నవాబుపేట్ మండలం

నవాబుపేట్ మండల పరిధిలోని గొల్లగూడ గ్రామంలో 99 రోజుల ప్రజా ప్రణాళిక కార్యక్రమాన్ని ఎంతో అద్భుతంగా నిర్వహిస్తున్న గ్రామ సర్పంచ్. పి. కవిత మహేందర్ మాట్లాడుతూ గత ప్రభుత్వాలకు భిన్నంగా రాష్ట్ర ప్రభుత్వం నిర్వహించే 99 రోజుల ప్రజాప్రాణాలిక కార్యక్రమాన్ని ఎంతో అద్భుతంగా నిర్వహించడం జరుగుతుందని అదేవిధంగా గ్రామంలోని పలు అభివృద్ధి కార్యక్రమాలను నిర్వహించడంలో ఎంతో తోడ్పడుతుందని పేర్కొన్నారు గ్రామంలో ప్రజా ప్రాణానిక కార్యక్రమంలో భాగంగా ప్రభుత్వ కార్యాలయాలను శుభ్రం చేయడం అంగన్వాడి స్కూల్ ను శుభ్రపరచడం అంగన్వాడి సెంటర్ కంపోస్ట్ ను శుభ్రం చేయించడం వీధిలైట్లు వేయించడం అదేవిధంగా మురుగు కాలువలు రోడ్లపై చెత్త తీసివేయడం ప్రతిరోజు చెత్త ట్రాక్టర్ గ్రామంలో పంపించి పారిశు ద్ధ కార్యక్రమాలు నిర్వహించడం జరిగిందని పేర్కొన్నారు స్కూల్ మరుగుదొడ్లు నిర్మించడం జరుగుతుందని అదేవిధంగా స్కూల్ కాంపౌండ్ వాళ్ళు కూడా త్వరగా నిర్మించడానికి కృషి చేస్తామని గ్రామ సర్పంచ్ పరివేద కవిత శేఖర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయతీ సెక్రెటరీ ప్రవీణ వార్డు మెంబర్లు మల్లేశం, పద్మ, గోపాల్, శ్రీశైలం, గోవర్ధన్, ప్రసాద్, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.




# నరసింహులగూడెం ఎర్ర జెండా ముద్దుబిడ్డ కామ్రేడ్ ఉయ్యాల కొండయ్య మృతి

- అనారోగ్యంతో చికిత్స పొందుతూ కన్నుమూత..
- కామ్రేడ్ఉయ్యాల కొండయ్య,
- లేనిలోటు,ఎర్ర జెండారాజకీయ రంగానికి తీరనిలోటు.
- సిపిఎం పార్టీ రాష్ట్రకార్యదర్శి వర్గ సభ్యులు మాజీ ఎమ్మెల్యే జూలకంటి రంగారెడ్డి
- సిపిఎంపార్టీఅభివృద్ధి కొరకు పాటుపడిన నాయకులు కామ్రేడ్ ఉయ్యాల కొండయ్య
- సిపిఎం పార్టీ జిల్లాకార్యదర్శి మల్లు నాగార్జున రెడ్డి

**మునగాల ప్రతినిధి నీలగిరివార్త: మార్చి12**

మునగాల:మండలపరిధిలోని నరసింహుల గూడెం గ్రామానికి చెందిన సిపిఎంపార్టీ సీనియర్ నాయకుడు,ఉయ్యాల కొండయ్య ( 70 ) బుధవారం రాత్రి 7:00 గం" కన్నుమూశారు. కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతూ కోదాడ పట్టణం లోని ఓ ప్రైవేట్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న ఆయనతుదిశ్వాస విడిచినట్లు కుటుంబసభ్యులు తెలిపారు. ఆయన మృతితో నరసింహుల గూడెం ప్రజలలో విషాదఛాయలు నెలకొన్నాయి.ఉయ్యాల కొండయ్య సిపిఎం పార్టీలో విశిష్ట స్థానాన్ని సంపాదించుకున్ననాయకుడిగా గుర్తింపు పొందారు.ప్రజల సమస్యల పరిష్కారానికి ఎల్లప్పుడూ ముందుండే నాయకుడిగా ఆయన పేరు నిలిచింది. రాజకీయ జీవితంలో ఎన్నో కీలక పదవులు నిర్వహిస్తూ ప్రజాసేవకు తన జీవితాన్ని అంకితం చేశారు.సుదీర్ఘ రాజకీయ అనుభవంతో ప్రజలతో సన్నిహితంగా మెలిగి సేవలందించిన ఆయన గ్రామ రాజకీయంతో పాటు, మండల స్థాయిలో కూడా గుర్తింపు పొందారు. ఆయన 25 సంవత్సరాలు వార్డు మెంబర్ గా, కల్లు గీత సొసైటీ ప్రెసిడెంట్ గా, పిఎసిఎస్ డైరెక్టర్ గా పనిచేసిన సమయంలో పలుఅభివృద్ధి కార్యక్రమాలకు శ్రీకారం చుట్టారు.ఉయ్యాల కొండయ్య మృతిపై పలువురు రాజకీయ నాయకులు,





ప్రజా ప్రతినిధులు తీవ్ర సంతాపం వ్యక్తం చేశారు.ఆయన సేవలు ఎప్పటికీ మరువలేనివని పేర్కొన్నారు. కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పుతూ నివాళులు అర్పించారు.రాజకీయ రంగంలో సుదీర్ఘ కాలం సేవలందించిన ఉయ్యాల కొండ య్య మృతి సిపిఎం పార్టీకి తీరని లోటని పలువురు అభిప్రాయపడ్డారు. ఈకార్య క్రమానికి సిపిఎం పార్టీ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు మాజీ ఎమ్మెల్యే జూలకంటి రంగారెడ్డి, జిల్లా కార్యదర్శి మల్లు నాగార్జున రెడ్డి, రైతు సంఘం జిల్లా అధ్యక్షులు ములకలపల్లి రాములు, రాష్ట్రక మిటీసభ్యులు నెమ్మదివెంకటేశ్వర్లు, మండల కార్యదర్శి బుర్రి శ్రీరాములు, కోలిశెట్టి యాదగిరిరావు, సిపిఎం పార్టీ జిల్లా కమిటీసభ్యులుజూలకంటి విజయలక్ష్మి, కోట గోపి, షేక్ సైదా, కొండా రెడ్డి,గ్రామప్రజలు తదితరులు పాల్గొని సంతాపం వ్యక్తం చేశారు.

# లిటిల్ ఫ్లవర్ అప్పర్ ప్రైమరీ స్కూల్లో ఇఫ్తార్ విందు

**దేవరకొండ నీలగిరి వార్త**

దేవరకొండ పట్టణంలోని లిటిల్ ఫ్లవర్ అప్పర్ ప్రైమరీ స్కూల్ లో చిన్నారులకు శుక్రవారం ఇఫ్తార్ విందు పాఠశాల యజమాన్యం అందించింది. ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ చేరుపెల్లి రాజేష్ మాట్లాడుతూ పవిత్ర రంజాన్ మాసంలో ముస్లిం విద్యార్థులు ఉపవాసాలు ఉండడం జరుగుతుందని తమ పాఠశాల విద్యార్థులకు రంజాన్ పండగ శుభాకాంక్షలు ముందస్తు తెలియజేస్తూ వారికి పండ్లు స్వీట్లు అందించామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయినీలు విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



# దేవరకొండ 16వ వార్డు లో పారిశుద్ధ పనులను పర్యవేక్షించిన కౌన్సిలర్

**దేవరకొండ నీలగిరి వార్త**

దేవరకొండ పట్టణంలోని 16వ వార్డులో పారిశుధ్య పనులను వార్డు కౌన్సిలర్ కేతావత్ రూప్ల నాయక్ శుక్రవారం పారిశుధ్య కార్మికులతో పనులను చేపట్టి మాట్లాడారు. వార్డును వారంలో రెండు మూడు రోజులు తాను స్వయంగా పర్యవేక్షిస్తానని తన దృష్టికి వచ్చినటువంటి సమస్యలను వెంటనే మున్సిపల్ పారిశుధ్య కార్మికులు అధికారులతో పరిష్కరించే దిశగా చూస్తానని తెలిపారు. మరింత మెరుగైన సేవలు అందించడం కోసం వార్డు ప్రజలతో సమీక్షలు నిర్వహిస్తూ ఆది శనివారాలను ప్రత్యేకమైనటువంటి కౌన్సిలర్ తో ముఖాముఖి కార్యక్రమాన్ని నిర్వహిస్తానని తెలిపారు .అందుకు సంబంధించిన ప్రణాళిక రచిస్తున్నట్లు ఆయన తెలిపారు. ఆయన వెంట గుత్తే జవాన్ శరత్ ,పారిశుద్ధ కార్మికులు ఉన్నారు.



# వరల్డ్ కిడ్నీ డే సందర్భంగా మిర్యాలగూడ ఏరియా హాస్పిటల్ లోని డయాలసిస్ సెంటర్లో కేక్ కట్ చేసి పండ్లు పంపిణీ

**నీలగిరి వార్త /మిర్యాలగూడ /మర్చి 12**

వరల్డ్ కిడ్నీ డే అనేది ప్రతి సంవత్సరం మార్చి నెలలో వచ్చే రెండవ గురువారం ప్రపంచవ్యాప్తంగా నిర్వహించే ఆరోగ్య అవగాహన దినోత్సవం. కిడ్నీ ఆరోగ్యం గురించి ప్రజల్లో అవగాహన పెంచడమే, కిడ్నీ వ్యాధులను నివారించడం దీని యొక్క ప్రధాన లక్షణం. దీనిని మొదటగా 2006 సంవత్సరంలో ప్రారంభించారు. ఇంటర్నేషనల్ సొసైటీ ఆఫ్ నెఫ్రాలజీ, ఇంటర్నేషనల్ ఫెడరేషన్ ఆఫ్ మినీ ఫౌండర్స్ అనే సంస్థలు ప్రారంభించారు.దీని లక్ష్యాలు కిడ్నీ వ్యాధుల గురించి అవగాహన పెంచడం, బీపీ షుగర్ వల్ల వచ్చే ఇన్ని వ్యాధులను అరికట్టడం, తప్పకుండా ప్రతి ఒక్కరూ సంవత్సరానికి రెండుసార్లు కిడ్నీ పరీక్షలు తప్పక చేయించుకోవాలని అన్నారు. కార్యక్రమంలో హాస్పిటల్ సూపర్డెంట్ రంగయ్య, ఆర్ఎంఓ రాంబాబు, డయాలసిస్ సెంటర్ ఇన్చార్జ్ పాల్వాయి రాంబాబు, డిఇఓలు సందీప్, షకీల్, షఫీ, టెక్నీషియన్లు పాండు, శోభన్, శిరీష,మణికంఠ,అలేఖ్య,మంజు,మధు పవన్, శివ,వేణు తదితరులు పాల్గొన్నారు




# లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో పరీక్ష సామాగ్రి అందజేత

**దేవరకొండ నీలగిరి వార్త**

లయన్స్ క్లబ్ ఆఫ్ దేవరకొండ ఆధ్వర్యంలో స్థానిక కస్తూర్బా గాంధీ, మోడల్ స్కూల్, గిరిజన బాలికల గురుకుల పాఠశాలలో 182 మంది పదవ తరగతి విద్యార్థులకు పరీక్ష సామాగ్రిని లయన్ ఏదుళ్ళఅంజిరెడ్డి ఆర్థిక సహాయంతో శుక్రవారం అందించారు . ఈ సందర్భంగా లయన్ నారాయణరెడ్డి మాట్లాడుతూ పదవ తరగతి సర్టిఫికెట్ ప్రమాణికమని విద్యార్థులు శ్రద్ధ శక్తులతో పరీక్షలు వ్రాయాలని జీవితంలో స్థిరపడడానికి మంచి మార్గాలను ఎంచుకొని ఇష్టంతో కష్టపడి చదివి రాయాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో జెడ్ సి లయన్ వనం శ్రీనివాసులు ప్రభాకర్ రెడ్డి పాస్ట్ ప్రెసిడెంట్ వస్కుల సత్యనారాయణ, ఎస్ ఓ సావిత్రి, కళ్యాణి ,లో పాల్గొన్నారు.





# మతసామరస్యానికి ప్రతీక పవిత్ర రంజాన్ మాసం

- హిందూ-ముస్లిం సౌభ్రాతృత్వానికి నిదర్శనంగా ఇఫ్తార్ విందు

**నీలగిరి వార్త, సూర్యాపేట:-**

పవిత్ర రంజాన్ మాసాన్ని పురస్కరించుకుని సూర్యాపేట మున్సిపాలిటీ పరిధిలోని 13వ వార్డు భాషా నాయక్ తండ, అంజనాపురి కాలనీలోని మసీద్-ఏ-మహమ్మదీయలో ముస్లిం సోదరులకు టిడబ్ల్యూజేఎఫ్ జిల్లా అధ్యక్షులు పాల్వాయి జానయ్య ఆధ్వర్యంలో ఇఫ్తార్ విందు ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా పాల్వాయి జానయ్య మాట్లాడుతూ పవిత్ర రంజాన్ మాసం మతసామరస్యానికి ప్రతీక అని తెలిపారు. ముస్లింలు రంజాన్ నెలలో భక్తిశ్రద్ధలతో ఉపవాసం ఉండి అల్లాహ్‌కు ప్రార్థనలు చేసి ప్రపంచ ప్రజలందరూ సుఖసంతోషాలతో ఉండాలని కోరుకుంటారని అన్నారు. హిందూ, ముస్లిం, క్రిస్టియన్ అన్న తారతమ్యాలు లేకుండా అందరూ ఐక్యంగా, సౌహార్దంతో పండుగలను జరుపుకోవాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో ముస్లిం మత పెద్దలు, టిడబ్ల్యూజేఎఫ్ జిల్లా ఉపాధ్యక్షులు గుడపూరి ప్రభాకర్, జిల్లా సంయుక్త కార్యదర్శి నజీర్ ఖాన్ తదితరులు పాల్గొన్నారు.



# అక్రమంగా డెమోస్టిక్ సిలిండర్లు కలిగి ఉంటే చర్యలు

**దేవరకొండ నీలగిరి వార్త**

జిల్లా పౌర సరఫరా అధికారి పి వెంకటేష్ ఆదేశాల మేరకు, మల్లేపల్లి గ్రామములో ని, హోటల్స్, ధాబాలు, రిఫీలింగ్ కేంద్రాలలో డోమెస్టిక్ సిలిండర్స్ అక్రమముగా వినియోగిస్తున్నవారి పై సివిల్ సప్లై అధికారులు మరియు టాస్క్ ఫోర్స్ అధికారులు దాడులు నిర్వహించి 60 డోమెస్టిక్ సిలిండర్స్ ను సీజ్ చేసి, 6ఏ కేసు నమోదు చేయనైనది. ఈ దాడులలో పాల్గొన్న సివిల్ సప్లయ్స్ అధికారులు, డిప్యూటీ తాసిల్దార్స్ సివిల్ సప్లయ్స్ ఎస్డి ముబీన్, డిటిసిఎస్ఎండి ముక్తార్, ఏ దీపక్, ఆర్.సైదులు గౌడ్, జ్యోతి రెవిన్యూ ఇన్స్పెక్టర్స్, ఏ. సైదులు, కుమార్ రెడ్డి, టాస్కోఫోర్స్ సిబ్బంది సైదులు.



# లయన్స్ క్లబ్ ఆఫ్ మిత్ర ఆధ్వర్యంలో పరీక్ష సామాగ్రి అందజేత

**దేవరకొండ నీలగిరి వార్త**

దేవరకొండ పట్టణంలోని పీఎం శ్రీ జెడ్పిహెచ్ఎస్ పాఠశాలలో లయన్స్ క్లబ్ ఆఫ్ మిత్ర ఆధ్వర్యంలో లయన్ ఏదుళ్ళ అంజిరెడ్డి ఆర్థిక సహాయంతో పరీక్ష సామాగ్రి అందించారు ఈ సందర్భంగా లయన్స్ క్లబ్ ఆఫ్ మిత్ర ప్రెసిడెంట్ ఇడం రాములు మాట్లాడుతూ విద్యార్థులు పరీక్ష సామాగ్రిని సద్వినియోగం చేసుకొని పదవ తరగతి పరీక్షల్లో ఉత్తమ ఫలితాలు సాధించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో జెడ్ సి వనం శ్రీనివాసులు లయన్ గాజుల రాజేష్, లయన్స్ చేపూరి భీష్మాచారి, డాక్టర్ పి జె శ్యాంసన్, శ్రీరామదాసు శ్రీనివాసచారి, ప్రభాకర్ రెడ్డి, ప్రధానోపాధ్యాయులు చెరుపల్లి శ్రీనివాసులు, ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు విద్యార్థులు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



# ఎస్ ఆర్ డిజి స్కూల్ మిర్యాలగూడ ప్రిన్సిపాల్ డాక్టర్ జానీ కి మరో అరుదైన సేవా రత్న అవార్డు

**నీలగిరి వార్త/ మిర్యాలగూడ/ మార్చి 12**

హైదరాబాద్ శిల్పారామం వేదికగా నిర్వహించిన సేవా రత్న అవార్డు ప్రధానోత్సవంలో మానవసేవే మాధవ సేవ గా భావించి ఎంతోమందికీ చేయూతనందించిన ఎస్ ఆర్ డిజి మిర్యాలగూడ ప్రిన్సిపాల్ డాక్టర్ జానికి ఉత్తమ సేవా అవార్డు కేంద్ర మాజీ మంత్రి వేణుగోపాల చారి, ప్రముఖ ఫిలిం డైరెక్టర్ అంబికా సోని తదితరులు చేదు మీదుగా అవార్డు అందుకోవడం గర్వనీయం, ఈ సందర్భంగా జానీ మాట్లాడుతూ మరింత మందికి సేవలు చేస్తూ చైతన్యందిస్తానని అన్నారు.



# అత్యుత్తమ సేవలకు గాను సుధా బ్యాంకు,కు 5 స్టార్ రేటింగ్

- ఖాతాదారులకు మెరుగైన సేవలందించడమే లక్ష్యం.....
- మేనేజింగ్ డైరెక్టర్ పెద్దిరెడ్డి గణేష్.....

**మునగాల ప్రతినిధి నీలగిరివార్త: మార్చి 12**

మునగాల:తమబ్యాంకు ఖాతాదారులకు అత్యుత్తమ సేవలు అందించినందుకు గాను అంతర్జాతీయ హై క్వాలిటీ హైమ్ రేటింగ్ సంస్థ ఫైవ్ స్టార్ రేటింగ్ ప్రకటించిందని సుధా బ్యాంకు మేనేజింగ్ డైరెక్టర్ పెద్దిరెడ్డి గణేష్ తెలిపారు. గురువారం కోదాడ పట్టణంలో ఏర్పాటు చేసిన ఆత్మీయ సమావేశంలో వారు ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. గత 26 ఏళ్లుగా 300 కోట్ల టర్నోవర్ తో 9 శాఖలలో ఖాతాదారులకు నమ్మకమైన సేవలు అందిస్తున్నట్లు తెలిపారు. గ్రామీణ ప్రాంత ప్రజలకు సైతం రుణాలు ఇచ్చి వారి ఆర్థిక అభివృద్ధికి తోడ్పాటును అందిస్తున్నామన్నారు. కమర్షియల్ బ్యాంకులకు దీటుగా తక్కువ వడ్డీకే బంగారం, ఇండ్లు, వ్యక్తిగత, వ్యాపార రుణాలు అందిస్తున్నామని ఇట్టి అవకాశాన్ని ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలన్నారు. డిపాజిట్లపై అధిక వడ్డీ చెల్లిస్తున్నామన్నారు. ఈ సమావేశంలో చైర్మన్ మీలా మహాదేవ్,వైస్ చైర్మన్ కక్కిరేణి చంద్ర శేఖర్,డైరెక్టర్ లు తోట శ్యామ్, స్వామి వెంకటేశ్వర్లు,ఇరుకుల్ల చెన్న కేశవ రావు, వెంపటి వెంకట రమణ,బ్యాంక్ మేనేజర్ చెన్నూరు. రవి కుమార్, మరియు బ్యాంక్ సిబ్బంది పాల్గొన్నారు.




## అపరమేధావి డా.గుగ్గిళ్ళ దివ్యమూర్తిని ఘనంగా సన్మానించిన నేలకొండపల్లి మండల బిజెపి పార్టీ అధ్యక్షులు పాగర్తి సుధాకర్

**నీలగిరి వార్త నెలకొండపల్లి మండలం..**

ఖమ్మం జిల్లా నేలకొండపల్లి మండలం కొత్తకొత్తూరు గ్రామానికి చెందిన అపరమేధావి డాక్టర్ గుగ్గిళ్ళ దివ్యమూర్తిని అదే గ్రామనివాసి అయిన నేలకొండపల్లి మండల బిజెపి పార్టీ అధ్యక్షులు పాగర్తి సుధాకర్ మరియు ఇతర బిజెపి నాయకులు శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ సన్మాన కార్యక్రమం నేలకొండపల్లి మండలం పైనంపల్లి గ్రామంలో గల బిజెపి పార్టీ మండల ఉపాధ్యక్షులు సూరేపల్లి జ్ఞానరత్నం గృహంలో గురువారం నాడు జరిగింది.పాగర్తి సుధాకర్ మాట్లాడుతూ డాక్టర్ దివ్యమూర్తి చాలా ప్రతిభావంతుడని, తన పరిజ్ఞానంతో అనేకమందిని ముఖ్యంగా యువతని చైతన్యం చేస్తున్నారని, విద్యార్థులలో జ్ఞాపకశక్తి మెలకువలు పెంపొందించే కార్యక్రమాలు చేస్తున్నారని కొనియాడారు. ఈ సన్మానం జరగడం తనకు సంతోషంగా ఉందని గుగ్గిళ్ళ దివ్యమూర్తి తెలియజేశారు. ఇప్పటివరకు 124 వేదికల మీద సన్మానం జరిగిందని గుగ్గిళ్ళ దివ్యమూర్తి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో నేలకొండపల్లి మండల బిజెపి పార్టీ మండల ఉపాధ్యక్షులు సూరేపల్లి జ్ఞాన రత్నం, మొహినుద్దీన్, రామచంద్రపురం బిజెపి నాయకులు స్వామిదాసు, నేలకొండపల్లి బిజెపి పార్టీ సోషల్ మీడియా ప్రతినిధి కందరబోయిన గోపి, కట్టెకోల వెంకటేశ్వర్లు, వడ్లమూడి శ్రీనివాసరావు, ఏపూరి ఎల్లమ్మ,తదితరులు పాల్గొన్నారు...




## మాజీ మంత్రి ప్రస్తుతం ఎమ్మెల్సీ బసవరాజ్ సారయ్యను

- మర్యాదగాపూర్వకంగా కలిసిన.
- తెలంగాణ మహిళా కాంగ్రెస్ నూతన అధ్యక్షురాలు ఎర్రబెల్లి స్వర్ణ.

**వరంగల్ బ్యూరో నీలగిరి వార్త**

తెలంగాణ రాష్ట్ర మహిళ కాంగ్రెస్ నూతన అధ్యక్షురాలుగా నియమితులైన ఎర్రబెల్లి స్వర్ణ వరద రాజేశ్వరరావు ఎమ్మెల్సీ బసవరాజ్ సారయ్య నీ మర్యాదపూర్వకంగా కలిశారు ఇందులో భాగంగా 20డివిజన్ కార్పొరేటర్ గుండేటినరేంద్ర కుమార్ కార్పొరేటర్ శ్రీమన్, యూత్ జిల్లా అధ్యక్షుడు కొరివి పరమేశ్వర్,సీనియర్ కాంగ్రెస్ నాయకుడు నల్గొండ రమేష్, కరాటే ప్రభాకర్, జన్ను రవి,జిల్లా మహిళా అధ్యక్షురాలు నారగోని స్వప్న మురళి తోట హరీష్,తోట బాలరాజు,మార్తాంజనేయులు వెల్లండి లక్ష్మణ్, సదానందం, బసరాజ్ కుమార్, జనుశ్యామ్, బిల్లా శ్రీకాంత్, కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



## పట్టణ ప్రగతి పనులను వేగవంతంగా పూర్తి చేయాలి

- మేయర్ గుండు సుధారాణి

**వరంగల్ బ్యూరో నీలగిరి వార్త**

ప్రజా పాలన పట్టణ ప్రగతి 99 రోజుల కార్యాచరణలో భాగంగా గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో చేపట్టిన వివిధ అభివృద్ధి పనులను వేగవంతంగా పూర్తి చేసి ప్రారంభోత్సవాలకు సిద్ధం చేయాలని నగర మేయర్ గుండు సుధారాణి ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు.ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన ప్రజా పాలన పట్టణ ప్రగతి కార్యక్రమం ద్వారా నగరంలో మౌలిక సదుపాయాల అభివృద్ధి, పారిశుధ్యం, ప్రజా సంక్షేమానికి సంబంధించిన పనులను ప్రణాళికబద్ధంగా అమలు చేయాలని సూచించారు.వివిధ పథకాల కింద కొనసాగుతున్న పనులను నిర్దిష్ట గడువులో పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని, పనుల నాణ్యతపై ప్రత్యేక దృష్టి పెట్టాలని అధికారులకు సూచించారు.ప్రజలకు మెరుగైన మౌలిక సదుపాయాలు అందేలా అధికారులు సమన్వయంతో పనిచేసి అభివృద్ధి కార్యక్రమాలను విజయవంతం చేయాలని మేయర్ గుండు సుధారాణి పేర్కొన్నారు.ఈ సమావేశం లో ఈ ఈ లు రవి కుమార్ సంతోష్ బాబు మాధవి లత మహేందర్ డి ఈ లు రోజా రాణి సంతోష్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.



# గ్రామాల్లో కల్తీ కిరాణా సరుకుల దందా..!

- నూనెలు, పప్పులు, సబ్బులు తదితర వస్తువుల్లో నాసిరకం నాణ్యత...
- బ్రాండ్ పేర్లతో తక్కువ నాణ్యత సరుకులు అమ్ముతున్నారన్న ఆరోపణలు...
- సివిల్ సప్లై అధికారులు ప్రత్యేక దృష్టి సారించి తనిఖీలు నిర్వహించాలి

**మునగాల ప్రతినిధి నీలగిరివార్త:**

**మార్చి 12**

మునగాల:మండలంలోని పలు గ్రామాల్లో కిరాణం వ్యాపారస్తులు నిత్యావసర వస్తువుల పేరుతో నాసిరకం నాణ్యత గల సరుకులు విక్రయిస్తున్నారని గ్రామస్థులు ఆరోపిస్తున్నారు. ముఖ్యంగా వంట నూనెలు,పప్పులు, సబ్బులు, ఇతర కిరాణా సరుకులను ప్రముఖ కంపెనీల పేర్లు చెబుతూ తక్కువ నాణ్యత గల వస్తువులు అమ్ముతున్నారని ప్రజలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.గ్రామాల్లో ఉన్న కొన్ని దుకాణాల్లో చవక ధరల పేరుతో నాణ్యత లేని సరుకులు విక్రయించడంతో ప్రజలు మోసపోతున్నారని స్థానికులు చెబుతున్నారు.వంట నూనె ప్యాకెట్‌లపై స్పష్టమైన వివరాలు లేకుండా, నాణ్యత ప్రమాణాలు లేని వస్తువులు కూడా విక్రయిస్తున్నట్లు తెలుస్తోంది. దీంతో గ్రామ ప్రజలు తెలియకుండానే నాసిరకం సరుకులు కొనుగోలు చేస్తున్నారని వారు పేర్కొంటున్నారు.ప్రత్యేకంగా వంట నూనెలు, పప్పులు వంటి ఆహార పదార్థాల్లో కల్తీ ఉండే అవకాశాలు ఎక్కువగా ఉండటంతో ప్రజల ఆరోగ్యంపై కూడా ప్రతికూల ప్రభావం పడే ప్రమాదం ఉందని గ్రామస్థులు ఆందోళన వ్యక్తంచేస్తున్నారు. చిన్నపిల్లలు, వృద్ధులు ఇలాంటి నాసిరకం ఆహార పదార్థాలు వాడటం వల్ల అనారోగ్యానికి గురయ్యే ప్రమాదం ఉందని వైద్యులు చెబుతున్నారు. ఇలాంటి పరిస్థితుల్లో గ్రామాల్లో నిత్యావసర వస్తువుల విక్రయంపై సంబంధిత ఆహార భద్రత అధికారులు, సివిల్ సప్లైస్ అధికారులు ప్రత్యేక దృష్టి సారించి తనిఖీలు నిర్వహించాలని ప్రజలు కోరుతున్నారు.నాణ్యత లేని వస్తువులు విక్రయిస్తున్న దుకాణాలపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నారు.అలాగే ప్రజలు కూడా సరుకులు కొనుగోలు చేసే సమయంలో జాగ్రత్తలు పాటించాలని అధికారులు సూచిస్తున్నారు. ప్యాకెట్‌పై తయారీ తేదీ,గడువు తేదీ, నాణ్యత గుర్తులు వంటి వివరాలు పరిశీలించి మాత్రమే కొనుగోలు చేయాలని చెబుతున్నారు. అనుమానాస్పదంగా కనిపించే వస్తువులను కొనకుండా సంబంధిత అధికారులకు సమాచారం ఇవ్వాలని సూచిస్తున్నారు.గ్రామాల్లో నాసిరకం, కల్తీ సరుకుల విక్రయం కొనసాగితే ప్రజల ఆరోగ్యంతో పాటు ఆర్థికంగా కూడా నష్టం కలుగుతుందని గ్రామస్థులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. అందుకే అధికారులు వెంటనే స్పందించి గ్రామాల్లో ప్రత్యేక తనిఖీలు చేపట్టి కల్తీ వ్యాపారానికి అడ్డుకట్ట వేయాలని వారు కోరుతున్నారు.








# ముస్లిం ల సంక్షేమానికి కట్టుబడి ఉన్నాం..

### కోదాడ లో షాదీ ఖానా కు 3 కోట్లు, ఈద్గా కు 2 కోట్లు మంజూరు...

- ముస్లిం లు చదువు కొని అభివృద్ధి చెందాలి....
- ముస్లిం యువత కు ఉద్యోగ అవకాశాలు కల్పిస్తాం...
- డీలర్ లు కృత్రిమ గ్యాస్ కొరత సృష్టిస్తే కఠిన చర్యలు...
- నేడు గ్యాస్ సమస్య పై చీఫ్ సెక్రటరీ, గ్యాస్ కంపెనీ యజమానులతో సమావేశం...
- ముస్లిం సోదరులకు ముందస్తు గా ఈద్ ముబారక్ .... మంత్రి ఉత్తమ్ ఎమ్మెల్యే పద్మావతి.....
- జబ్బార్ సామాజిక సేవ అభినందనీయం...
- ఉర్దూలో ఆకట్టుకున్న మంత్రి, ఎమ్మెల్యే ల ప్రసంగం....

**మునగాల ప్రతినిధి నీలగిరివార్త:**

**మార్చి 12**

మునగాల:ముస్లింల సంక్షేమానికి కాంగ్రెస్ పార్టీ కట్టుబడి ఉందని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి అన్నారు. గురువారం కోదాడ పట్టణం లో మాజీ వక్ఫ్ బోర్డు చైర్మన్, కాంగ్రెస్ పార్టీ మైనార్టీ నాయకులు జబ్బార్ ఏర్పాటు చేసిన ఇఫ్తార్ విందు ను ఆయన స్థానిక ఎమ్మెల్యే పద్మావతి తో కలిసి ప్రారంభించారు. కాంగ్రెస్ ప్రభుత్వం లౌకిక ప్రభుత్వం అన్నారు. కోదాడ లో ముస్లిం ల సంక్షేమానికి తాను తన సతీమణి ఎమ్మెల్యే పద్మావతి అహర్నిశలు కృషి చేస్తున్నామన్నారు. ముస్లిం ల షాది ఖానా కు 3 కోట్లు, ఈద్గా కు 2 కోట్లు మంజూరు చేశామని త్వరలో పనులు ప్రారంభం అవుతాయన్నారు. ముస్లిం లు చదువు కొని అభివృద్ధి చెందాలన్నారు. ముస్లిం యువకులకు ఉద్యోగ అవకాశాలు కల్పించేందుకు కృషి చేస్తామన్నారు. జబ్బార్ తనకు మంచి మిత్రుడని, జబ్బార్ పేదలకు చేస్తున్న సామాజిక సేవా కార్యక్రమాలను అభినందించారు. ముస్లిం సోదరులకు ముందస్తుగా రంజాన్ ఈద్ ముబారక్ తెలిపారు.కాగా రాష్ట్రం లో ఏర్పడ్డ గ్యాస్ కొరత పై విలేఖరులు అడిగిన ప్రశ్నకు సమాధానం ఇస్తూ డీలర్ లు కృత్రిమ గ్యాస్ కొరత సృష్టిస్తే కఠిన చర్యలు తీసుకుంటామన్నారు.రేపు హైదరాబాద్ లో ఈ సమస్య పై చీఫ్ సెక్రటరీ తో , గ్యాస్ కంపెనీ యజమానులతో సమావేశం ఏర్పాటు చేసి గ్యాస్ కొరత లేకుండా చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ మల్లీశ్వరి, మాజీ సర్పంచ్లు ఎర్నేని బాబు,పారా సీతయ్య, అల్తాఫ్ హుస్సేన్,చింతల పాటి శ్రీనివాస్, ఈదుల కృష్ణయ్య, బాగ్దాద్, బాజన్, కౌన్సిలర్ లు షాబుద్ధిన్,షఫీ, మైనార్టీ నాయకులు యజాజ్,మహిమూద్, జానీ, షమ్మీ,అలీ భాయ్, ఆర్డీఓ సూర్య నారాయణ, తహసీల్దార్ వాజిద్ అలీ, డీఎస్పీ శ్రీనివాస్ రెడ్డి, సిఐ శంకర్ నాయక్, కమిషనర్ రమాదేవి, వివిధ హోదాల్లో ఉన్న నాయకులు ఉన్నారు.



# కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన వాగ్దానాలు అమలు చేయాలి

- వరంగల్ నగరంలోని గుడిసె వాసులకు పట్టాలు ఇవ్వాలి.
- జీ నాగయ్య. సిపిఎం పార్టీ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు.

**వరంగల్ బ్యూరో నీలగిరి వార్త**

సిపిఎం పార్టీ వరంగల్ జిల్లా విస్తృత స్థాయి సమావేశం జిల్లా కమిటీ సభ్యులు సింగారపు బాబు అధ్యక్షతన ఉరుసుగుట్ట జిల్లా కార్యాలయం రామా సురేందర్ భవన్లో జరిగింది. ఈ సమావేశానికి హాజరైన సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు జి నాగయ్య మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు అనేక హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చిందని ఆ హామీలను నమ్మి ప్రజలు ఓట్లు వేసి గెలిపించారని అన్నారు. వారు ఇచ్చిన హామీలలో బస్సులో మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం తప్ప, మిగతా హామీలు వాగ్దానాలు గానే మిగిలి పోయినాయని అన్నారు. మహిళలకు 2 వేల రూపాయలు, రైతులకు గిట్టుబాటు ధరలు, రైతుల రుణమాఫీ, మహాలక్ష్మి, ఇందిరమ్మ ఇండ్లు తదితర హామీలన్నీ నెరవేర్చాల్సి ఉందని అన్నారు. వరంగల్ నగరంలో దశాబ్దాలుగా ప్రభుత్వ భూముల్లో గుడిసెలు వేసుకుని వేలాదిమంది పేద ప్రజలు నివసిస్తున్నారని మైసయ్య నగర్, ఆర్ఎస్ నగర్, చింతల్, జొక్కలుది, ఎంహెచ్ నగర్, మల్లు స్వరాజ్యం నగర్, లెనిన్ నగర్, లక్ష్మీపురం, డీకే నగర్, పోతన నగర్, సుందరయ్య నగర్, ఓఎస్ నగర్, రఘునాథ్ నగర్ తదితర అనేక సెంటర్లలో నివసిస్తున్నారని వారందరికీ వెంటనే ప్రభుత్వమే పట్టాలు ఇచ్చి గృహాలు నిర్మించి ఇవ్వాలని డిమాండ్ చేశారు. దేవాదాయ భూములను ప్రభుత్వమే కొనుగోలు చేసి పంచాలని అన్నారు. ఇచ్చిన వాగ్దానాలు అమలు కోసం పేద ప్రజలు ఎదురు చూస్తున్నారని ఆ హామీలు అమలు కాకపోతే సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో పోరాటాలు ఆందోళనలు నిర్వహించాల్సి వస్తుందని తెలిపారు. ఈ సమావేశంలో సిపిఎం జిల్లా కార్యదర్శి సిహెచ్ రంగయ్య, జిల్లా కమిటీ సభ్యులు నలిగంటి రత్నమాల, ఈసంపల్లి బాబు, కోరబోయిన కుమారస్వామి, నమిండ్ల స్వామి, భూక్య సమ్మయ్య, బోళ్ల సాంబయ్య, హనుమకొండ శ్రీధర్, ఎండి బషీర్, ఆరూరి కుమార్, వాళ్ళ దాసు దుర్గయ్య, పరికి మధుకర్ వివిధ మండలాల నుండి కార్యకర్తలు అనేకమంది పాల్గొన్నారు.








## కొమురవెళ్ళి శ్రీ మల్లికార్జున స్వామి వారి సేవలో యెల్ల పోశెట్టి

- టీయుఎఫ్ కళాకారుల విభాగం రాష్ట్ర కన్వీనర్ కళాతపస్వి యెల్ల పోశెట్టి

**నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి**

సిద్దిపేట జిల్లాలోని శ్రీ మల్లికార్జున స్వామి దేవస్థానం కొమురవెళ్లి నందు తెలంగాణ ఉద్యమకారుల ఫోరం టి.యు.ఎఫ్ కళాకారుల విభాగం రాష్ట్ర కన్వీనర్ కళాతపస్వి యెల్ల పోశెట్టి కుటుంబ సభ్యులతో కలిసి ప్రత్యేక పూజలు చేసి స్వామివారికి పట్నాలువేసి బోనాలు చెల్లించారు. తదనంతరం స్వామివారి సన్నిధిలో యెల్ల పోశెట్టి,సరిత మనవరాళ్ళు బోడిగే అక్షయ, దీప్తిక తో కలిసి మొక్కులు చెల్లించుకున్నారు.

# నిజమైన భూదాన్ బాధితులకు తీవ్ర అన్యాయం

- పైరవీ కారులకు పట్టాలు ఇచ్చారు
- రీ సర్వే చేసి నిజమైన లబ్ధిదారులకు న్యాయం చేయాలి
- అక్రమాలకు పాల్పడ్డ వారిపై చర్యలు తీసుకోవాలి
- విలేకరుల సమావేశంలో వెలుగుమట్ల భూదాన్ బాధితులు

**ఖమ్మం, నీలగిరి వార్త ప్రతినిధి**

**మార్చి 12 :**

ఖమ్మం వెలుగుమట్లలో నిజమైన భూదాన్ బాధితులకు ప్రభుత్వం పట్టాలు ఇవ్వకుండా, కొంతమంది అనర్హులకు, అక్రమార్కులకు, పైరవీకారులకు పట్టాలు పంపిణీ చేశారని, అసలైన బాధితులకు తీవ్ర అన్యాయం జరిగిందని భూదాన్ భూముల బాధితులు పేర్కొన్నారు. ఖమ్మం ప్రెస్ క్లబ్ లో గురువారం ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో భూదాన్ బాధితులు సత్యనారాయణ రెడ్డి, నరగాని కోటేశ్వరరావు, రవి, సీతారాములు, కళ్యాణి, కవిత, జయమ్మ లు మాట్లాడుతూ... 8 సంవత్సరాలుగా తాము వెలుగుమట్ల భూదాన్ భూములలో గుడిసెలు వేసుకుని, ఇండ్లు నిర్మించుకొని నివాసం ఉంటున్నామని, కొందరు వ్యక్తులు తమ వద్ద డబ్బులు వసూలు చేసి ఇండ్ల స్థలాలు ఇస్తామని చెప్పి తమను మోసం చేశారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వ అధికారులు హడావుడిగా, సక్రమంగా సర్వే చేయకుండా అసలైన లబ్ధిదారులను గుర్తించకుండా, కాలనీకి చెందని వారికి పట్టాలి ఇవ్వడం ఏమిటని ప్రశ్నించారు..? ఎటువంటి సౌకర్యాలు లేకపోయినా




రాత్రింబవళ్లు చీకట్లో ఉండి పాములు, తేళ్ల మధ్య నివాసం గడిపి, నీళ్లు లేక, కరెంటు లేక అనేక ఇబ్బందులు పడ్డ తమలాంటి కుటుంబాలను గుర్తించకుండా అనర్హులను ఎలా ఎంపిక చేస్తారని నిలదీశారు. సర్వం కూలిపోయి రోడ్డు పాలైన తమలాంటి వారికి అన్యాయం చేయటం సరైనది కాదన్నారు. మరొక్కసారి రీ సర్వే నిర్వహించి నిజమైన లబ్ధిదారులను గుర్తించి తమను ఆదుకోవాలని వేడుకున్నారు. ఈ విలేకరుల సమావేశంలో సిరికొండ కల్యాణి, గాదె భాగ్యలక్ష్మి, పసుమర్తి సతీష్ తదితరులు పాల్గొన్నారు.

# వరంగల్ ప్రధాన కూరగాయల మార్కెట్ వర్తక సంఘం ఆధ్వర్యంలో

- ప్రజా పాలన ప్రజల ప్రణాళికలో 99 రోజుల కార్యచరణ కార్యక్రమం.

**వరంగల్ బ్యూరో నీలగిరి వార్త**

గురువారం వరంగల్ ప్రధాన కూరగాయల మార్కెట్ వర్తక సంఘం అధ్యక్షుడు జారతి శ్రీనివాస్ ఆధ్వర్యంలో ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక లో 99 రోజుల లో భాగంగా మార్కెట్ పరిసరాలలో పారిశుద్ధ్య కార్మికులతో పాటు వర్తక సంఘ సభ్యులు వ్యాపారులు శుభ్రం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో వర్తక సంఘం అధ్యక్షుడు శ్రీనివాస్ మాట్లాడుతూ వ్యాపారులు పరిసరాలను పరిశుభ్రతను పాటించాలని వినియోగదారులకు పరిశుభ్రమైన కూరగాయలు అందించడంతోపాటు తమ పరిసరాలను కూడా పరిశుభ్రత ఉండేలా చూసుకోవాలని ప్రతి ఒక్క వ్యాపారస్తుడు పరిశుభ్రత విషయంలో తమ వంతు సహకారాన్ని అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో పారిశుద్ధ విభాగం జవాన్ కుమార్, పారిశుద్ధ కార్మికులు తోపాటు వర్తక సంఘం అధ్యక్షుడు జారతి శ్రీనివాస్ సంఘ సభ్యులు మల్లూరు బాబురావు, కర్రా వెంకన్న, పరుష గోపి, గులాం సర్వర్ మున్నా, జారతి రమేష్, కామారం రాజు,జారతి వెంకట్ , బత్తుల నవీన్, రాజు, నాగరాజు, హరి,శ్రీనివాస్, రజనీకాంత్,సుధాకర్,శ్రీనివాస్, వీరన్న, విజయ్,రాజేందర్, మోహన్, రవీందర్, కోటి, అమర్, సతీష్, చంద్రమౌళి తదితరులు పాల్గొన్నారు.




# నూతన వధూవరులను ఆశీర్వదించిన

- పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాశ్ రెడ్డి.

**వరంగల్ బ్యూరో నీలగిరి వార్త**

సంగెం మండలం గవిచర్ల గ్రామానికి చెందిన ఆంధ్రజ్యోతి సీనియర్ రిపోర్టర్ గుళ్ళపెల్లి కవిత ఉమేందర్ గౌడ్ కుమారుని వివాహ వేడుకల్లో పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించిన పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాశ్ రెడ్డి.



# డ్రగ్స్ రహిత మండలం లక్ష్యంగా అవగాహన కార్యక్రమాలు

- అన్నపురెడ్డిపల్లి విజయసింహారెడ్డి

అశ్వరావుపేట నియోజకవర్గంలోని అన్నపురెడ్డిపల్లి మండలాన్ని డ్రగ్స్ రహిత మండలంగా తీర్చిదిద్దాలనే లక్ష్యంతో సబ్ ఇన్స్పెక్టర్ విజయసింహారెడ్డి ఆధ్వర్యంలో విస్తృత అవగాహన కార్యక్రమాలు నిర్వహించారు,ఈ కార్యక్రమాలకు హైదరాబాద్ నుండి విచ్చేసిన ఈగల్ టీం ఇన్స్పెక్టర్ ఏ. పూర్ణేశ్వర్ పాల్గొని విద్యార్థులకు డ్రగ్స్ వల్ల కలిగే దుష్ప్రభావాలపై అవగాహన కల్పించారు,మండలంలోని పలు గ్రామాలలో వరుసగా ఈ అవగాహన కార్యక్రమాలు నిర్వహించారు,మొదటగా పెంట్లం గ్రామంలో జరిగిన కార్యక్రమంలో సర్పంచ్ శివ, ఉపసర్పంచ్ మరియు ఇతర గ్రామ పెద్దలు పాల్గొన్నారు,అనంతరం రాజాపురం గ్రామంలో నిర్వహించిన కార్యక్రమంలో సర్పంచ్ పోతినేని నీల, ఉపసర్పంచ్ పుచ్చకాయల నర్సారెడ్డి మరియు ఇతర గ్రామ పెద్దలు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు,తదుపరి అన్నపురెడ్డిపల్లి గ్రామంలో నిర్వహించిన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా తహసిల్దార్ జి. ప్రతాప్ పాల్గొన్నారు,గౌరవ అతిథులుగా మండల విద్యాశాఖ అధికారి ఉండేటి ఆనందకుమార్, గ్రామపంచాయతీ ఉపసర్పంచ్ మారగాని అశోక్, ఇన్చార్జ్ ప్రధానోపాధ్యాయులు రవికుమార్ పాల్గొన్నారు,ఈ కార్యక్రమంలో మండలంలోని పలు పాఠశాలల ఉపాధ్యాయులు, విద్యార్థులతో పాటు గ్రామ యువత కూడా పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు,కార్యక్రమం అనంతరం ప్రధాన కూడలిలో మానవహారం నిర్వహించి డ్రగ్స్ వ్యతిరేకంగా ప్రజలకు సందేశం అందించారు,మధ్యాహ్నం ఎర్రగుంట ఉన్నత పాఠశాలలో నిర్వహించిన కార్యక్రమంలో గ్రామ ఉపసర్పంచ్ వేముల నరేష్, గ్రామ పెద్దలు వేముల రమణ, ఇన్చార్జ్ ప్రధానోపాధ్యాయులు శంకర్ మహదేవన్ తదితరులు పాల్గొన్నారు,ఈ సందర్భంగా విద్యార్థులకు డ్రగ్స్ పై అవగాహన కల్పించారు,అలాగే యువత డ్రగ్స్‌కు దూరంగా ఉండి క్రీడల వైపు మళ్లేలా ప్రోత్సహిస్తూ మండలంలోని గ్రామాలలో స్పోర్ట్స్ కిట్‌లు పంపిణీ చేశారు,ఈ సందర్భంగా విద్యార్థులు, గ్రామ యువత మరియు గ్రామ ప్రజలతో కలిసి డ్రగ్స్ రహిత సమాజ నిర్మాణం కోసం ప్రతిజ్ఞ చేయించారు,మండలంలోని ప్రతి గ్రామంలో డ్రగ్స్ వ్యతిరేక అవగాహన కార్యక్రమాలు కొనసాగిస్తామని పోలీసులు తెలిపారు.....




# ఆర్ట్స్ కళాశాలలో ఫ్యాకల్టీ డెవలప్మెంట్ ప్రోగ్రాం

**వరంగల్ బ్యూరో నీలగిరి వార్త**

హనుమకొండ సుబేదారిలోని కాకతీయ విశ్వవిద్యాలయం ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాలలో రసాయన శాస్త్ర విభాగం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఫ్యాకల్టీ డెవలప్మెంట్ ప్రోగ్రాం నాల్గవ రోజు కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా ప్రముఖ శాస్త్రవేత్తలు ఆధునిక శాస్త్ర సాంకేతిక పరిణామాలపై ఉపన్యాసాలు అందించారు.ఎన్ఐటీ వరంగల్‌కు చెందిన డాక్టర్ రాజేష్ కన్నా "గ్రీన్ అండ్ సస్టైనబుల్ కెమిస్ట్రీ ఫర్ క్లీన్ ఎనర్జీ" అంశంపై ప్రసంగిస్తూ పర్యావరణ పరిరక్షణలో గ్రీన్ కెమిస్ట్రీ ప్రాముఖ్యతను వివరించారు. సిఎస్ఐఆర్‌సిఐఐఎం హైదరాబాద్‌కు చెందిన డాక్టర్ జొన్నల కోటేష్ ఔషధ మొక్కల పరిశోధన నుంచి పరిశ్రమల వరకు జరిగే ప్రక్రియలను వివరించారు. ఐఐటీ హైదరాబాద్‌కు చెందిన డాక్టర్ నరేంద్ర సస్టైనబుల్ బ్యాటరీల అవసరం, శక్తి నిల్వ సామర్థ్యం గురించి వివరించారు.ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ ప్రొఫెసర్ జ్యోతి, అధ్యాపకులు, పరిశోధక విద్యార్థులు పాల్గొన్నారు.




# రావెళ్ళ కృష్ణారావుమాలతి దంపతుల వివాహ వార్షికోత్సవ వేడుకలు

- మున్సిపల్ చైర్మన్ ఎర్నేని కుసుమ వెంకట్ రత్నం బాబు ఆశీస్సులు
- దంపతులకు పలువురు నాయకులు, మిత్రుల శుభాకాంక్షలు..,

**నీలగిరి వార్త నెలకొండపల్లి మండలం...**

ఖమ్మం జిల్లా నేలకొండపల్లి మండలం లోని మోటపురం కు చెందిన సొసైటీ మాజీ డైరెక్టర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు రావెళ్ళ కృష్ణారావు, మాలతి దంపతుల వివాహ వార్షికోత్సవ వేడుకలు గురువారం ఆనందోత్సాహాల మధ్య నిర్వహించుకున్నారు. ఈ సందర్భంగా దంపతులు కోదాడ మున్సిపల్ చైర్మన్ ఎర్నేని కుసుమ వెంకట్ రత్నం బాబు దంపతులను మర్యాదపూర్వకంగా కలిసి వారి ఆశీర్వాదాలు తీసుకున్నారు.ఈ సందర్భంగా మున్సిపల్ చైర్మన్ ఎర్నేని కుసుమ వెంకట్ రత్నం బాబు మాట్లాడుతూ రావెళ్ళ కృష్ణారావు, మాలతి దంపతులు ఆయురారోగ్యాలతో సుఖసంతోషాలతో ఉండాలని, భవిష్యత్తులో మరిన్ని విజయాలు సాధించాలని ఆకాంక్షించారు. వారి కుటుంబ జీవితం ఆనందంగా కొనసాగాలని ఆశీర్వదించారు. కాగా ఈ సందర్భంగా పలువురు రాజకీయ నాయకులు, మిత్రులు, బంధువులు ,దంపతులకు వివాహ వార్షికోత్సవ శుభాకాంక్షలు తెలిపారు....



# బలమైన దేశానికి బలహీన ప్రధాని

- యుద్ధ ప్రభావంతో ధరల పెరుగుదల
- ముర్ము వైఖరి సమర్థనీయం కాదుసి.పి.ఐ జాతీయనాయకులు నారాయణ

**ఖమ్మం, నీలగిరి వార్త ప్రతినిధి**

**మార్చి 12:**

ప్రపంచంలోనే అత్యంత బలమైన ప్రజాస్వామ్యపునాధులున్న భారతదేశానికి మోడీ అత్యంత బలహీన ప్రధాని అని, యుద్ధాన్ని కనీసం ఆపే ప్రయత్నం చేయడం లేదని సి.పి.ఐ జాతీయ కంట్రోల్ కమీషన్ ఛైర్మెన్ డాక్టర్ కె. నారాయణ ఆరోపించారు. ట్రంపుకు సాగిలపడటం తప్ప మోడీ మరేపని చేయలేక పోతున్నారని ఇందిరాగాంధీకి ఉన్న ధైర్యంలో 5 శాతం కూడాలేదని ఆయన తెలిపారు, గురువారం స్థానిక గిరిప్రసాద్భవన్లో జరిగిన మీడియా సమావేశంలోనారాయణ మాట్లాడుతూ భారతదేశంపై యుద్ధప్రభావం ప్రారంభమైందని గ్యాస్ ఇతర నిత్యావసర వస్తువుల ధరలు పెరిగి పోతున్నాయని ఎగుమతులు నిలిచిపోవడంతో వ్యయసాయ ఉత్పత్తుల ధరలు కూడా పడిపోనున్నాయని ఆయన తెలిపారు. అమెరికా అధ్యక్షులు ట్రంప్ ఆర్థిక వనరులున్నదేశాలపై దాడులు చేసి ఆక్రమించే ప్రయత్నంచేస్తున్నారని వెనుజులా తరువాత ఇరాన్పై యుద్ధం చేస్తున్నాడని, క్యూబా పై కూడా దాడికి ప్రయత్నచేస్తున్నాడని తెలిపారు. ట్రంప్ను చూసి మోడీ బయపడుతున్నాడని 140 కోట్లమంది దేశప్రజల ఆత్మగౌరవాన్ని ట్రంప్ కు మోడీ తాకట్టుపెట్టారన్నారు. ట్రంపుకు వ్యతిరేకంగా మోడీ నోరువిప్పాలని మూడో ప్రపంచ యుద్ధ పరిస్థితులు నెలకొంటున్నదశలో శాంతికి అలీనదేశంగా భారత్ గట్టి ప్రయత్నం చేయాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర పతి ద్రౌపతిముర్మూ వైకరి సమర్ధనీయం కాదని రాష్ట్రపతిగా ఆదివాసీ మహిళ ఉన్నందుకు గర్వపడుతున్నాము కాని ఆదివాసీలకు నష్టం చేసే చర్యలు ప్రభుత్వానికి అనుమితులివ్వడాన్ని మాత్రం సమర్ధించబోమని ఆయన తెలిపారు, అటవీ హక్కుల చట్టాన్ని మార్చి అటవీ భూములను కార్పోరేట్కు అప్పగించే భాగంగానే ముర్ముకు రాష్ట్రపతి పదవిచ్చి అమెచేతనే ఆదివాసులకు నష్టం కలిగించే చర్యలకు బీజేపీ ఆమోదం తీసుకుంటుందన్నారు. ఆపరేషన్ కగార్తో మావోయిస్టులను చంపి, అడవుల నుంచి ఆదివాసీలను తరమి ఆభూములను కార్పోరేట్లకు కట్టబడెతున్నారని మావోయిస్టు నేతలను చంపిన ప్రతి సారి కార్పోరేట్లకు వేల ఎకరాలు స్వాధీనం చేయడమే ఇందుకు నిదర్శనమన్నారు. వ్యక్తులుగా సహరించి తాత్కాలికంగా ఆనందం పొందవచ్చునేమోకాని సిద్దాంతాన్ని నశింపచేయలేరని అది ఎవరి తరంకాదని నారాయణ తెలిపారు. మావోయిస్టురహిత భారతదేశం కాదని పేదరిక రైతు భారతదేశంగా తయారు చేయాలని ఆయన అమీక్షకు సవాళ్ విసిరారు. ఖమ్మం వెలుగుమట్ల ఘటనపై




స్పందిస్తూ భూస్వామ్యభూములను కమ్యూనిస్టులు ఆక్రమించే క్రమంలోనే భూదాన ఉ ద్యమం వచ్చిందన్నారు. ఈ దేశంలో ముఖ్యంగా తెలంగాణాలో లక్షల ఎకరాల భూములను పేదలకు పంచిన చరిత్ర కమ్యూనిస్టులకు ఉందన్నారు. వెలుగుమట్లలో నివాసాలను కూల్చడం ఎందుకు తిరిగి అక్కడే పట్టాలివ్వడం ఎందుకని నారాయణ ప్రశ్నించారు. అక్కడ నివశించేదెవర్నా భారతీయులై కాబట్టి పేదలందరికీ పట్టాలు అందచేయాలని ఆయన డిమాండ్ చేశారు. అర్థంపరద్దం లేని చర్యలు రియల్టర్లకోసమే జరిగాయని ఇది దుర్మార్గమైన చర్యగా ఆయన అభివర్ణించారు.

**కమ్యూనిస్టులను బలహీనపర్చడమే వారిధ్యేయం కూనంనేని**

కమ్యూనిస్టులను బలహీన పర్చడమే వారిధ్యేయమని అందుకే కమ్యూనిస్టులపై అనవసర విమర్శలు చేస్తున్నారని సి.పి.ఐ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు తెలిపారు. మేము ఎలా పేనిచేయాలో మాకు తెలుసునని పేదల పక్షాన పనిచేయడమే మా కర్తవ్యమని విద్వేశంతో మాపై విమర్శలు చేయడం తగదన్నారు. రాష్ట్రంలో 8 వేల మంది పేదలతో గుడిసెలు వేయించామని వాటికి పట్టాలివ్వాలని 58 జి.ఓ ద్వారా రెగ్యులర్ చేయాలని పోరాడుతున్నామన్నారు. నివాసస్థలాల పంపిని ఇళ్ళ నిర్మాణం ప్రభుత్వ బాధ్యతఅని అది బిక్షకాదని కూనంనేని తెలిపారు. కమ్యూనిస్టుల పోరాట ఫలితంగానే లక్షల ఎకరాల భూపంపి జరిగిందని నిత్యం ప్రజల కోసమే మాపోరాటమని కుహానా వాదుల సూచనలు మాకు అవసరం లేదన్నారు, మావోయిస్టుల త్యాగాలను సి.పి.ఐ గుర్తించిందని, ప్రజా పోరాటాలకు కలిసిరావాలని కోరామన్నారు. వ్యక్తిగత అవసరాల కంటే ప్రజా సమస్యల పరిష్కారానికే సి.పి.ఐ కృషి చేస్తుందని ఆయన తెలిపారు. కమ్యూనిస్టుల అవసరం ఈ సమాజానికి ఉందని రానున్న కాలంలో మరింత బలపడాల్సిన అవసరం ఉందన్నారు. సి.పి.ఐ ప్రజా ప్రతినిధులకు ఈనెల 13,14 తేదీలలో రెండు రోజులపాటు పాల్వంచలో శిక్షణా తరగతులు నిర్వహిస్తున్నట్లు ఈ కార్యక్రమానికి జాతీయ నాయకులు కె.నారాయణ, పల్లా వెంకటరెడ్డి, కె. రామకృష్ణ హాజరు కానున్నారని కూనంనేని తెలిపారు.

# శ్రీ వేణుగోపాల స్వామి దేవాలయం లో

- నేటి నుండి జరిగే బ్రహ్మోత్సవాలకు ప్రముఖులకు ఆహ్వానాన్ని అందించిన.
- శ్రీ వేణుగోపాల స్వామి దేవాలయ బ్రహ్మోత్సవ కమిటీ సభ్యులు.

**వరంగల్ బ్యూరో నీలగిరి వార్త**

గురువారం నగరంలోని మట్టేవాడ శ్రీ వేణుగోపాల స్వామి దేవాలయంలో 13 నుండి 18 వరకు జరిగే బ్రహ్మోత్సవాలు సందర్భంగా గురువారం నగరం ప్రముఖులకు శ్రీ వేణుగోపాలస్వామి దేవాలయ బ్రహ్మోత్సవ కమిటీ నగర మేయర్ గుండు సుధారాణి, క్రైమ్ ఏసిపి సదయ్య లకు ఆహ్వానం పత్రికా అందించారు. ఈ బ్రహ్మోత్సవాల్లో పాల్గొని స్వామి వారి తీర్థప్రసాదాలు స్వీకరించి తమ వంతు సహకారాన్ని అందించాలని బ్రహ్మోత్సవ కమిటీ సభ్యులు అతిథులను కోరారు.






Printed, Published and Owned by GUNTOJ VISHNU MURTHY, Printed at V.M. PRINTERS Plot No. 08, Shiva Shankar Colony, Kuntloor, (V) Abdulpurmet (M), Ranga Reddy District, Telangana. Published at V.M. PUBLICATIONS Plot No. 08, Shiva Shankar Colony, Kuntloor, (V) Abdulpurmet (M), Ranga Reddy District, Telangana State. Pin:501505, Editor, GUNTOJ VISHNU MURTHY, RNI NO: APTEL/31957/2009:Cell No: 9676549223.

## శ్రీ కాశివిశ్వేశ్వర స్వామి దేవాలయము కాశిబుగ్గ లో

- మూల నక్షత్ర సందర్భంగా గణపతి సహిత రుద్ర చండీ హోమం.

**వరంగల్ బ్యూరో నీలగిరి వార్త**

గురువారం రోజు ఉవ 5:30 గంటలకు.మూల నక్షత్రాన్ని పురస్కరించుకొని గణపతి సహిత రుద్ర చండి హోమం వేదపండితుల వేదమంత్రోశ్చనల మధ్యజరిగింది ఆశీర్వచనం తీర్థ ప్రసాద వితరణ వేదపండితుల వేద ఘోషలో అద్భుతంగా జరిగింది. ఇందులో పూజలో,నాగమళ్ళ ఓంకారేశ్వర్ ఓరుగంటి కొమురయ్య,బండారి భాస్కర్, బొమ్మగాని క్రిష్ణమూర్తి,ముడుతనపెల్లి సతీష్, గిరిజ మనోహర్,బరుపాటి స్వప్న పాల్గొని పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమం గుండేటి నరేంద్ర కుమార్ 20 వ డివిజన్ కార్పొరేటర్, మాజీడావగోనె జగదీశ్వర్, మండల శ్రీ రాములు, బోడకుంట్ల వైకుంఠం,తోట బాలరాజు గార్ల నేతృత్వంలో హోమం జరిగింది.



## చారిత్రాత్మక శ్రీ వేణుగోపాల స్వామి దేవాలయ బ్రహ్మోత్సవాల్లోకి సర్వం సిద్ధం


**వరంగల్ బ్యూరో నీలగిరి వార్త**



వరంగల్ నగరంలోని మట్టేవాడ ప్రాంతానికి చెందిన చారిత్రాత్మిక శ్రీ వేణుగోపాల స్వామి దేవాలయం లో మార్చ్ 13 నుండి 18 వరకు జరిగే బ్రహ్మోత్సవాలకు ఏర్పాట్లు సర్వం సిద్ధం చేసిన శ్రీ వేణుగోపాల స్వామి దేవాలయం బ్రహ్మోత్సవ కమిటీ. ఈ బ్రహ్మోత్సవాలు గత 8 సంవత్సరాల గా దిగ్విజయంగా భక్తుల సహకారంతో అంగరంగ వైభవంగా నిర్వహిస్తున్నామని శ్రీ వేణుగోపాల స్వామి ఆలయంలో సంతానం గురించి పూజించి దీక్ష చేసి ఎంతోమంది సత్ సంతానం పొంది ఉన్నారని స్వామివారికి 11 ప్రదక్షిణలు ఆచరించి సత్ సంతానం కలుగునని పెద్దల మాట వంశాభివృద్ధికి స్వామి అనుగ్రహిస్తారని భక్తుల నమ్మిక. బ్రహ్మోత్సవాలకు కావలసిన ఏర్పాట్లు దేవాదాయ ధర్మాదాయ శాఖ,దాతల సహకారంతో సర్వం ఏర్పాటు పూర్తయ్యాయని బ్రహ్మోత్సవాలను అంగరంగ వైభవంగా నిర్వహిస్తామని బ్రహ్మోత్సవాలకు నగరంలోని ప్రజలు కాకుండా జిల్లా ఇతర ప్రాంతాల నుంచి వేల సంఖ్యలో భక్తులు పాల్గొంటారని నిర్వాహకులు తెలిపారు.







## చైతన్యం ద్వారానే వినియోగదారుల మోసాలను అరికట్టవచ్చు

- హన్మకొండ జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్ పాయ్.

**వరంగల్ బ్యూరో నీలగిరి వార్త**

ప్రపంచ వినియోగదారుల హక్కుల దినోత్సవం సందర్భంగా హనుమకొండ జిల్లా కన్స్యూమర్ ఇన్ఫర్మేషన్ సెంటర్ అధ్యక్షుడు డాక్టర్ రతన్ సింగ్ ఠాకూర్ రచించిన వినియోగదారుల హక్కుల చైతన్య కరపత్రికను గౌరవ హనుమకొండ జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్ పాయ్ ఆవిష్కరిస్తూ, రతన్ సింగ్ ఠాగూర్ గత 40 సంవత్సరాలుగా వినియోగ దారుల హక్కుల కోసం ఎన్నో చైతన్యవంతమైన కార్యక్రమాలు నిర్వహిస్తున్నారని ఈనాటి ఈ కరపత్రంలో ,"వినియోగదారుల హక్కుల పరిరక్షణ చట్టం 2019" వినియోగదారుల హక్కుల పరిరక్షణ కోసం మోస మోసపూరిత ప్రకటనలు (ఇందులో పాల్గొన్న సెలబ్రిటీలపై జరిమానా జైలు శిక్ష తదితరాంశాలు) హానికరమైన కల్తీలు ,ఆన్లైన్ విక్రయాలు మరియు మోసాలను వినియోదారులు ఈ చట్టం ద్వారా తమకు తాము ఎలా కాపాడుకోవాలో సవివరంగా ఈ కరపత్రంలో రూపొందించడం జరిగిందని. మీరు ఈ 78 సంఒ వయసులో కూడా సమాజ చైతన్యవంతమైన కార్యక్రమాలు చేస్తున్నందుకు అభినందిస్తున్నానని ప్రతి ఒక్కరూ వినియోగదారుల చట్టంపై ఆహ్వాన కలిగి మిమ్ములను మీరు



రక్షించుకోవాలని అన్నారు .ఈ కార్యక్రమంలో మాజీ వరంగల్ జిల్లా ఎన్ఎస్ఎస్ అధికారి స్టేట్ కన్స్యూమర్ క్లబ్స్ కోఆర్డినేటర్ కొడిమాల శ్రీనివాసరావు, విజిలెన్స్ కమిటీ మెంబర్ బండ కాళిదాస్, కన్స్యూమర్ ఆక్టివిటీస్ డాక్టర్ జగదీష్ ప్రసాద్,రాజు తదితరులు పాల్గొన్నారు.

## అజం జాయ్ మిల్లు కార్మికులకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇచ్చిన హామీని

- వెంటనే అమలు చేయాలని కోరుతూ మిల్లు కార్మికుల రాస్తారోకో

**వరంగల్ బ్యూరో నీలగిరి వార్త**

గత ఎన్నికల ముందు అప్పటి పిసిసి రాష్ట్ర అధ్యక్షుడిగా ఉన్న నేటి రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి 318 మంది కార్మికులకు మిల్లు స్థలంలోనే ఇంటి నిర్మాణానికి సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం అజంజాయి మిల్లు కార్మికులకు న్యాయం చేస్తామని ఇచ్చినటువంటి హామీని అమలు చేయాలని కోరుతూ వరంగల్ వెంకట్రామా జంక్షన్లో మిల్లు కార్మికులు ప్రజాసంఘాల నాయకులు కలిసి ఒక గంట పాటు రాస్తారోకో నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా రిటైర్మెంట్ కార్మికుల అధ్యక్ష కార్యదర్శులు ఇనుముల శ్రీనివాస్ ఆరెల్లి కృష్ణలు మాట్లాడుతూ గత 24 సంవత్సరాలు అజంజాయి మిల్లు కార్మికులకు 200 గజాల ఇంటి స్థలము ను సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం కేటాయించాలని దశలవారీగా అనేక రూపాలలో ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తున్నప్పటికీ ప్రజా ప్రతినిధులు ప్రభుత్వ అధికారులు పట్టించుకోవడం లేదని మిల్లు కార్మికుల కుటుంబాలు అనేక రకాలుగా ఆర్థిక ఇబ్బందులను ఎదుర్కొంటున్నాయని చాలా దీనమైన స్థితిలో జీవితాలను గడుపుతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ పార్టీ జిల్లా కార్యదర్శి ఏలకంటి రాజేందర్ సామజిక కార్యకర్త ఉమ్మడి వరంగల్ జిల్లా అధ్యక్షులు జనగాం కుమారస్వామి దళిత బహుజన సంఘ రాష్ట్ర ఉపాధ్యక్షులు చుంచురాజేందర్ మాట్లాడుతూ అజయ్ మిల్లు చరిత్ర చాలా ఉన్నతమైన ఉన్నతమైందని వేలాదిమందికి ఉపాధి కల్పించిన అటువంటి ఫ్యాక్టరీ నేడు పాలకుల అనాలోచిత మూలంగా నేడు కనుమరుగైందని ఆనాటి ఉద్యమ ఫలితాలు నేడుఎంతోమందికి రాజకీయ భిక్షను పెట్టడం జరిగిందని నేడు అనేకమంది ప్రజాప్రతితులుగా చలామణిలో ఉన్న నేడు కార్మికుల ఇంటి స్థలాల విషయంలో సుప్రీంకోర్టు తీర్పును




అమలు చేయించడంలో పూర్తిగా విఫలమయ్యారని దుయ్యబట్టారు గత 70 సంవత్సరాలుగా ఉన్న ఆజం జహి మిల్లు కార్మికుల సంక్షేమ భవనాన్ని నేడు నేలమట్టం చేసి దాన్ని షాపింగ్ మాల్ యజమానికి కట్టబెట్టడాన్ని వ్యతిరేకిస్తూ ఆనాడు కార్మికులు నిరసన చేసిన క్రమంలో వరంగల్ తూర్పు ఎమ్మెల్యే ప్రస్తుతం మంత్రి అయినా కొండా సురేఖ భర్త మాజీ ఎమ్మెల్సీ కొండా మురళీధర్ రావు దాని స్థానంలోనే కార్మిక సంక్షేమ భవనంను నిర్మిస్తామని చెప్పేసి ప్రకటన చేయడం జరిగింది అయినా అది నేటికీ కార్యరూపం దాల్చలేదని విమర్శించారు ఇప్పటికైనా రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అజంతా మిల్లు కార్మికులకు ఇచ్చిన హామీని అమలు చేయాలని అలాగే కార్మిక సంక్షేమ భవనం నిర్మాణం చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో భాస్కుల హరి నారాయణ యశోద సందీప్ శ్యామ్ ప్రవీణ్ సూర్య భాను బిక్షపతి, పి ఇష్టం సంజీవ, స్నహిధ,ప్రభావతి, సనా ఉమా, ప్రమీల వీరాశామ్ బచ్చన్న కుమారస్వాయి, మల్లశం సోడాలా రాజేశం మొదగలాగూ వారు పాలుగోన్నారు.

## ప్రజా సేవలో భాగస్వామ్యం.. భగవంతుడిచ్చిన వరం!

- ప్రజల దీవెనలతోనే ఈ స్థాయికి చేరుకున్నాం
- నిధుల వినియోగంలో అప్రమత్తంగా ఉండాలి
- శిక్షణ కార్యక్రమంలో మంత్రి పొంగులేటి

**ఖమ్మం , నీలగిరి వార్త ప్రతినిధి**

**మార్చి 12:**

మనం వచ్చింది కేవలం ప్రజా సేవ కోసమే. ఐదేళ్ల తర్వాత మనం పదవి నుంచి దిగిపోయేటప్పుడు.. మన గ్రామం, మన వార్డు ఎంతో అభివృద్ధి చెందిందని ప్రజలు మనల్ని మనస్ఫూర్తిగా అభినందించాలి. ఆ ఆత్మీయతే మనం సంపాదించుకునే అసలైన ఆస్తి" అని తెలంగాణ రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి పేర్కొన్నారు. గురువారం ఖమ్మం భక్త రామదాసు కళాక్షేత్రంలో నూతనంగా ఎన్నికైన ప్రజాప్రతినిధులకు ఏర్పాటు చేసిన శిక్షణ కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు.

### అభివృద్ధికి బాటలు వేద్దాం

గ్రామ పంచాయతీల బలోపేతం కోసం ప్రభుత్వం అధిక ప్రాధాన్యత ఇస్తోందని మంత్రి తెలిపారు. "గడిచిన కొద్ది రోజుల్లోనే పంచాయతీల ఖాతాల్లోకి గణనీయంగా నిధులు జమ అయ్యాయి. మార్చి ఆఖరు నాటికి మరిన్ని నిధులు రాబోతున్నాయి. ఈ నిధులను ఒక ప్రణాళికాబద్ధంగా, ప్రజలకు ఉపయోగపడే పనుల కోసం వినియోగించాలి. మన సొంత డబ్బును ఎంత జాగ్రత్తగా వాడుకుంటామో.. ప్రజా ధనాన్ని కూడా అంతే బాధ్యతగా కాపాడుతూ అభివృద్ధి పనులు చేపట్టాలి" అని సర్పంచులకు సూచించారు.

### సమన్వయంతో సమస్యల పరిష్కారం

అభివృద్ధి పనుల నిర్వహణలో అధికారులు, ప్రజాప్రతినిధులు సమన్వయంతో ముందుకు సాగాలని మంత్రి కోరారు. ముఖ్యంగా తాగునీరు, డ్రైనేజీ వంటి




మౌలిక వసతుల కల్పనలో చిన్నపాటి సమయస్ఫూర్తితో వ్యవహరిస్తే మంచి ఫలితాలు వస్తాయని వివరించారు. వేసవి కాలాన్ని దృష్టిలో ఉంచుకుని ఎక్కడా తాగునీటి సమస్య రాకుండా కలెక్టర్ ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని కోరారు.

### అందరి లక్ష్యం ప్రజా శ్రేయస్సే

"ఎన్నికల వరకే రాజకీయాలు.. గెలిచిన తర్వాత మనమంతా ప్రజల సేవకులం. పార్టీలకతీతంగా ప్రతి పేదవాడికి ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందేలా చూడాలి" అని మంత్రి పిలుపునిచ్చారు. ముఖ్యంగా కొత్తగా ఎన్నికైన మహిళా ప్రజాప్రతినిధులకు అధికారులు పూర్తి స్థాయిలో మార్గనిర్దేశం చేస్తూ, వారిని ప్రోత్సహించాలని ఈ వేదిక ద్వారా కోరారు. ప్రభుత్వం చేపట్టిన ఈ 99 రోజుల ప్రణాళికలో అందరూ భాగస్వాములై విజయవంతం చేయాలని ఆకాంక్షించారు.

## గ్రామస్థాయిలో ప్రజా పాలన రాష్ట్ర అభివృద్ధికి ప్రధాన పునాది

- ప్రతి గ్రామపంచాయతీలలో కమిటీలు ఏర్పాటు చేసి ప్రజలను భాగస్వామ్యం చేయాలి.
- "ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక" 99 రోజుల కార్యాచరణపై గ్రామీణ, పట్టణ ప్రజాప్రతినిధుల అవగాహన సదస్సు కార్యక్రమంలో పాల్గొన్న.
- పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాశ్ రెడ్డి.




**వరంగల్ బ్యూరో నీలగిరి వార్త**

గురువారం గీసుగొండ మండలం ఉకల్ క్రాస్ వద్ద ఎస్ ఎస్ గార్డెన్స్ లో నిర్వహిస్తున్న "ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక" 99 రోజుల కార్యాచరణపై గ్రామీణ, పట్టణ ప్రజాప్రతినిధుల అవగాహన సదస్సు కార్యక్రమంలో వరంగల్ జిల్లా కలెక్టర్ శ్రీమతి సత్య శారద అధికారులతో కలిసి పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాశ్ రెడ్డి పాల్గొన్నారు. సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం మార్చి 6 నుండి జూన్ 12 వరకు అమలు చేస్తున్న 99 రోజుల కార్యక్రమంలో ప్రతీ ఒక్కరూ భాగస్వాములు కావాలని కోరారు.నూతన ప్రజాప్రతినిధులకు ప్రాథమిక అవగాహన ఉండాలనే ఉద్దేశంతో ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేశామన్నారు. గ్రామాలు అభివృద్ధి చెందినప్పుడే దేశం అభివృద్ధి చెందుతుంది అన్నారు.ప్రతి గ్రామపంచాయతీలలో కమిటీలు ఏర్పాటు చేసి ప్రజలను భాగస్వామ్యం చేయాలన్నారు .స్వయం సమృద్ధితోనే గ్రామాలు అభివృద్ధి సాధ్యమన్నారు. అందుబాటులో ఉన్న నిధులను వినియోగించుకొని సక్రమంగా పాలన చేస్తే మంచి పేరు వస్తుందని అన్నారు.రాజీవ్ గాంధీ మూడంచల వ్యవస్థ నుండి ఐదు అంచల వ్యవస్థ తీసుకొచ్చి గ్రామ పంచాయతీల బలుపేతానికి కృషి చేశారు. 29 ప్రధాన అంశాలపై గ్రామ పాలన చేసి గ్రామ అభివృద్ధికి కృషి చేశారని అన్నారు. గంగాదేవి పల్లి జాతీయస్థాయిలో ఆదర్శ గ్రామంగా గుర్తింపునాకు గలా ముఖ్య కారణం కూసం రాజమౌళి గారి కృషి మరువలేనిది అన్నారు. వారి స్ఫూర్తి ప్రతి ఒక్కరికి స్ఫూర్తిదాయకమన్నారు.గ్రామ పరిపాలన ప్రజల భాగస్వామ్యంతో చేసినప్పుడే ప్రతి సమస్య పరిష్కరించబడుతుందన్నారు. ప్రజల సమస్యలను గుర్తించి త్వరితగతిన పరిష్కరించడం, పెండింగ్ సమస్యలను పరిష్కరించడం, పారిశుధ్యం మౌలిక సదుపాయాల అభివృద్ధి ఈ కార్యక్రమం ప్రధాన లక్ష్యాలని పేర్కొన్నారు. రాష్ట్ర ప్రభుత్వం నిర్దేశించిన ప్రణాళిక ప్రకారం ప్రతి నియోజకవర్గం, మండలం, గ్రామ స్థాయిలో ప్రజాప్రతినిధులు, అధికారులు కలిసి పని చేయాలన్నారు.

# బీసీ సాధికారిత సంఘం బలోపేతమే లక్ష్యం

# రాష్ట్ర గౌరవ అధ్యక్షులు కొండ దేవయ్య పటేల్

- త్వరలో గ్రామ స్థాయి కమిటీల ఏర్పాటు.. సభ్యత్వ నమోదుకు శ్రీకారం ఉత్తర తెలంగాణ జిల్లాల ఇంచార్జీ పొలాస నరేందర్

- వేములవాడలో ఘనంగా నియామక పత్రాల అందజేత.. 50 మందికి కొత్త పదవులు

**నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి**

రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ బీసీ సాధికారిత సంఘాన్ని మరింత బలోపేతం చేసే దిశగా అడుగులు పడుతున్నాయి. బీసీల హక్కుల సాధన ఆత్మగౌరవ రక్షణే ధ్యేయంగా పనిచేస్తున్న వారికి బాధ్యతలు అప్పగిస్తూ కమిటీల విస్తరణ చేపట్టారు. గురువారం వేములవాడలోని బీసీ సాధికారిత సంఘం కార్యాలయంలో నిర్వహించిన కార్యక్రమంలో సుమారు 50 మందికి రాష్ట్ర జిల్లా మండల స్థాయి నియామక పత్రాలను అందజేసి వారిని ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా రాష్ట్ర గౌరవ అధ్యక్షులు కొండ దేవయ్య పటేల్ మాట్లాడుతూ సంఘం బలోపేతానికి కమిటీల విస్తరణ అత్యవసరమని పేర్కొన్నారు. త్వరలోనే గ్రామ స్థాయిలో పటిష్టమైన కమిటీలను ఏర్పాటు చేస్తామని సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని ముమ్మరంగా చేపడతామని వెల్లడించారు. ఉత్తర తెలంగాణ జిల్లాల ఇంచార్జీ పొలాస నరేందర్ మాట్లాడుతూ బీసీ సమస్యల పరిష్కారం కోసం రాజకీయాలకు అతీతంగా భారీ బహిరంగ సభను నిర్వహించబోతున్నట్లు ప్రకటించారు. ఎవరి జనాభా ఎంతో వారి వాటా అంత అనే నినాదంతో ముందుకు సాగుతామని గత ఎన్నికల్లో బీసీలకు ఇచ్చిన వాగ్దానాలను ప్రభుత్వం నెరవేర్చాలని డిమాండ్ చేశారు. మా ఓట్లు మేమే వేసుకుంటామని మా సీట్లు మేమే దక్కించుకుంటామని ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మెంగన మనోహర్‌ను రాష్ట్ర బీసీ సాధికారిత సంఘం వర్కింగ్ ప్రెసిడెంట్‌గా మరియు మీడియా ఇంచార్జీగా నియమిస్తూ ఉత్తర్వులు అందజేశారు. వీరితో పాటు వివిధ కమిటీల్లో ఎన్నికైన 50 మందికి కొండ దేవయ్య పొలాస నరేందర్ లు రాజన్న కండువాలు కప్పి సన్మానించారు. ఈ కార్యక్రమంలో పట్టణ ప్రధాన కార్యదర్శి ఇల్లందుల వెంకటేష్ జిల్లా బీసీ నేతలు చింతలకోటి రామస్వామి గౌడ్ గోగికారి రాజు చేను హేలపతి కుంభం రవి కత్రౌజు ప్రభాకర్ జాంపయ్య తదితరులు పాల్గొన్నారు.





# మోసం చేసిన కేసులో కోర్ట్ శిక్ష విధింపు

- వేములవాడ జ్యుడీషియల్ ఫస్ట్ క్లాస్ మేజిస్ట్రేట్ కోర్టు న్యాయమూర్తి జ్యోతిర్మయ్ విచారణ

- వేములవాడ రూరల్ సర్కిల్ ఇన్స్పెక్టర్ శ్రీనివాస్

**నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి**

రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ రూరల్ పోలీస్ స్టేషన్ పరిధిలో నమోదైన మోసం చేసిన కేసులో నిందితులకు కోర్టు శిక్ష విధించినట్లు వేములవాడ రూరల్ సర్కిల్ ఇన్స్పెక్టర్ శ్రీనివాస్ తెలిపారు.వివరాలు.. హన్మాజిపేట గ్రామానికి చెందిన కనపర్తి నారాయణ, 2006 వ సంవత్సరంలో వెగ్గలం రవికాంత్ మరియు దేవరపల్లి సంజీవ రెడ్డి అనే వ్యక్తులు "ఉషా ఎయిర్‌లైన్స్ ప్రైవేట్ లిమిటెడ్" అనే సంస్థను స్థాపించామని చెప్పి, డైరెక్టర్ కోటా కింద షేర్లు తీసుకుంటే మూడు సంవత్సరాల్లో పెట్టుబడిని మూడు రెట్లు చేస్తామని నమ్మించి మోసం చేశారు. వారి మాటలు నమ్మి ఫిర్యాదుదారు సహా 24 మంది రైతులు అప్పులు చేసి మొత్తం రూ.27,00,000/- పెట్టుబడి పెట్టారు.

గడువు పూర్తైన తర్వాత డబ్బులు తిరిగి ఇవ్వాలని అడిగినప్పటికీ నిందితులు వివిధ కారణాలు చెప్పి డబ్బులు ఇవ్వకుండా మోసం చేసినట్లు ఫిర్యాదు అందడంతో వేములవాడ రూరల్ పోలీస్ స్టేషన్‌లో క్రైం నెం. 204/2014 కింద ఐపీసీ సెక్షన్ 420 తీ/ఆ 34 ప్రకారం కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.ఈ కేసులో దర్యాప్తు అనంతరం చార్జ్‌షీట్‌ను కోర్టులో దాఖలు చేయగా వేములవాడ జ్యుడీషియల్ ఫస్ట్ క్లాస్ మేజిస్ట్రేట్ కోర్టు గౌరవనీయ న్యాయమూర్తి కె. జ్యోతిర్మయ్ విచారణ అనంతరం నిందితులు వెగ్గలం రవికాంత్ మరియు దేవరపల్లి సంజీవ రెడ్డిలకు 3 సంవత్సరాల కఠిన కారాగార శిక్షతో పాటు ఒక్కొక్కరికి రూ.50,000/- చొప్పున జరిమానా మరియు ఫిర్యాదు దారుడికి ఇద్దరు నిందితులనుండి చెరొక రూ.1,00,000/- మొత్తం గా రూ.2,00,000/- పరిహారం చెల్లించాలని తీర్పు వెలువరించారు.ఈ కేసులో అసిస్టెంట్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ పి.విక్రాంత్ సమర్థవంతంగా వాదనలు వినిపించారు. దర్యాప్తు అధికారిగా వేములవాడ రూరల్ సీఐ శ్రీ సి హెచ్.దేవారెడ్డి వ్యవహరించారు. వేములవాడ రూరల్ సబ్ ఇన్‌స్పెక్టర్ ఆఫ్ పోలీస్ సి హెచ్ వెంకట్రాజం పర్యవేక్షణలో కేసు దర్యాప్తు జరిగింది. కోర్ట్ డ్యూటీ ఆఫీసర్ గా పి.సి. 414 బి. రమేష్ మరియు సిఎంఎస్ ఎస్ఐ శ్రీ కె. శ్రావణ్ (ఆర్ఎస్ఐ ఆఫ్ పోలీస్) గారు ప్రాసిక్యూషన్ తరపున సహకరించి నిందితులకు శిక్ష పడేలా మరియు బాధిలకు న్యాయం జరిగే విధంగా కృషి చేసినందుకు వేములవాడ రూరల్ సర్కిల్ ఇన్స్పెక్టర్ శ్రీనివాస్ అభినందించారు.



## ముఖ్య అనుచరుడి పాడే మోసిన షబ్బీర్ అలీ

- మానవత్వాన్ని చాటిన నేత


**కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త:**

రోడ్డు ప్రమాదంలో అకాల మరణం చెందిన మాజీ జెడ్పిటిసి ఫ్లోర్ లీడర్ నా రెడ్డి మోహన్ రెడ్డి అంతిమయాత్రలో ప్రభుత్వ సలహాదారు మొహమ్మద్ అలీ షబ్బీర్ పాల్గొని తన మానవత్వాన్ని చాటుకున్నారు.మోహన్ రెడ్డి చివరి మజిలీలో షబ్బీర్ అలీ వారి నివాసానికి చేరుకుని భౌతికకాయంపై పూలగుచ్చం ఉంచి నివాళులు అర్పించారు.అనంతరం శోకసంద్రంలో ఉన్న కుటుంబ సభ్యులను పరామర్శించి వారికి ధైర్యం చెప్పారు. అనంతరం జరిగిన అంతిమయాత్రలో షబ్బీర్ అలీ స్వయంగా పాడే మోసి తన ముఖ్య అనుచరుడి పట్ల ఉన్న ఆత్మీయతను, అనుబంధాన్ని చాటుకున్నారు. అందరితో కలిసి నడుస్తూ చివరి యాత్రలో పాల్గొనడం అక్కడున్న వారిని భావోద్వేగానికి గురి చేసింది.
ఈ సందర్భంగా షబ్బీర్ అలీ మాట్లాడుతూమోహన్ రెడ్డి పార్టీకి నిబద్ధతతో పనిచేసిన మంచి నాయకుడు. ఆయన మరణం నాకు వ్యక్తిగతంగా తీరని లోటు. వారి కుటుంబానికి ఎల్లప్పుడూ నేను అండగా ఉంటాను" అని తెలిపారు.









## కామారెడ్డిలో ఫ్లయింగ్ అకాడమీ ఏర్పాటు చేయాలని వినతి

- కామారెడ్డి ఎమ్మెల్యే కాటిపల్లి వెంకట రమణ రెడ్డి

**కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త:**

కామారెడ్డిలో ఫ్లయింగ్ అకాడమీ ఏర్పాటు చేయాలని కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రి రామ్మోహన్ నాయుడు కి వినతి పత్రం అందజేసిన కామారెడ్డి శాసన సభ్యులు కాటిపల్లి వెంకట రమణ రెడ్డి.రాష్ట్ర రాజధానికి అతి తక్కువ దూరంలో జాతీయ రహదారి, రైల్వే స్టేషన్ అందుబాటులో ఉండి ప్రభుత్వ భూమి కామారెడ్డి జిల్లా కేంద్రంలో ఫ్లయింగ్ అకాడమీ ఏర్పాటు చేస్తే కామారెడ్డి అభివృద్ధి చెందటమే కాకుండా పైలెట్ శిక్షణ ఉంటే యువతకి కూడా ఉపాధి అవకాశాలు ఏర్పడతాయి అని అన్నారు.







## పలు వివాహాది శుభకార్యాల్లో పాల్గొన్న ప్రభుత్వ సలహాదారు మొహమ్మద్ అలీ షబ్బీర్

**కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త:**

కామారెడ్డి నియోజకవర్గంలో పలు వివాహాది శుభకార్యాలలో ప్రభుత్వ సలహాదారు మొహమ్మద్ అలీ షబ్బీర్ పాల్గొని వధూవరులను ఆశీర్వదించారు.ఈ సందర్భంగా బిబిపేట మండలం మాందాపూర్ గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ గ్రామ అధ్యక్షుడు రాకేష్ రెడ్డి వివాహ వేడుకకు హాజరైన షబ్బీర్ అలీ, నూతన దంపతులను ఆశీర్వదించి వారికి శుభాకాంక్షలు తెలియజేశారు. కుటుంబ సభ్యులతో ఆత్మీయంగా మాట్లాడి, వారి ఆనందంలో భాగస్వామ్యం అయ్యారు. అనంతరం కామారెడ్డి పట్టణంలో పలు వివాహాది శుభకార్యాలకు కూడా షబ్బీర్ అలీ హాజరయ్యారు. ఈ సందర్భంగా వధూవరులను ఆశీర్వదిస్తూ వారి దాంపత్య జీవితం ఆనందంగా, సుఖసంతోషాలతో నిండాలని ఆకాంక్షించారు. కుటుంబ సభ్యులకు శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో పిసిసి జనరల్ సెక్రెటరీ ఇంద్రకరణ్ రెడ్డి గ్రంథాలయ చైర్మన్ చంద్రకాంత్ రెడ్డి, రాష్ట్ర యువజన నాయకుడు మహమ్మద్ ఇలియాస్, కామారెడ్డి మున్సిపల్ చైర్పర్సన్ ఉమా శ్రీనివాస్, పండ్ల రాజు, మార్కెట్ కమిటీ చైర్మన్ లక్ష్మీ రాజగౌడ్, బిక్నూర్ మార్కెట్ కమిటీ చైర్మన్ పాత రాజు ,భీమ్ రెడ్డి, గూడెం శ్రీనివాస్ రెడ్డి, సుతారి రమేష్, ఐరేనీసందీప్ కుమార్,తిరుమల గౌడ్, డిసిఎంఎస్ మాజీ చైర్మన్ ఇంద్రసేనారెడ్డి, భూమా గౌడ్, గంప ప్రసాద్, మొహమ్మద్ సలీం,తదితర నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.







## ప్రహరీ క్లబ్ ఆధ్వర్యంలో మాదక ద్రవ్య దుర్వినియోగం అవగాహన సదస్సు

- వేములవాడ కృష్ణవేణి గ్రూప్ ఆఫ్ స్కూల్స్ విద్యార్థులు

**నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి**

రాజన్న సిరిసిల్ల జిల్లా గీతానగర్, జిల్లాపరిషత్ బాలికల పాఠశాలలో ప్రహరీ క్లబ్ ఆధ్వర్యంలో మాదక ద్రవ్య దుర్వినియోగం అవగాహన సదస్సు కార్యక్రమంలో కృష్ణవేణి గ్రూప్ ఆఫ్ స్కూల్స్ విద్యార్థులు పాల్గొని మత్తు పదార్థాల వల్ల కలిగే అనర్థాలను, దాని వల్ల జరిగే నష్టాలను పిల్లలు చాలా చక్కగా అర్థం చేసుకుని చిన్న వయసులో మాదక ద్రవ్యాలకు అలవాటు పడకూడదని దాని వల్ల ఆరోగ్యంపై కలిగే నష్టాలను చెడు అనర్థాల గురించి తెలుసుకోవడం జరిగింది. మత్తు పదార్థాలకు బానిస కావడం వల్ల స్వీయ నియంత్రణ కోల్పోవడం తన వ్యక్తిగత జీవితం, కుటుంబం, సమాజం, దేశం అనేక ఇబ్బందులకు గురి కావలసి వస్తుందని తెలుసుకోవడం జరిగింది.నేటి బాలలే రేపటి పౌరులు కావున యువత మత్తు పదార్థాలకు బానిసై సమాజానికి, దేశానికి భారంగా ఉండకూడదని తెలియజేయడం జరిగింది. ఇట్టి కార్యక్రమంలో విద్యార్థులు మరియు ఉపాధ్యాయులు పాల్గొనడం జరిగింది.








## కోటగిరి మండలం వల్లభాపూర్ గ్రామంలో పశు వైద్య శిబిరం

**కోటగిరి, మార్చి 12 ,నీలగిరి వార్త ప్రతినిధి.**

కోటగిరి మండలంలోని వల్లభాపూర్ గ్రామంలో ఆవుల కు ,గేదె జాతి 3 నెలల పైన వయసు గల పశువులకు ఉచిత గాలికుంటు వ్యాధినిరోధక టీకాల పంపిణీ చేయటంతేదీ 11/03/2026 న కోటగిరి మండలం వల్లభాపూర్ గ్రామంలో ఆవు,గేదె జాతి 3 నెలల పైన వయసు గల పశువులకు ఉచిత గాలికుంటు వ్యాధినిరోధక టీకాల పంపిణీ చేయటం జరిగింది కార్యక్రమంలో గ్రామసర్పంచ్ శ్రీమతి పుష్పవతి, ప్రారంభించారు, పశువులకు టీకాలు ఇవ్వడం జరిగింది.కార్యక్రమంలో ఉప సర్పంచ్ సాయిలు,పశువైద్యులు ణతీ సురేష్ కుమార్,సిబ్బంది సుధీర్ గౌడ్,అటెండర్లు భూమేష్,భాస్కర్,సతీష్ గోపాలమిత్ర తుకారాం నాయకులు విఠల్ పటేల్,పశు పెంపకందార్లు పాల్గొన్నారు. జరిగింది కార్యక్రమంలో గ్రామసర్పంచ్ శ్రీమతి పుష్పవతి, ప్రారంభించారు, పశువులకు టీకాలు ఇవ్వడం జరిగింది. కార్యక్రమంలో ఉప సర్పంచ్ సాయిలు, పశువైద్యులు డాక్టర్ సురేష్ కుమార్,సిబ్బంది సుధీర్ గౌడ్, అటెండర్లు భూమేష్, భాస్కర్, సతీష్ గోపాలమిత్ర తుకారాం, నాయకులు విఠల్ పటేల్,పశు పెంపకందార్లు పాల్గొన్నారు.




# పేదింటి పెళ్లికూతురికి పుస్తె మట్టల అందజేత

- టీపీసీసీ స్టేట్ జనరల్ సెక్రెటరీ గడ్డం చంద్రశేఖర్ రెడ్డి

**కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త:**

కామారెడ్డి నియోజకవర్గ కేంద్రంలోని చిన్న మల్లారెడ్డి గ్రామానికి చెందిన గద్దె లహరి తల్లిదండ్రులు లేనందున ఇంట్లో పరిస్థితి బాలినందున పెళ్లికూతురి అక్క గద్దె హారతి కుటుంబ సభ్యులు టీపీసీసీ స్టేట్ జనరల్ సెక్రెటరీ గడ్డం చంద్రశేఖర్ రెడ్డి ని కోరగా వెంటనే స్పందించి పెళ్లికి సంబంధించిన పుస్తె మట్టలు అందజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్ పర్సన్ గడ్డం ఇందుప్రియ,మాజీ కౌన్సిలర్లు పిడుగు మమత ఉన్నారు.



# శ్రీ భీమేశ్వర స్వామి ఆలయంలో 33 రోజుల హుండీ ఆదాయం

- రూ.2,16,65,140/- నగదు - మిశ్రమ బంగారం 161 గ్రాములు

-మిశ్రమ వెండి 10 కిలోల 900 గ్రాములు

**నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి**

రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి దేవస్థానం అనుబంధ ఆలయమైన శ్రీ భీమేశ్వర స్వామి ఆలయంలో గత 33 రోజుల కాలంలో భక్తులు సమర్పించిన హుండీ ఆదాయం వివరాలను ఆలయ అధికారులు వెల్లడించారు.రూ. 2,16,65,140/- నగదు రూపం లో ఆదాయంగా వచ్చినట్లు, అదే విధంగా,మిశ్రమ బంగారం 161 గ్రాములు,మిశ్రమ వెండి 10 కిలోల 900 గ్రాములు వచ్చినట్లుగా తెలిపారు.ఈ హుండీ లెక్కింపు ఆలయ ఈవో రమాదేవి కరీంనగర్ ఏసీ ఆఫీస్ రాజమౌళి పర్యవేక్షణలో నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమంలో సహాయ కార్యనిర్వహణాధికారులు, అధికారులు, పర్యవేక్షకులు, ఆలయ సిబ్బంది, పోలీస్ సిబ్బందితో పాటు రాజరాజేశ్వర సేవాసమితి సభ్యులు పాల్గొన్నారు.



# నాంపల్లి గౌడ్ సంఘం ఆధ్వర్యంలో ఘనంగా సిద్ధోగం వేడుకలు

- 5 వార్డ్ కౌన్సిలర్ వాసాల లావణ్య శ్రీనివాస్ గౌడ సంఘం ఆధ్వర్యంలో సన్మానం

**నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి**

రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ అర్బన్ మున్సిపాలిటీ 5 వ వార్డ్ నాంపల్లిలో నాంపల్లి గౌడ్ సంఘం ఆధ్వర్యంలో రేణుక మాత జామదగ్ని కళ్యాణ వేడుకలు మహోత్సవం మరియు ఎల్లమ్మ సిద్ధోగం సందర్భంగా 5 వ వార్డు కౌన్సిలర్ వాసాల లావణ్య శ్రీనివాస్ లకు సన్మానం చేసిన గౌడ కుల సంఘం పాలకవర్గం ఈ కార్యక్రమంలో గౌడ సంఘం సభ్యులు పాల్గొన్నారు మరియు గౌడ సంఘం అధ్యక్షుడు సిలివెరి సత్తయ్య ఉపాధ్యక్షుడు బోల్గాం భూమయ్య క్యాషియర్ సిలివేరు పరశురాములు మరియు గౌడ సంఘం కార్యవర్గం మరియు గౌడ మహిళలు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.





# వేములవాడలో కార్మికులను ఇష్టానుసారంగా తొలగిస్తున్నారని ఆది శ్రీనివాస్ ఇంటి ఎదుట నిరసన

- సీఐటీయూ జిల్లా అధ్యక్షుడు ఎగమంటి ఎల్లారెడ్డి

**నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి**

గ్రామపంచాయతీలలో పని చేస్తున్న కార్మికులను ఇష్టానుసా ఇటీవలే కొత్తగా వచ్చిన పాలకవర్గాలు తొలగిస్తున్నారని సీఐటీయూ జిల్లా అధ్యక్షుడు ఎగమంటి ఎల్లారెడ్డి పేర్కొన్నారు. గ్రామపంచాయతీలలో పని చేస్తున్న కార్మికులను ఇష్టానుసా ఇటీవలే కొత్తగా వచ్చిన పాలకవర్గాలు తొలగిస్తున్నారని సీఐటీయూ జిల్లా అధ్యక్షుడు ఎగమంటి ఎల్లారెడ్డి పేర్కొన్నారు. పంచాయతీలలో విధులు నిర్వహిస్తున్న కార్మికుల సమస్యలను పరిష్కరించాలని వేములవాడ నియోజక వర్గ గ్రామపంచాయతీలలో పనిచేస్తున్న కార్మికులు గురువారం వేములవాడ మండల పరిషత్ కార్యాలయం నుండి ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ నివాసం వరకు సీఐటీయూ కార్మిక సంఘం ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించి నిరసన చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జనాభా లెక్కల ప్రకారం కార్మికులను నియమించాలని డిమాండ్ చేశారు.ఇటీవలే పాలకవర్గాలు చేపట్టిన పంచాయతీలలో ఇష్టానుసారంగా కార్మికులను తొలగిస్తున్నారని మండిపడ్డారు. పెండింగ్ లో ఉన్న వేతనాలను కూడా వెంటనే విడుదల చేయడమే కాకుండా పది లక్షల ఆరోగ్య భద్రతను కల్పించాలని



ఆయన డిమాండ్ చేశారు. అనంతరం ఎమ్మెల్యే వ్యక్తిగత సహాయకుడు శ్రీనివాస్ కు వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ కార్మిక సంఘం నాయకులు నరసయ్య, మహేష్, శ్రీధర్, అశోక్ తోపాటు పంచాయతీ కార్మికులు పాల్గొన్నారు.

# డ్రంకన్ డ్రైవ్ లో పట్టుబడిన 08 మందికి జైలు శిక్షలు జరిమానాలు, 106 మందికి జరిమానాలు

- మద్యం సేవించి వాహనాలు నడిపితే జైలు శిక్ష, జరిమానా తప్పదు,తస్మాత్ జాగ్రత్త.

- వేములవాడ పట్టణ ఇన్స్పెక్టర్ వీరప్రసాద్.

**నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి**

వేములవాడ పట్టణ పోలీస్ స్టేషన్ పరిధిలో జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు పట్టణ పరిధిలో డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు నిర్వహించగా 114 మంది మందు బాబులు పట్టుబడగా వారిని వేములవాడ పోలీసులు గురువారం రోజున కోర్టులో ప్రవేశపెట్టగా 08 మంది మందు బాబులకు జైలు శిక్షలు, జరిమానాలు, 106 మందికి జరిమానాలు విధిస్తు వేములవాడ మేజిస్ట్రేట్ జ్యోతిర్మయి తీర్పు వెల్లడించినట్లు టౌన్ ఇన్స్పెక్టర్ వీరప్రసాద్ తెలిపారు..

**జైలు శిక్ష, జారిన పడిన వారి వివరాలు.**

1.24 మందికి ఒక్కొక్కరికి 6,000/- రు. జరిమానా.

2.08 మందికి 05 రోజుల జైలు శిక్ష.ఒక్కొక్కరికి 5,000/- రు. జరిమానా.

3.ఇద్దరికి ఒక్కొక్కరికి 3,500/- రు. జరిమానా.

4.72 మందికి ఒక్కొక్కరికి 2000 రు. జరిమానా.

5.08 మందికి ఒక్కొక్కరికి 4000 రు. జరిమానా.

వేములవాడ పట్టణ పోలీస్ స్టేషన్ లో డ్రంక్ అండ్ డ్రైవ్ లోపట్టుబడిన మందు బాబులకు పట్టణ ఇన్స్పెక్టర్ వీరప్రసాద్, ట్రాఫిక్ ఎస్ఐ సముద్రాల రాజు ఆధ్వర్యంలో కౌన్సిలింగ్ నిర్వహించి వారితో ఇంకెప్పుడు మద్యం సేవించి వాహనాలు నడపమని ప్రతిజ్ఞ చేపించారు. ఈ సందర్భంగా సి.ఐ మాట్లాడుతూ ప్రతి రోజు పట్టణ పోలీస్ స్టేషన్ పరిధిలో డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు, వాహన తనిఖీలు నిర్వహించాడం జరిగుతుందని, మద్యం సేవించి వాహనం నడుపుతూ పట్టుబడిన వ్యక్తుల పై కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. మద్యం సేవించి వాహనాలు నడుపుతు పట్టుబడిన వారికి వారి తల్లితండ్రుల, లేదా కుటుంబ పెద్దల సమక్షంలో కౌన్సెల్లింగ్ ఇవ్వడం




జరిగుతుందని అన్నారు.మద్యం సేవించి వాహనాలు నడిపి పట్టుబడితే భవిష్యత్తులో వచ్చే ఉద్యోగ అవకాశాలు కానీ, ఉపాధి అవకాశలకు పోలీస్ వెరైఫికేషన్ సమయంలో ఇబ్బందులు కలుగుతయని,ట్రాఫిక్, రోడ్ భద్రత నియమ నిబంధనలను ఉల్లంఘిస్తే వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

# ప్రత్యేక ప్రణాళికలను అమలు చేద్దాం, ప్రగతిని సాధిద్దాం

- జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్.- అట్టహాసంగా సాగిన ప్రజాప్రతినిధుల అవగాహన సదస్సు.

**నీలగిరి వార్త :నిర్మల్ మార్చ్ 12:**

“ప్రజాపాలన-ప్రగతి ప్రణాళిక“ కార్యక్రమాన్ని అమలుచేసి గ్రామీణ పట్టణ ప్రాంతాల్లో ప్రగతిని సాధిద్దామని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ అన్నారు.గురువారం, నిర్మల్ పట్టణంలోని తిరుమల గార్డెన్స్ లో, ఇటీవలి ఎన్నికైన గ్రామ సర్పంచులు, మున్సిపల్ కౌన్సిలర్లకు అవగాహన సదస్సు ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్, నిర్మల్, ముధోల్, ఖానాపూర్ నియోజకవర్గాల ఎమ్మెల్యేలు ఏలేటి మహేశ్వర్ రెడ్డి, పవార్ రామారావు పటేల్, వెడ్మ బొజ్జు పటేల్ లతో కలిసి పాల్గొన్నారు. ముందుగా జ్యోతి ప్రజ్వలన గావించి, తెలంగాణ రాష్ట్ర గీతం ఆలాపన చేసి, కార్యక్రమాన్ని ప్రారంభించారు. పలువురు చిన్నారులచే ప్రదర్శింపబడిన సంస్కృతిక కార్యక్రమాలు అందరినీ ఆకట్టుకున్నాయి. వీరికి కలెక్టర్, ఎమ్మెల్యే లు జ్ఞాపికలు అందజేశారు.ఈ కార్యక్రమంలో భాగంగా ముందుగా జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ మాట్లాడుతూ, ప్రభుత్వం అమలు పరుస్తున్న పథకాలు, కార్యక్రమాలు క్షేత్రస్థాయిలో ప్రజలకు చేరాలనే ఉద్దేశంతో 99 రోజుల ప్రత్యేక ప్రణాళికను ప్రారంభించిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, ప్రజలంతా పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని తెలిపారు. ప్రత్యేక ప్రణాళికలో భాగంగా జిల్లాలో పారిశుధ్య కార్యక్రమాలు చేపట్టామని తెలిపారు. వైద్య శిబిరాలను ఏర్పాటు చేసి ప్రజల్లో ఉన్న అనారోగ్య సమస్యలను తీర్చేందుకు కృషి చేస్తామన్నారు. ప్రజా ప్రతినిధులందరికీ పంచాయతీరాజ్ మున్సిపల్ చట్టాలపై అవగాహన ఉండాలని తెలిపారు. ప్రజా ప్రతినిధులు ప్రజలకు అందుబాటులో ఉంటూ ఎప్పటికప్పుడు స్థానిక సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని తెలిపారు.

**ప్రజా ప్రతినిధులు నిరంతరం ప్రజలకు అందుబాటులో ఉండాలి:**

**నిర్మల్ ఎమ్మెల్యే ఏలేటి మహేశ్వర్ రెడ్డి.**

ప్రజా ప్రతినిధులు నిరంతరం ప్రజలకు అందుబాటులో ఉండాలని నిర్మల్ శాసనసభ్యులు ఏలేటి మహేశ్వర్ రెడ్డి తెలిపారు. ప్రజా ప్రతినిధులుగా ప్రజలకు సేవ చేసే అవకాశం లభించడం గొప్ప విషయం అని, నూతనంగా ఎన్నికైన ప్రజాప్రతినిధులు అంతా నిరంతరం ప్రజలకు అందుబాటులో ఉండాలని తెలిపారు. ప్రజల సమస్యలు ఎప్పటికప్పుడు తెలుసుకుంటూ, పరిష్కరించే విధంగా కృషి చేయాలని పేర్కొన్నారు. ప్రజల సమస్యల పరిష్కారమే లక్ష్యంగా ప్రజాప్రతినిధులు అధికారులతో కలిసి కృషి చేయాలని. అధికారులు పెండింగ్లో ఉన్న ఫైల్స్ అన్నింటిని 99 రోజుల ప్రణాళికలో భాగంగా పుష్కరించాలని తెలిపారు.అధికారులు ప్రజాప్రతినిధులు సమన్వయంతో పనిచేయాలి:

**ముధోల్ ఎమ్మెల్యే పవార్ రామారావు పటేల్.**

ప్రజా సంక్షేమానికై, అధికారులు ప్రజాప్రతినిధులు సమన్వయంతో పని చేయాలని ముధోల్ శాసనసభ్యులు పవార్ రామారావు పటేల్ అన్నారు. ఇటీవలి స్థానిక సంస్థల్లో ఎన్నికైన వారిలో ఎక్కువ శాతం యువత ఉన్నారని. వీరంతా ఉత్సాహంగా ప్రజా సమస్యల




పరిష్కారంలో ప్రభుత్వ పథకాల అమలులో కృషి చేయాలని ఆయన తెలిపారు.

**గ్రామాల అభివృద్ధిలో సర్పంచులదే ముఖ్యపాత్ర:**

**ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్.**

ఖానాపూర్ శాసనసభ్యులు వెడ్మ బొజ్జు పటేల్ మాట్లాడుతూ, గ్రామాల అభివృద్ధిలో సర్పంచులదే కీలకపాత్ర అని తెలిపారు. ప్రజా ప్రతినిధులు ప్రభుత్వానికి ప్రజలకు మధ్య అనుసంధానకర్తనులుగా వ్యవహరించాలని పేర్కొన్నారు. ఎప్పటికప్పుడు గ్రామసభలు నిర్వహిస్తూ, గ్రామంలోని సమస్యలను తెరుసుకొని పరిష్కరించాలని తెలిపారు. ప్రజా ప్రతినిధులకు ఇటువంటి కార్యక్రమాలు ఏర్పాటు చేయడం ద్వారా, వారికి పరిపాలన జ్ఞానం పెరుగుతుందని పేర్కొన్నారు. జిల్లాకు నిధులు తీసుకురావడంలో తన వంతు కృషి చేస్తానని తెలిపారు.అనంతరం పెంబి ఆస్పిరేషన్ బ్లాక్ ను అభివృద్ధి పథంలో నడిపిన ప్రజాప్రతినిధులను, సన్మానించి అభినందించారు. అధికారులు ప్రజల విలువైన భాగస్వామ్యంతోనే పెంబి ఆస్పిరేషన్ నుంచి నుంచి ఇన్స్పిరేషన్ వైపు పయనించిందని కొనియాడారు.రాష్ట్రస్థాయి సీఎం కప్ పోటీలలో అద్భుత ప్రగతి కనబరిచి పథకాలు సాధించిన క్రీడాకారులకు జ్ఞాపికలు అందించి, సన్మానించారు.

వివిధ శాఖల ఆధ్వర్యంలో చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాల గురించి అధికారులు ప్రజెంటేషన్ ద్వారా వివరించారు. అనంతరం శాఖల వారీగా సర్పంచులు ప్రజాప్రతినిధులు అడిగిన ప్రశ్నలకు అధికారులు సమాధానం ఇచ్చారు.ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ లు వెంకటేశ్వర్లు, కిషోర్ కుమార్, భైంసా సబ్ కలెక్టర్ అజ్మీరా సంకేత్ కుమార్, ఆర్డీఓ రత్నకళ్యాణి, నిర్మల్ మున్సిపల్ చైర్మన్, వైస్ చైర్మన్ లు అప్పాల కావ్య, అప్పాల గణేష్ చక్రవర్తి, భైంసా మున్సిపల్ చైర్మన్ మున్సిపల్ దత్తాత్రి, జిల్లా గ్రంథాల సంస్థ చైర్మెన్ సయ్యద్ అర్జుమంద్ అలీ, డిఎల్ఎస్ఎ సెక్రటరీ రాధిక, సర్పంచ్ లు, మున్సిపల్ కౌన్సిలర్ లు, ఇతర ప్రజాప్రతినిధులు, వివిధ శాఖల అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# చూసి చూడనట్లుగా వ్యవహరిస్తున్న హెచ్ఎం కృష్ణవేణి మేడం, అంత నా ఇష్టం అంటున్నా చిలకలడోన స్కావెంజర్ మాణిక్యమ్మ

- అధికార పార్టీ నాయకుల అండ దండలతోనే ఇష్టానుసారంగా వ్యవహరిస్తున్న స్కావెంజర్..
- మాణిక్యమ్మను వెంటనే సస్పెండ్ చేయాలనీ విద్యార్థుల తల్లి దండ్రులు, గ్రామ ప్రజలు కోరుకుంటున్నారు...

**మంత్రాలయం మార్చి 12 నీలగిరి వార్త**

కర్నూలు జిల్లా మంత్రాలయం మండలం పరిధిలో గల చిలకలడోన గ్రామంలో ఎస్సీ కాలనీ నందు ఎంపీపీ స్కూల్లో స్కావెంజర్గా పనిచేస్తున్న మాణిక్యమ్మను వెంటనే సస్పెండ్ చేయాలి.గతంలో పిల్లల చేత పని చేయిస్తున్న స్కావెంజర్ కొనసాగించకూడదని ఆందోళన కార్యక్రమం చేసినా కూడా ఆమెపై చర్య ఎందుకోసం తీసుకోలేదని అదేవిధంగా స్కూల్లో ఉన్నటువంటి పిల్లల చేత క్లీనింగ్ పని చెత్త పని చేయించిన కూడా అలాగే మాణిక్యమ్మ ఆమె ఆరోగ్య పరిస్థితి కూడా సరిగ్గా లేదని విద్యార్థుల తల్లి దండ్రులు గ్రామ ప్రజలు గుసలాడుకుంటున్నారు.అన్ని తెలిసిన కూడా గోప్యంగా ఉంచిన హెచ్ఎం కృష్ణవేణి మేడం ఆమెపై ఎందుకో అంత ఎనలేని ప్రేమ విద్యార్థిని, విద్యార్థుల చేత పని చేయించడం నేరమని తెలిసినా కూడా విద్యార్థిని, విద్యార్థుల చేత పనిచేయించిన వారి పైన చర్యలు తీసుకోకుండా,ఎటువంటి మెమోలు జారీ చేయకుండా ఎందుకు ఇంత గోప్యంగా ఉంచుతున్నారో ఆ భవంతునికే తెలియాలని. విద్యార్థుల తల్లి దండ్రులు అలాగే గ్రామ ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.వెంటనే జిల్లా విద్యా శాఖ అధికారులు స్పందించి చిలకలడోన గ్రామంలోనీ ఎస్సీ కాలనీ నందు ఎంపీపీ స్కూల్ స్కూల్ ను సందర్శించి విచారణ చేసి చిలకలడోన హెచ్ఎం కృష్ణవేణి మేడం ను స్కావెంజర్ మాణిక్యమ్మను సస్పెండ్ చేయాలని విద్యార్థుల తల్లి దండ్రులు గ్రామ ప్రజలు కోరుకుంటున్నారు.




# గోష్పాద క్షేత్రం లో అనధికార నిర్మాణాలు తొలగింపు

**కొవ్వూరు నీలగిరి వార్త ప్రతినిధి**

కొవ్వూరు గోదావరి బఫర్ జోన్ లోని గోష్పదక్షేత్రం లోని అనధికార నిర్మాణాలు, ఆక్రమణలను తొలగించడానికి కొవ్వూరు మున్సిపాలిటీ పట్టణ ప్రణాళిక విభాగం చర్యలు ప్రారంభించింది. మున్సిపల్ కమిషనర్ సిహెచ్ వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో టీపీవో మణిరామ్ కొవ్వూరు పట్టణంలోని గోదావరి నది ఒడ్డున గోష్పాద క్షేత్రం వద్ద బఫర్ జోన్ లో అనధికారికంగా నిర్మించిన కట్టడాలను గురువారం తొలగించారు. జేసీబీ తో వాటిని తొలగించి నేలను చదును చేసారు. కమిషనర్ సిహెచ్ వెంకటేశ్వర్లు టీపీవో మణిరామ్, మాట్లాడుతూ రానున్న గోదావరి పుష్కరాల అవసరాల దృష్ట్యా బఫర్ జోన్ లోని అనధికార కట్టడాలను తొలగించే చర్యలు చేపట్టినట్లు పేర్కొన్నారు.



# మార్కెట్ కమిటీ ఆధ్వర్యంలో పశు వైద్య శిబిరాలు

**కొవ్వూరు నీలగిరి వార్తా ప్రతినిధి**

కొవ్వూరు వ్యవసాయ మార్కెట్ కమిటీ సర్వసభ్య సమావేశం గురువారం నిర్వహించారు. కొవ్వూరు వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ నాదెళ్ల శ్రీరామ చౌదరి అధ్యక్షతన నిర్వహించిన రెండవ సాధారణ సమావేశంలో ముఖ్యఅతిథిగా కొవ్వూరు నియోజకవర్గ శాసనసభ్యులు, కొవ్వూరు వ్యవసాయ మార్కెట్ కమిటీ గౌరవ అధ్యక్షులు ముప్పిడి వెంకటేశ్వర్లు పాల్గొన్నారు. వ్యవసాయ మార్కెట్ కమిటీ అభివృద్ధి, రైతుల శ్రేయస్సు, సేవా కార్యక్రమాలపై చర్చించారు. ఈ సందర్భంగా కొవ్వూరు నియోజకవర్గం లోని గ్రామాల్లో మార్కెట్ కమిటీ ఆధ్వర్యంలో పశు వైద్య శిబిరాలు నిర్వహించుటకు తీర్మానించారు. అదేవిధంగా కొవ్వూరు మార్కెట్ కమిటీకి సంబంధించి గోడౌన్ నిర్మించడానికి, చుట్టూ ప్రహరీ గోడ, కార్యాలయ భవన నిర్మాణానికి అవసరమైన సుమారు నాలుగు కోట్ల రూపాయలు నిధులు బడ్జెట్లో విడుదలయ్యేలా కృషి చేయాలని ఎమ్మెల్యే కు విజ్ఞప్తి చేసారు. సమావేశంలో డిప్యూటీ డైరెక్టర్ ఆఫ్ మార్కెటింగ్, సెలక్షన్ గ్రేడ్ సెక్రటరీ ఎన్ శ్రీనివాసరావు, వైస్ చైర్మన్ రేకపల్లి మంగామణి , డైరెక్టర్లు జొన్న బాలకృష్ణ, కవల రామాంజనేయులు, మద్దుకూరి ఎస్ఆర్విఎస్ సోమసుందర రావు, పిఎన్ దుర్గా వరలక్ష్మి, మాజీ ఎంపీటీసీ రేఖపల్లి ముత్యాలరావు ట్రేడర్స్ తరపున మట్టే వీర వెంకట వరప్రసాద్, నందిన వెంకట్రావు, కరుటూరి మౌనిక కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.





# ఘనంగా వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ 16వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

**కొవ్వూరు నీలగిరి వార్తా ప్రతినిధి**

తాళ్లపూడి మండలం పెద్దేవం గ్రామంలో గ్రామ కమిటీ అధ్యక్షులు బట్టు సుబ్బారావు ఆధ్వర్యంలో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ 16వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర కార్యదర్శి తోట రామకృష్ణ పాల్గొని దివంత మాజీ ముఖ్యమంత్రి వైయస్ రాజశేఖరరెడ్డి విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. పార్టీ జెండా నీ ఆవిష్కరించారు. తోట రామకృష్ణ మాట్లాడుతూ ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి వైయస్ రాజశేఖర్ రెడ్డి ఆశయాల సాధన కోసం వైయస్ జగన్మోహన్ రెడ్డి ఆధ్వర్యంలో 2021 మార్చి 12న ఆవిర్భవించిన ప్రజల పార్టీ వైఎస్ఆర్సిపి అని ఈ 16 సంవత్సరాల ప్రయాణంలో అనేక పోరాటాలు విజయాలు మధ్య వైఎస్ఆర్సిపి పార్టీ ఎంతో గొప్పగా ఎదిగిందని అన్నారు. ఈ కార్యక్రమంలో పెద్దేవం గ్రామ సర్పంచ్ తిగిరిపల్లి వెంకటరావు,బూత్ కన్వీనర్లు నల్లాకుల వేణుగోపాలకృష్ణ, కోడి రామకృష్ణ మండల ఎగ్జిక్యూటివ్ మెంబెర్స్ చముకూరి సత్యనారాయణ, యండపల్లి కృష్ణార్జునులు వైఎస్సార్సీపీ నాయకులు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.




# ఉప ప్రధానార్చకులుగా ఉన్న 5 గురు ఉద్యోగులకు, అసిస్టెంట్ కమీషనర్ టైం స్కేలు మంజూరు

**నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి**

అసిస్టెంట్ కమీషనర్ టైం స్కేలు మంజూరు చేస్తూ ఆలయ ఈవో రమాదేవి ఉత్తర్వులు జారీ రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడలోని శ్రీ రాజరాజేశ్వర స్వామి దేవస్థానంలో ఉప ప్రధానార్చకులుగా పనిచేయుచున్న అయిదుగురు ఉద్యోగులకు, అసిస్టెంట్ కమీషనర్ టైం స్కేలు మంజూరు చేస్తూ, ఆలయ ఈవో రమాదేవి ఉత్తర్వులు జారీ చేశారు.

**అసిస్టెంట్ కమీషనర్ స్కేలు పొందిన వారి వివరములు:**

పారువెల్లి భాను ఉప ప్రధాన అర్చకకేశన్నగారి శ్రీకాంత్ ఉప ప్రధాన అర్చకచంద్రగిరి శరత్ ఉప ప్రధాన అర్చకనమిలికొండ రాజేశ్వర శర్మ ఉప ప్రధాన అర్చకకటుకూరి వెంకటయ్య ఉప ప్రధాన అర్చక (తమ్మల ) ఈ కార్యక్రమం లో ఆలయ ప్రధాన అర్చకులు ఈశ్వర్ గారి సురేష్ మరియు ఆలయ అధికారులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# శ్రీ సాయి స్ఫూర్తి ఆస్పత్రిలో సంతాన సాఫల్య ఉచిత వైద్య శిబిరం

**కొవ్వూరు నీలగిరి వార్త ప్రతినిధి**

తాళ్లపూడి శ్రీ సాయి స్ఫూర్తి ఆస్పత్రి లో సంతాన సాఫల్యత ఉచిత వైద్య శిబిరాన్ని ఈ నెల 16 న నిర్వహిస్తు న్నట్లు సాయి స్ఫూర్తి యాజమాన్యం పేర్కొన్నారు. ఆడజన్మకు సార్థకత తల్లి కావడం. కానీ పెళ్లి అయిన తరువాత చాలా కాలం వరకు పిల్లలు పుట్టకపోవటం అనే ఇబ్బంది కి కారణాలు గుర్తించేందుకు రాజమండ్రి లో ఓయాసిస్ అనే ఆస్పత్రి యాజమాన్యం లక్షలు ఖర్చు అయ్యే వైద్య పరిక్షలనును ఉచితంగా చేస్తామని వెల్లడించారు. తాళ్లపూడి లోని శ్రీ సాయి స్ఫూర్తి ఆస్పత్రి వేదికగా ఉచిత వైద్య పరీక్షల శిభిరాన్ని నిర్వహిస్తున్నామని ఉచితంగా స్కానింగ్ మరికొన్ని పరీక్షలు నిర్వహిస్తారని తాళ్లపూడి మండల చుట్టుపక్కల గ్రామాల సంతానం లేని వారు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని ఈనెల 16వ తారీకు సోమవారం ఉదయం నుండి మధ్యాహ్నం 2 గంటల వరకు ఈ ఉచిత వైద్య శిబిరం కొనసాగుతుందని సాయి స్ఫూర్తి సి.ఈ.ఓ గూడా విజయ రాజు వెల్లడించారు. ఒయాసిస్ ఆస్పత్రి సిబ్బంది సుధీర్, సాయి స్ఫూర్తి మేనేజింగ్ పార్టనర్ సుధీర్ లు ఈ కార్యక్రమం లో పాల్గొన్నారు.



# సుభాష్ నగర్ లో గల మజీద్ లో ప్రభుత్వవిప్ ఆది శ్రీనివాస్ ఏర్పాటు చేసిన ఇఫ్తార్ విందు

**నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి**

రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ పట్టణంలో సుభాష్ నగర్ లో గల మజీద్ లో ప్రభుత్వ విప్ శాసనసభ్యులు ఆది శ్రీనివాస్ ఏర్పాటుచేసిన ఇఫ్తార్ విందు కార్యక్రమంలో పాల్గొన్న పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు చంద్రగిరి శ్రీనివాస్ గౌడ్, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ కనికరపూ రాకేష్, జిల్లా కాంగ్రెస్ కార్యదర్శి కూరగాయల కొమురయ్య కాంగ్రెస్ పార్టీ నాయకులు ముస్లిం మత పెద్దలు తదితరులు పాల్గొన్నారు.







# ఏఎస్పి చైతన్య రెడ్డి అరైవ్ అలైవ్ కార్యక్రమం పై ప్రజా ప్రతినిధులకు అవగాహన

**కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త:**

గ్రామీణ ప్రాంతాల్లో రోడ్డు భద్రతపై అవగాహన పెంపొందించడానికి ప్రత్యేక కార్యక్రమం నిర్వహించారు. ముఖ్యంగా యువతలో రోడ్డు ప్రమాదాల నివారణా, ప్రమాదాలు తగ్గించడానికి, రోడ్డు భద్రతా నియమాలపై అవగాహన కల్పించడంలో గ్రామ సర్పంచ్లు కీలక పాత్ర పోషించాలని, ప్రతి యువత రోడ్డు ప్రయాణ సమయంలో హెల్మెట్ ధరించడం, వేగాన్ని నియంత్రించడం, మొబైల్ ఫోన్ వాడకపోవడం, మద్యం సేవించి వాహనం నడపకపోవడం వంటి నియమాలను తప్పనిసరిగా పాటించాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు.గ్రామ సర్పంచ్లు స్థానికంగా యువత కోసం అవగాహన శిబిరాలు నిర్వహించడానికి, స్కూల్లలో, అంగన్వాడీ కేంద్రాల్లో, యువకేంద్రాలలో రోడ్డు భద్రతా సెంటర్లలో ట్రైనింగ్ను పర్యవేక్షించాల్సిన బాధ్యతను తీసుకోవాలని,ఈ కార్యక్రమం ద్వారా యువత రోడ్డు ప్రమాదాల నుండి స్వయంగా రక్షణ తీసుకోవడం, సురక్షితంగా ప్రయాణించడం కోసం అవగాహన పెంపొందించడం లక్ష్యం గా ముందుకు సాగాలని తెలిపారు.








# అంగన్వాడీ సమస్యలపై పోరాటం

- రిటైర్మెంట్ బెనిఫిట్స్ అందించకుండా కాలయాపన చేస్తున్న ప్రభుత్వం
- ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి కడారి.రాములు

**నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి**

రాజన్న సిరిసిల్ల జిల్లా సుభాష్ నగర్, కార్మిక భవన్లో, ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి కడారి. రాములు, అంగన్వాడీ సమస్యలపై మాట్లాడుతూ అంగన్వాడీ టీచర్లు -ఆయాలను రిటైర్ చేసి రెండు సంవత్సరాలు గడిచిపోయినా రిటైర్ మెంట్ బెనిఫిట్స్ అందించకుండా కాలయాపన చేస్తున్నారని, కాంగ్రెస్ ప్రభుత్వం అధికారం లోకి వచ్చి మూడు సంవత్సరాలు గడుస్తున్న, ఇటు రాష్ట్ర ప్రభుత్వం కానీ, కేంద్ర ప్రభుత్వం కానీ ఖాళీ ఐన ఆయాలు, టీచర్ ల ను భర్తీ చేయడం లేదని, అలాగే ఎన్నికల మేనిఫెస్టో ప్రకారం టీచర్కు, ఆయాకు 18 వేలు ఇవ్వాలి అని, అంగన్వాడీ లను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని, అంగన్వాడీలకు దగ్గరలోని సెంటర్ కు ట్రాన్స్ఫర్ చేసుకొనే వెసులుబాటు కల్పించాలని, టీచర్లకు, ఆయాలకు అర్హతను బట్టి ప్రమోషన్ ఇవ్వాలని, బోన్ టెస్ట్ ద్వారా అర్హత వున్న వారిని తిరిగి విధుల్లోకి తీసుకోవాలని, టీచర్కు లక్ష, ఆయాకు 50 వేలు వెంటనే ఇవ్వాలని, ఆయాలు లేని సెంటర్ లలో వెంటనే ఆయాలని ఏర్పాటు చేయాలని, అన్నారు.ఈ కార్యక్రమం లో వావిలాల. శంకర్, నర్సయ్య తదితరులు పాల్గొన్నారు.

